



SARASWATA NIKETANAMU
VETAPALEM

ప్రగతికి వెలుగుబాటలు వేసే మహత్తర శక్తి



ఇండియామాన్

డీసెల్ యింజన్లు



ఉత్తమమైన కొనుగోలు 'ఇండియామాన్' ఎందువల్లనో తెలుసా?

- ఆకర్షణీయమైన ధర — నాణ్యతకు మీ రిచ్చే విలువ
- మన్నిక — స్థంభీభూతమైన ఆటోమేటిక్ ల్యూబ్రికేషన్ పద్ధతిన మీ యింజన్లు నిరాఘాటకంగా పనిచేస్తాయి
- వెంటనే పనిచేయును — పని ప్రారంభించుటకు క్షణాల వ్యవధి చాలును
- ఇబ్బంది కలిగించదు — చక్కని డిజైను, నిర్మాణమూ కలిగిన యీ యింజను మీకు ఎలాంటి యిబ్బంది కలిగించదు
- ఖర్చు తక్కువ — ఒక జత ఎద్దులకయ్యే ఖర్చు కన్నా, 'ఇండియామాన్' పోషణకు అయ్యే ఖర్చు చాలా తక్కువ. ఇతర తయారీ డీసెల్ యింజన్లకన్నా యిది చాలా చౌక ఖర్చుతో పనిచేయును
- స్పేర్‌పార్టులు, అమ్మకం అనంతరం సేవలు: న్యాయమైన ధరలకే స్పేరు భాగములు అన్నిచోట్ల లభించును. కంపెనీలో శిక్షణపొందినవారు మీ యంత్రం బాగోగులు చూస్తారు- సేవచేస్తారు

తయారీ
కిర్లోస్కర్ ఆయిల్ యింజన్స్ లిమిటెడ్, పూనా.
పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ వారి
ప్రత్యేకమైన సూచనలతో తయారీ!

ఇతర వివరాలకు సంప్రదించండి

పారీ & కో. లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మదరాసు

బ్రాంచీలు: — కలకత్తా — బొంబాయి — ఢిల్లీ.

సవ్యమైన పెంపకానికి రక్షి
బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన వేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటలల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవుసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము. షుధి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

Bensons/0391/77 Tel

ఉత్తరాలు

కథలు

పెద్దిభొట్ల సుబ్బరామయ్య గారి "తుఫాను చదువుతూ వుంటే ఒక కథ చదువుతున్నట్లు లేదు. కొద్ది కాలం క్రితం తెలుగు గడ్డ మీద జరిగిన దురదృష్టకరమైన సంఘటనలు మళ్ళీ అద్దంలో చూస్తున్నట్లనిపించి మనస్సు ఒక విధమైన ఆందోళనకి గురైంది. రచయిత కథద్వారా తెలియ చేసిన కొన్ని సంఘటనలు చదువుతూ వుంటే కంట నీరు ఉబికింది. రెండు దశాబ్దాల క్రితం యిదే గడ్డ మీద రజాకార్ల చేతుల్లో తెలుగు వారికి జరిగిన అవమానాలు గుర్తుకు వచ్చాయి. నేరుగా చెప్తే సహించలేని ఎన్నో నగ్న సత్యాల్ని రచయిత కథద్వారా చాల గొప్పగా ప్రజలకి తెలియ చేసారు. కల్లాకపటం లేని అమాయకత్వం ప్రజల్లో వున్నప్పుడు దుష్ట ప్రభావం గల రాజకీయ నాయకులు అసత్య ప్రచారంతో ఎంతటి అశాంతిని, అపకీర్తిని సామాన్య ప్రజానీకంలో కలుగజేయగలరో కథలో నాజూకుగా చెప్పబడింది. శాంతమ్మ వంటి తల్లులు, సీత వంటి తెలుగు ఆడబిడ్డలు ఈ 'తుఫాను' లో ఎందుకు నలిగిపోయారో? శాంతి, జాలి, సహనం వీటికి మారు పేరు మన జాతి. కాని యీనాడు ద్వేషం అసూయలకు లోనై ఒకరి నొకరు గౌరవించుకోలేని స్థితికి దిగ జారి పోయాం. ప్రతి తెలుగువాడి హృదయంలో రగులు కొంటున్న ఈ ఆవేదనను రచయిత చక్కగా వర్ణించారు. శరణార్థుల సంభాషణలు హృదయాన్ని కదిలించి వేసాయి. మా చిన్న తనంలో మధిర సమాపంలోవున్న మా గ్రామానికి రజాకర్లనుండి మాన ప్రాణాలు రక్షించు కోవటానికి వచ్చిన కాంధిశీకుల జీవితాలను నిజ స్థితికి తెచ్చాయి ఈ కథలో సన్నివేశాలు.

కథ పూర్తి చేశాక ఒక ఆలోచన వచ్చింది. యిరవై ఏళ్ళ క్రితం రజాకర్లనుండి తెలుగు వారు అవమానాలు, అత్యాచారాలు పొందారు. ఈ ప్రాంతంలో ,, మళ్ళీ యీనాడు మరొక ప్రాంతానికి చెందిన తెలువారు అదేరకమైన అవమానాలకి, అత్యాచారాలకి గురి అయ్యారు. ఆనాడు యీనాడు కూడ నష్ట పోయింది తెలుగువారే! యిది విడ్డూరంగా లేదూ? ఈ కథను యింగ్లీషు ఇతర భాషల్లోకి తర్జుమా చేయుటం మంచిది.

—"మంచిరోజులకోసం ఎదురుచూసే
"ఒక తెలుగువాడు"

"యిది ప్రచురిస్తే నా అసలు పేరు బయట పెట్టవద్దని మనవి. ఎందుకంటే యింకా యిక్కడ మంచి రోజులు రాలేదు."

* * *

ఈవారం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో (20-2-70) ప్రచురితమైన శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారికథ 'తుఫాను' చాల బాగుంది. దాదాపు ఒక సంవత్సరం క్రితం కొందరు రాజకీయ నాయకుల స్వార్థం, పరస్పర విద్వేషాల మూలంగా చెలరేగిన తెలంగాణా ఉద్యమంలో ఆ ప్రాంతంలోని ఆంధ్రులు ఎలాంటి కష్ట నష్టాలకు గురిఅయ్యారో, వారి ధన, మాన, ప్రాణ రక్షణకు ఎన్ని బాధలు అనుభవించారో—అతి వాస్తవంగానూ, హృదయ విదారకంగానూ చక్కగా చిత్రించబడింది ఈ కథలో. జరిగిన వాస్తవాన్ని యథాతథంగా, సహజంగా తెలియజేసే ఇలాంటి కథలు మరికొన్ని రావాలి. రాజకీయ వ్యాపారుల పదవీ వ్యామోహంలో, కావేషాల కుమ్ములాటలో సామాన్య ఆంధ్రులు ఎలా బలిఅయ్యారో పదుగురికీ తెలియాలి. సాటి ఆంధ్రుడికి ఎలాంటి పరాభవం, అన్యాయం జరిగిందో తెలుసుకునేందుకు ఆంధ్రులు; ప్రత్యేకరాష్ట్రోద్యమం పేరిట తాము చేసిన దేమిటో తెలుసుకునేందుకు ఇలాంటి కృత్యాలు చేసినవారు, వీటిని ప్రోత్సహించి చేయించిన 'పెద్ద' మనుష్యులు, చూచీ—చూడనట్లు నటించి, ఏమీ చేయలేని పెద్దలు—అందరూ తప్పక చదవవలసిన కథ ఇది.

సుప్రసిద్ధ కథా రచయిత శ్రీ పెద్దిభొట్ల


విన్ బక్

పొగ పీల్చు అలవాటు పోగొట్టుకొనుటకై "విన్‌బక్" ఉపయోగించండి. ఇది పుక్కిలించి వేయవలసిన ఒక ఆయుర్వేద తయారి. ఆహార నియమములు పాటింప నక్కరలేదు. ధర: రు. 5/. చిన్న సీసా రు. 3. వి.పి.పి. చార్జీలు అదనం. అడ్వాన్సు రు. 3/- లేక స్టాంపులు పంపండి. వివరములకు :-

Winbak & Co.,
21, Arimuthu maistry Street,
Choolai, Madras—7.

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్

కొయల్



(గ్యారంటితో)
3 బ్యాండ్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్. ట్రాన్‌సిస్టర్, నెలకు రు. 5/— వంతున చెల్లించి పొందండి. ధర రు. 165. ప్రతి గ్రామము మరియు టౌనుకు పంపవచ్చును.

VIRLA AGENCIES (30)
Roop Nagar, Delhi—7.

మీ అందమైన శిరోజములకు పోషణ మరియు పుష్టి అవసరము



బెంగాల్ కెమికల్స్

కాంతర్‌డైన్ హేర్ ఆయిల్



నిడుపాటి నిగనిగలాడే, మృదువైన కేశములు పెరుగుటకు సహాయపడును. ముతికి చేరనీయదు. రాలిపోవడం నిల్పును.

బెంగాల్ కెమికల్
కలకత్తా * బొంబాయి
కాన్పూరు * ఢిల్లీ



Which other medium can reach millions like him in 14 languages at so little cost?

Millions in this country do not know English. Does your message have to go unheard? Not the least bit! There are 3,924 publications—Dailies and Periodicals—that can bring your goods and services to their attention in as many as 14 different languages of India.

There are 105.5* million Indians today who can read and write.** They do not all own radios or go to the cinema; but 16.3 million of them read one or more newspapers and magazines in their own language. This is the surest way to reach them with your advertising message.

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand.

*(Publication: INDIA 1969)
**(Remember literacy is growing in this country at the rate of 5 million persons per year—and readership is growing with it.)

Address through the Press—it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by

THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/756a/IENS

'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"బ్రా బ్రా"
హామీతో
3 బ్యాండ్, ఆల్‌వరల్డ్
పోర్టబుల్ ట్రాన్సి
స్టరును వెలకు రు. 5/- వంతున చెల్లించే
పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు,
నగరమునకు పంపగలము. నేడే వ్రాయండి:
HIND AGENCIES (67)
Kolhapur Road, Delhi-7-

చెవుడు .పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 24-97 పై.
దగ్గు నివారిణి తిరగపెట్టకుండా దగ్గును ఇప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు.157-15 ట్రయల్ రు. 24-97 పై
కంటిలోని పొర. పక్వమైనా, కాకపోయినా ఆపరేషన్ లేకుండా రు. 87-97 పైసలకు తప్పక నయం చేయబడును.
జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
DR. SHERMAN, F.C.S.
181, R. N. Guha Road, Calcutta-28.

ఉత్తరాలు

సుబ్బరామయ్య కథా తోరణంలో మరో మణిపూస ఈ కథ.

పి. మురళీ మోహన్ (విజయవాడ—3)

* * *

పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారి 'తుఫాను' రచనను మా కందించినందుకు మా అభినందనలు. కోస్తా జిల్లాలలో ప్రకృతి కలిగించిన తుఫాను, తెలంగాణాలోని ప్రజల హృదయాల్లో అవకాశవాదులు రేకెత్తించిన తుఫాను ఆంధ్రదేశానికి తీరని నష్టాన్ని కలిగించాయి. ఇలాంటి ఘటనల ఆధారంగాగల రచనను ప్రచురించడం ముదావహం. కేవలం ఇంపాలాకార్లలో, బంగళాలలో ప్రేమ కబుర్లు చెప్పుకునే రచయిత్రుల రచనలు, శ్రీనివాస్ గారి అనవసరము, అసహ్యమూ అయిన (భారతి గురక లాంటివి) సినిమా ప్రేలాపనలతోటే పత్రిక నింపకుండ 'తుఫాను' లాంటి రచనలకు కూడా కొన్ని చోటివ్వమని మనవి. మరొక్కమారు సుబ్బరామయ్యగారి, మీకు మా హృదయపూర్వకాభినందనలు.

పి. యస్. శర్మ (బసవనగుడి)

* * *

'పాపం. మబ్బులు కథ వ్రాసిన . వి రమణమూర్తి గారు ఎంతైనా అభివందనీయులు

యరబటి రామకిషన్ (వరంగల్)

* * *

హొసూరులో జరిగిన అత్యాచారాల గురించి తెలుగువాళ్లు పడుతున్న బాధల గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. హొసూరులోని తెలుగువారికి న్యాయం జరిగేటట్లు చూడటం ఆంధ్రప్రభుత్వ కర్తవ్యం.

అయితే ఒక విషయం మాత్రం నన్ను చాలా బాధిస్తుంది. ఆంధ్రదేశంలో తెలంగాణా పేరిట జరిగిన అత్యాచారాల సంగతేమిటి? ఈనాడు ఇతర రాష్ట్రాలలో ఉన్న తెలుగువారు (ఆంధ్రులు కానీయండి, తెలంగాణీయులు కానీయండి) తాము తెలుగు వారమని చెప్పుకొనుటకు సిగ్గుపడుతున్నారు. తెలుగుజాతిని తెలుగువారే అవహేళనపాలు చేసికొన్నారు. ఈనాడు తెలుగుజాతి ఉన్నంత హీన స్థితిలో ఏ జాతి ఏనాడు ఏ దేశంలో కూడలేదనమో!

హొసూరులోని తెలుగువారు తెలుగు మాట్లాడటానికి కూడ భయపడుతున్నారని గౌరవసభ్యులొకరు శాసనసభలో పేర్కొన్నారు. అయితే తెలంగాణాలోని ఆంధ్రుల సంగతేమిటి? మనల్ని మనమే ద్వేషించుకునే దుర్భాగ్య స్థితిలో ఉన్నపుడు తమిళనాడులో ఎక్కడో మారుమూల ఉన్న హొసూరులోని తెలుగువారి చిక్కులను, మనము మన ప్రభుత్వం (ఆంధ్ర) తొలగిస్తుయని ఆశపడటం వట్టి భ్రమ.

కో. రా. రావు, (మధరాసు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 6-3-'70

శ్రీ సౌమ్యనామ సం॥ మాఘ బహుళ చతుర్దశి

సంపుటము: 63 సంచిక: 25

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
9, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


జోహార్ మంత్రివర్గం
ఉ.ప్ర.మంత్రివర్గం
నావెనకాల ఆమె ఎందుకు నాటకమాడుతున్నది!
తెలంగాణా సమస్య
ఎదిగే పాప
నిరుద్యోగ సమస్య
ఆంధ్రప్రదేశ్ పన్నులేని బడ్జెట్టు
ఈ వంతెన ఉపయోగిస్తుందా?
పన్నులేని బడ్జెట్టు
అవసరాలు
ఆదాయాలు

పండిత నెహ్రూ రాష్ట్రంలో కాంగ్రెసు పతనం...

లక్నో రాజభవనం వద్దున్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఆత్మ కదులుతూ ఉండి ఉంటుంది, అన వచ్చు. ఎందుకంటే, మేడమ్ ఇందిరాగాంధి ఎత్తుల వల్ల ఉత్తరప్రదేశంలో ఒక కాంగ్రెసు ప్రభుత్వం పతనం అయి భారతీయ క్రాంతిదళం గద్దె ఎక్కింది. లక్నోలోనే 1937 లో పండిత నెహ్రూ 'ముస్లిమ్ లీగ్'తో కలిసి ప్రభుత్వం ఏర్పరచటం ఎన్నటికీ జరగదన్నారు. ఆయన జీవించి ఉన్నంతకాలం సమిష్టి ప్రభుత్వం ఏర్పడటానికి అవకాశం ఉండేది కాదు. కాంగ్రెసు ప్రభుత్వాలని పడగొట్టటం అనేది సరేసరి.

ఉపాయాలు


ప్రేమ, యుద్ధం—వీటిలో ఏటువంటి ఉపాయాలయినా ఫరవాలేదంటారు. మేడమ్‌గాంధిగారు తమ అధికారంపట్ల ప్రేమలో పడ్డారు. పాత కాంగ్రెసుతో యుద్ధం చేస్తున్నారు. (ఈ పాత కాంగ్రెసువారే ఆమెని భారతదేశ ప్రధానిగాచేశారు.)

ఈ యుద్ధం ముసల్మానులలో సున్నీ—షియా యుద్ధాలని, క్రయిస్తవులలో కథలిక్—ప్రొటెస్టెంట్ యుద్ధాలని గుర్తుకు తెస్తుంది. ఒక భేదం ఏమిటంటే, ముసల్మానులు కానివారు ఎదురయితే షియా—సున్నీలు ఒకటయిపోతారు. మేడమ్ గాంధిగారు ప్రజాస్వామ్యం అంటే నమ్మకంలేని కమ్యూనిస్టుల సహాయంతో పాత కాంగ్రెసుతో పోట్లాడుతున్నారు

జూలయి 1969 నుంచి ప్రపంచంలో భారత దేశం కీర్తి పెరుగుతూ వచ్చింది. అప్పటినుంచే మేడమ్ గాంధిగారు భారతదేశంలో పేదరికం ఉందని కనిపెట్టారు. గతఆరు వారాల ఎత్తులవల్లా, బేరాల వల్లా శ్రీచరన్‌సింగ్ ఉ. ప్ర. ముఖ్యమంత్రికావటం రాజకీయాలలో నిజాయితీ ఎంత ఉందో తెలిపే మహత్తర విషయం.

పేదరికం పోవాలి...

శ్రీ గుప్తనికాని, ఇతర పాత కాంగ్రెసువారిని కాని వెనకవేసుకురావటం కాదు. జూలయినుంచి మేడమ్ గాంధిగారు పేదరికం, మౌలిక పద్ధతులని గురించి మాట్లాడుతున్నారు. భారతదేశంనుంచి పేదరికాన్ని బహిష్కరిస్తామని వారి కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు అన్నారు. ఒక్క ఒక సంవత్సరంలో సోషలిజమ్‌ని తీసుకువస్తామని బాబూ జగజీవనరాంగారు అన్నారు. ఉత్తరప్రదేశ్ వెనుకపడిపోవటానికి కారణం కాంగ్రెసు ప్రభుత్వమే అని మేడమ్ గాంధిగారు అన్నారు.



ఇజ్రేల్‌ని అదుపులో పెట్టే విధానాన్ని గురించి అరబ్బుదేశాల సమాలోచనలు
('దినతంతి' సౌజన్యంతో)

ప్రాదేశిక ముఖ్యమంత్రి కుర్చీకోసం వాడినట్లే మేడమ్ గాంధిగారు ప్రజల డబ్బుని ఉత్తరప్రదేశ్‌లో గుమ్మరించి ఆ రాష్ట్రం పరిస్థితిని మెరుగు చేస్తారని అనుకోవద్దు. బొంబాయిలో చెప్పినట్టు ఉ. ప్ర లో చక్కెర మిల్లులని జాతీయం చెయ్యాలి. కాని, శ్రీ చరణ్‌సింగ్ ఒప్పుకుంటారా? అది ఆయనకి ఇష్టంలేని పని. ఆయనకు భూమిశిస్తు రద్దు చెయ్యటం కూడా ఇష్టంలేదు. రద్దు అయినశిస్తు పన్ను తిరిగి విధించాలని ఆయన అంటారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే మేడమ్ గాంధిగారిని కొన్ని షరతులమీద బలపరుస్తామని చెప్పినప్పటినుంచీఢిల్లీ పత్రిక 'పేట్రియాట్' వారిని బలపరుస్తోంది. ఫిబ్రవరి 2 నాడు ఆ పత్రిక—అమెరికా గూఢచారులు, శాంతి సేవకులు, చక్కెర మిల్లు యజమానులు, ఉ. ప్ర లోని సిండికేట్ పరిపాలన పడిపోకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు, అని రాసింది.

శ్రీచరణ్ సింగ్ పాత కాంగ్రెసువారితో ఒప్పందానికి వచ్చినప్పుడు అదే పత్రిక ఇలాగ రాసింది—

"శ్రీ చరణ్ సింగ్ ముఖ్యమంత్రిపదవికోరుతూ వచ్చారు. ఈ ఎత్తుకి మోసపోయి ఉ ప్ర లో అందరికన్నా నిజాయితీ లోపించిన వ్యక్తి ఆయనే నని నిరూపించుకున్నారు ఈ రకం 'రంగుమార్పే' విధానాలు ఆయన ఎగబడే ముఖ్యమంత్రి పదవి తెచ్చిపెడతాయా అన్నది ముందు ముందు తెలుస్తుంది. ఫలితం ఎలాగ ఉన్నా శ్రీ చరణ్ సింగ్ షరతుల ప్రకారం నడుచుకోనవసరం లేనందుకు ఉ. ప్ర లో కాంగ్రెసువారు సంతోషించాలి."

రంగుల మార్పు

శ్రీ చరణ్‌సింగ్ మళ్లీ రంగులుమార్చి ముఖ్యమంత్రి అయ్యారు. దీనిని గురించి పేట్రియాట్ ఏమంటుందో తెలియదు. అసలు ఉ. ప్ర. లో అమెరికా గూఢచారులు ఎక్కడ? చక్కెరమిల్లుల యజమానులు ఎక్కడ? బీహారులో శ్రీదరోగారాయ్ ప్రభుత్వాన్ని నిలపెట్టటానికిమాత్రం శ్రీ డాంగె పాట్నాకి వెళ్లారు.

హాస్యానికి పాత కాంగ్రెసువారు అల్లర్లు లేవదీస్తున్నారని ప్రావ్దా పత్రిక రాసినదని శ్రీ నిజలింగప్ప హెచ్చరించారు. బ్రెజ్నేవ్ సిద్ధాంతం (చెకొస్లొవాకియాకి వర్తించినట్లు) భారతదేశానికి కూడా వర్తిస్తుందా, అని ఆయన అడిగారు.

భారతదేశంకోసం కమ్యూనిస్టులు చేసే ప్రచారాలని గురించి పార్లమెంటులో ప్రశ్నలు వేశారు. శ్రీ దినేష్‌సింగ్ (విదేశ వ్యవహారాల మంత్రి) రష్యా ప్రభుత్వానికి ఈ విషయమయి తమ విచారాన్ని

తిరుపతూ రాశావని అన్నారు. ఎన్నిక సమయాలలో ఇటువంటి దూషణ భారత—రష్యా మైత్రికి అడ్డు రాగలదన్నారుట. (ఈ ప్రసారాలు ఎక్కువగా రేడియో పీస్ ఎండ్ ప్రోగ్రెస్‌మీద జరిగినా, మాస్కో రేడియోకూడా ఈ రకం ప్రసారాలు చేస్తూఉంది.) ప్రసారాలు ఆగలేదుకాని వాటి జోరు తగ్గింది. ప్రస్తుతం రష్యా ప్రసారాలు 'కుడిపక్షం' వారిని మాత్రమే ఖండిస్తున్నాయి కాని మేడమ్ గాంధిగారి కాంగ్రెసుని అంతగా ఖండించటం లేదు. రష్యా మేడమ్‌గాంధిగారిని బల పరిచి ఆమె అనుచరులతోబాటు అయిక్య సంఘట నని ఏర్పరచటానికి ప్రయత్నిస్తోంది. ఆమెతో ఏకీభవించనివారంతా మంచివారు కారని రష్యావర్గాలు ప్రచారం చేసన్నాయి.

రష్యా — కాంగ్రెసు

'రేడియో పీస్ ఎండ్ ప్రోగ్రెస్'(లేక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలకోసం మాస్కో రేడియో నెలకొల్పిన విభాగం) కాంగ్రెసు విడిపోవాలని ప్రచారం చేస్తూ వచ్చింది. ప్రస్తుతం ఈ చీలికని పాశ్చాత్య దేశాల దూషణకోసం వాడుతోంది ప్రధానమంత్రితో ఏకీభవించనివారు విదేశాలలో 'మానోపలీ'ల సహాయం పొందుతున్నారని సూచించింది. 'రియాక్షనరీ'ల సహాయంతో సామ్రాజ్యవాదులు భారత రాజకీయాలని మార్చేస్తున్నట్లు సూచనలు చేసింది. ప్రస్తుతం మాస్కో 12 భారతీయ భాషలలో, ఇంగ్లీషులో వారానికి 110 గంటలు ప్రసారం చేస్తోంది. పీకింగ్ ప్రసారాలు 63 గంటలు మాత్రమే.

పీకింగ్ ప్రచారం అంత గడుసుగా ఉండదు. వ్యవసాయవర్గం తిరుగుబాటు కావాలంటూ ఉంటుంది ఉభయ కాంగ్రెసు వర్గాలూ కూడా ఆ పార్టీ క్షీణించకుండా ఆపలేరు, అని ఈమధ్య న్యూచైనా న్యూస్ ఏజన్సీ అన్నది. ఇటువంటి వ్యాఖ్యలూ, తిరుగుబాటుని బలపరిచే ఉద్ఘాటనలు తరుచూ వినిపిస్తూ ఉంటాయి. ప్రజలు తమంత తామే ఆయుధాలు చేపట్టాలని పీకింగ్ రేడియో చెప్తూ ఉంటుంది.

హిందీ వర్గాలు

పోయినవారం జరిగినదంతా మేడమ్ గాంధి ఉపాయంయొక్క స్వరూపం ఎలా ఉంటుందో సూచించాయి. హిందీ వర్గాలని కట్టుకు రావటానికి ఆమె ప్రయత్నిస్తున్నారు. లోకసభలో హిందీవారికే ఎక్కువ వోట్లు. మధ్యప్రదేశంలో క్లిష్ట పరిస్థితి ఏర్పడుతూవుంటే శ్రీ ద్వారకా ప్రసాద్‌మిశ్రా తమ రాష్ట్రాని వదిలి ఉత్తరప్రదేశంలో పెత్తనాలు చెయ్యటం ఆశ్చర్యకరంగానేఉంటుంది. శ్రీ చరణ్ సింగ్ రంగు మార్పించి ఆయనకి కూడా అంతరాత్మ, ఉందని నిరూపించటమే ఈ పెత్తనాల ఉద్దేశం.


శ్రీ సుఖాడియా మేడమ్ గాంధి పక్షం ఉన్నారు కాబట్టి రాజస్థాన్‌లో ఎంత అల్లరిగా ఉన్నప్పటికీ ఆయనకి మద్దత్తు లభిస్తోంది. పశ్చిమ బెంగాలులో శాంతి భద్రతలు వాగానే ఉన్నాయని శ్రీచవాన్ ఇటీవలే అన్నారు. ఉ. ప్ర. లో సవ్యంగా నడుస్తున్న ప్రభుత్వాన్ని నాశనం చేశారు, ఎందుకు? అది మేడమ్ గాంధిగారిదయినది కాదని.

శ్రీ గోపాలరెడ్డి పాత్ర

గవర్నర్ల పాత్ర ఎటువంటిదో పార్లమెంటు చర్చించవచ్చు. అయిక్య సంఘటన వారికి ఇష్టం లేదని శ్రీ ధర్మవీరని బెంగాలునుంచి తీసివేశారు. అప్పటి రోజుల్లో డా. శే. సంపూర్ణానంద్ శ్రీ సుఖాడియాని బలవంతంగా పదవిలో ఉంచారు. ఉత్తర ప్రదేశంలో శ్రీ చరణ్ సింగ్‌కి పాత కాంగ్రెసు, జనసంఘం, సం. సో. మద్దత్తు ఉన్నప్పుడు శ్రీగోపాల రెడ్డిగారు ఆయనని ముఖ్యమంత్రి చెయ్య లేదు. కాని మేడమ్‌గాంధి కాంగ్రెసు మద్దత్తు రాగానే ఆయనని ముఖ్యమంత్రి చేశారు.

బీహారు గవర్నరు శ్రీ కనుంగో రాష్ట్రపతి పాలన ఇంకా అవసరం అంటూ రాశారుట. రాసిన కొద్దిరోజులలోనే శ్రీ దరోగారాయిని ముఖ్యమంత్రి చేశారు.

మరొకవిధంగా చెప్పాలంటే, గవర్నర్లు ఇప్పుడు మేడమ్ గాంధికి నమ్మినబంట్లు. ●



ముఖ్య పట్టణములలో డిస్ట్రిబ్యూటర్సు/డీలర్సు కావలెను



క్షేమేంద్రుని బృహత్కథా మంజరి

తలలు మారిన మొండాల కథ

అనువాదం: తిరుమల రామచంద్ర



విక్రమసేనుడు మళ్ళీ ఓపికతో శవాన్ని చెట్టుమీద నుంచి దింపి, భుజం మీద వేసుకొని, బయలుదేరాడు. భుజం మీది బేతాళుడు రాజుతో ఇలా అన్నాడు:—

భూపతీ, ఒక కథ చెబుతాను విను. శోభావతి అనే పట్టణం రాజధానిగా యజ్ఞకేతువనే క్షితీశ్వరుడు ఉండేవాడు. అతడు గౌరీదేవి భక్తుడు. ఒకమారు అతడు గౌరీ సరస్సు వద్ద తీర్థయాత్రా మహోత్సవం చేయించాడు. గౌరీ సరోవరానికి సకల దిక్కుల నుంచి స్నానానికి జనం వచ్చారు. తామర వంటి కన్నులున్న స్త్రీలు కొలను గట్టుమీద తిరుగాడుతూ వుంటే, అందెలరవళికి సారసపతులను పిలుస్తున్నట్టు అనిపించింది. స్త్రీల ముఖ పద్మాలతో, బాహువులనే తామరకాడలతో, కనుబొమలనే తరంగాలతో గౌరీ సరస్సు పునరుక్తమయినట్టు అనిపించింది. వనితలు స్నానం చేస్తున్నప్పుడు సరోవరం నీరు వారి పాలిండ్ల మీది నఖక్షతవ్రణాలను తడిపి, స్వచ్ఛమయిన సురగలనే గుడ్డలను ప్రీతితో కప్పింది. స్నానంతో కాటుక తొలిగిపోయిన వారి దృష్టి కాలకూటపు ఛాయ తొలగిన అమృత వీచికవలె కనిపించింది. వనితలు నీటిలో మునిగి లేచినప్పుడు రొమ్ములమీది నుంచి నీటిధారలు కిందికి కారుతున్నప్పుడు చూడగా, చక్రవాకాలు తమ చంచు పుటాలతో తామర తూళ్ళను పట్టుకున్నాయా అనిపించింది.

ఆ తీర్థయాత్రోత్సవంలో ధవళుడనే రజక యువకుడు స్నానం చేయడానికి వచ్చాడు. మదనసుందరి అనే రజక కన్య స్నానం చేస్తుండడం చూచాడు. మదనసుందరి స్నానం చేసి చేతులు అలా అలా విలాసంగా కదలిస్తూంటే, సౌందర్య సలిలాలతో ఆకాశాన్ని కడుగుతున్నట్టు అనిపించింది. కటాక్షాలనే ఝషాలతో, విభ్రమమనే తరంగలతో, ఆమె రజకుల గృహంలో పుట్టిన మూర్తీభవించిన నదియా అనిపించింది. మదనసుందరి లీలామందహాస కాంతి వ్యాజంతో యాత్రోత్సవానికి వచ్చిన జనానికి మడుగులు అందజేస్తున్నట్టు అనిపించింది.

చంద్రబింబంవంటి ముఖం, గుత్తులవంటి పాలిండ్లు గల ఆ కన్యను చూచి ఇంటికి మరలిన ధవళునికి మదనతాపం కలిగింది. ధవళుని తండ్రికి తన కుమారుని బాధ తెలిసింది. అతడు మదనసుందరి తండ్రి శుద్ధపటుని వద్దకువెళ్ళి కుమార్తెను తన కుమారునికి ఇమ్మని కోరాడు. మదనసుందరి తండ్రి అతని మాటలకు అంగీకరించి తన కుమార్తెను ఆదరంతో ధవళునికిచ్చి పెండ్లిచేశాడు. దానితో ధవళునికి జీవితం వచ్చినట్టయి నిరంతరం ఉత్సాహమయింది.

మదనసుందరి చాల కాలం భర్తయింట్లోనే వుంది. కుమార్తెను పిలిపిద్దామనే తలంపు కలిగింది, శుద్ధపటునికి. పిలుచుకొనిరమ్మని తనకుమారుణ్ణి ధవళుని యింటికి పంపాడు.

అన్న వచ్చి పిలవగానే మదనసుందరి తన భర్తతోపాటు పుట్టినింటికి బయలుదేరింది. మదనసుందరి దారిలో గౌర్యాశ్రమం వచ్చి, గౌరీ సరస్సు గట్టున

భార్యా.

ధవళుడు భగవతిగౌరిని దర్శించడానికి దేవాలయానికి వెళ్ళాడు. దైవప్రేరితుడై తన శిరస్సును ఉపహారమిచ్చాడు. చెల్లెలి భర్తను వెదుక్కుంటూ వెళ్ళిన అన్న దేవాలయం ప్రవేశించి, అక్కడ తన బావమరది తల తెగి పడివుండడం చూచి మనస్సు కలతపడి తన తలను నరుక్కున్నాడు. వారిద్దరూ ఎంతసేపటికీ రాకపోగా, మదనసుందరి దేవాలయానికి వెళ్ళింది, దేవి దర్శనం కోసం. అక్కడ వారిద్దరూ తలలు తెగిపడి వుండడం చూచి తానూ మరణించ దలచింది; ఒక అశోక వృక్షానికి ఉరి సిద్ధం చేసుకుంది. అశోకవృక్షం పూవులు ఆమె దుఃఖాగ్నికి మండ ఎర్రబడినట్టు అనిపించింది. దుఃఖంతో కాటుక కంటినీరు చనుగట్టుపై పడుతుండగా, ఆమె పూవు గుత్తులపై భృంగాలు మూగిన లతలాగ కనిపించింది. ఉరిపోసుకొనడానికి ముందు ఆమె గౌరీదేవిని— సతీ దేవిని — ఇలా స్తుతించింది.

'దేవి, శ్రీకంఠుని కంఠమనే నల్లకలువలో తిరుగాడే మదించిన తుమ్మెదల వరుసలాగ వుంటూ, దైత్యులను సంహరించే నీ దృష్టికి జయం! గౌరీ, శంభువు అనే కలువకొలనుకి వెన్నెలవంటి నీ దేహకాంతి, త్రిలోచనుని మనస్సాగరానికి హర్షం కలిగించేది. దానికి జయం కలుగనీ. హే అంబికే, నీ నవ్వు, నీ పాదాలకడవున్న సింహవాహన శార్దూలం ఆవులించినప్పుడు బయల్పడిన కోరల కాంతులలాగ దిక్కులను తెల్లబరిచే టటువంటిది. దానికి జయం!'

పార్వతీదేవి మదనసుందరి స్తోత్రానికి సంతుష్టురాలై 'అమ్మా, నీవు వారి తలలను, వారి మొండేలకు చేర్చు, వారు జీవిస్తారు' అని వరమిచ్చింది. భక్తకల్పలత వంటిదిగదా!

మదనసుందరి ఆ సంభ్రమంలో దైవవశాత్తు అన్న తల భర్త మొండేనికి, భర్త తల అన్న మొండేనికి అతికించింది అన్న భర్త ముఖంతోను, భర్త అన్న ముఖంతోను జీవించి లేచి కూర్చున్నారు ఆమెకు సందేహం కలిగింది, ఎవరిని భర్త అనుకోడం, ఎవరిని అన్న అని భావించడం—అని.

బేతాళుడు ఈ కథచెప్పి 'రాజా, ఆ భా[illegible] ప్రశ్నించాడు.

'భర్తముఖం కలవాడినే కొలవాలి. సకలేంద్రియాలకు శిరస్సు ముఖ్యం. తక్కినది కళేబరం.' అని విక్రమసేనుడు సమాధానం చెప్పాడు.

రాజుకు ఈవిధంగా మౌనభంగం కలిగింది. బేతాళుడు క్షణంలో మాయమై శింశుపావృక్షానికి ఎగిరి మళ్ళీ వేలాడినాడు

విక్రమసేనుడు మరల బేతాళుని చెట్టుకొమ్మమీదినుంచి దింపి, బయలుదేరాడు. భుజంమీది బేతాళుడు 'రాజా, విను' అంటూ ఇలా మరొక కథ చెప్పాడు:

తామ్రలిప్తిని చంద్రసింహుడనే రాజు పాలించేవాడు. అతని విక్రమోత్సాహ కథలకు, దిక్కులలోని వీరుల కథలు నీరసించాయి. అతనివద్ద సత్యశీలుడనే ద్వారపాలకుడు వుండేవాడు. అతడు రాజవంశంలో పుట్టినవాడు. కర్మశీలుడు, చలికి, ఎండకు ఓర్చి ద్వారపాలక కర్తవ్యం నెరవేర్చేవాడు.

చంద్రసింహునికి ఒకమారు వేటపై ఇష్టం కలిగింది అతడు గుర్రాన్ని మడమలతో తాకాడో, లేదో ఆ గుర్రం అతివేగంగా అడవిలోకి దూసుకొని పోయింది. నిర్మానుష్యమయిన అడవి. [illegible] సవారీ చేయడంవల్ల బాగా అలసిపోయాడు వెంట సత్యశీలుడు తప్ప మరొక అనుచరుడు కనిపించలేదు సత్యశీలుడు రాజుకు మంచినీళ్ళు వెదికి తెచ్చి, రెండు ఉసిరిక కాయలు తెచ్చియిచ్చి, రాజుకు, గుర్రానికి బడలిక తీర్చాడు. రాజు చాలా సంతోషించాడు. నగరానికి తిరిగివచ్చిన తర్వాత మంత్రులతో ఆలోచించి, సత్యశీలుణ్ని తన చెలికాడుగా చేసుకొన్నాడు.

చంద్రసింహునికి సింహళపతి కుమార్తె మృగాంకలేఖను పెండ్లాడాలనే బుద్ధి కలిగింది సింహళాధిపతి వద్దకువెళ్ళి ఈ సంగతిని చెప్పి, కన్యను అడగమని సత్యశీలుణ్ని పంపాడు.

సత్యశీలుడు ఎత్తైన తరంగాలతో ఆకాశాన్నే ఆలింగనం చేసుకొంటున్నట్టున్న సముద్రం చేరాడు. సముద్రం చూస్తే, దిగంతాలవరకు నీరు; సూర్యుడు శిఖరంలాగ కనిపించాడు

సత్యశీలుడు కైలాసం వంటి ఒక పడవను ఎక్కి సింహళానికి బయలుదేరాడు. **దురదృష్టవశాత్తు కారుమ[illegible] మేఘాలు ఆకాశాన్ని కమ్ము**కున్నాయి. ఆ మేఘాల వల్ల పుట్టిన మహా ఝంఝూవాతానికి సముద్రపు తాండవం చేసినట్టు కదలిపోగా, ప్రళయం వచ్చేసిందనే భయంతో దిక్కులు ఎక్కడికో వెళ్ళిపోయాయనిపించింది. పడవలోని బేహారులు, బ్రాహ్మణులు భయంతో వణికిపోతూ, 'చంద్రసింహ మహీపాలా, నీవే దిక్కు!' అని ఆర్తనాదం చేశారు. సత్యశీలుడు వారి ఆర్తనాదాలను విని సహించలేక, ఖడ్గసహాయుడై, వారిని రక్షించడానికి సముద్రంలో దూకాడు.

ఓడ పగిలిపోయింది. ఓడలోని వారందరినీ జలచరాలు మింగివేశాయి. ఒక్క సత్యశీలుడు మాత్రమే తన ఉత్సాహంతో బతికి బయట పడ్డాడు.

అతడు సముద్రంలో ఈదుకుంటూ పోతుండగా నీటిలో ఒకచోట ఒక ధ్వజస్తంభం చూచాడు దాని పక్కగా వెళ్ళాడు అతనికి పాతాళంలో రత్నతోరణాలతో వెలిగిపోయే కాంచనపురం కనిపించింది అక్కడ మణి మందిరంలో పార్వతీదేవి ఆలయం కనిపించింది దాన, దైత్యకన్యలు ఆమెకు పూజలు చేస్తున్నారు సత్యశీలుడు పార్వతిని ఇలా స్తోత్రం చేశాడు

'గౌరీదేవీ, నిన్ను దేవతలు గర్వం విడనాడి కొలుస్తున్నారు. నీవు హుంకరిస్తే చాలు, కాలుడు నీకు ఒక్క కబళమైపోతాడు: నిన్ను శివుడు ఆశతో ఎప్పుడూ తిలకిస్తుంటాడు అతని నేత్ర భ్రమరాలకు నీవు పద్మినివంటి దానివి నీవు దానవేంద్రుల ప్రాణాలనే కైరవాలను ముకుళింపజేసే వెన్నెలవంటి దానివి నీవు మాయ అనే దారంతో ఈ జగద్యంత్రాన్ని ఆడిస్తూ వినోదిస్తుంటావు నీ చిటికతో ప్రపంచమంతా సరస్వతి వ్యాపించింది. అలాటి నీకు జయం.'

సత్యశీలుడు ఇలా స్తోత్రం చేసి, పట్టణంలో బయలుదేరాడు ఎవరో సుందరకన్య వస్తుండడం చూచాడు. ఆమెవెంట వేలాది దాసీజనం వస్తున్నారు. ఆమె దివ్యాభరణాలు ధరించి వుంది. ఆ కన్య కన్నులు జింకకన్నులలాగ వున్నాయి. నడక మదించిన ఏనుగు నడక. విలాస లీలలు చూస్తుంటే, ఏపుగా పెరిగిన మన్మథోద్యానం పూవు గుత్తిలాగ వుంది.

త్రుడనికంటేమంటలకు భయపడి నే మన్మథుడు తలదాచుకొనడానికి వచ్చిన లక్ష్మినగరిలాగ వుంది. ఆ నగరికి అగడ్త లావణ్య జలాలు. ఆమె ధరించిన మేఖల శత్రువులను నిరోధించే యంత్రం.

ఆ కన్యను చూచి సత్యశీలుడు మన్మథుడు ఈర్ష్యకొట్టగా, ధైర్యం కోల్పోయి, ఆశ్చర్యంతో చిత్రపటంలో బొమ్మలాగ నిలబడిపోయాడు. ఆ కన్యకూడ దేవి మణిమందిరంలో ప్రవేశించింది. అతడు మళ్లీ శర్వాణిమణిమందిరంలో ప్రవేశించి కన్నులకు వెన్నెలయిన ఆమె సౌందర్య కాంతిని గ్రోలుతూ నిలబడ్డాడు. ఆ కన్యక ఒక స్ఫటికాల మంచంపై కూర్చుంది. దాపీలు సత్యశీలుణ్ణి ఆదరంతో పిలుచుకొనిపోయి స్వచ్ఛమయిన సరోవరంవద్ద ఆపి, 'స్నానం చేసి రండి' అని అన్నారు.

సత్యశీలుడు ఆ సరోవరంలో మునిగాడు. తామ్రలిప్తి నగరంలో రాజోద్యాన విలాస సరస్సులో తేలాడు. నూతన మధువు సేవించినవానిలాగ ఆనందంతో మురిసిపోతూవున్న అతనికి తానెక్కడ వున్నదీ తెలిసింది. దానితో, కందర్ప సర్పదష్టుడిలాగ వెంటనే మూర్ఛపడ్డాడు.

ఉద్యానపాలుడు సత్యశీలుడు ఉద్యాన సరోవరంలో తేలింది, మూర్ఛపడింది రాజుకు విన్నవించాడు. చంద్రసింహుడు వచ్చి మూర్ఛావస్థలోవున్న సత్యశీలుణ్ణి చూచాడు. సత్యశీలుడు ఎలాగో కళ్లు తెరిచి రాజును గుర్తుపట్టి, తన సంగతిని నెమ్మదిగా తెలియజేశాడు

రాజు ఆ స్మరాతురుని మాటలు విని, ఆశ్చర్యపడ్డాడు. 'సత్యశీలుడా, శాంతించు. ఇద్దరం, మళ్లీ సముద్ర మార్గంగా పాతాళానికి వెళ్లుదాము' అని అతనిని సమాధానపెట్టాడు.

రాజు ప్రణయిజన వత్సలుడు. అందులోను తన చెలికాని కష్టం చూడనివాడు. అందువల్ల, తన రాజ్యాన్ని మంత్రులకు అప్పగించి, పడవ ఎక్కి సత్యశీలుడు చెప్పిన దిక్కుగా పయనించాడు. అతడు చెప్పినచోటే మునిగాడు. ఇద్దరూ పాతాళం చేరుకున్నారు.

ఇద్దరూ గౌరీదేవి ఆశ్రమానికి — మందిరానికి వెళ్లారు. అక్కడ చక్కని కన్నులున్న ఆ కన్యను చూచారు. ఆ కన్య [illegible] వికాసమయిన

తేత అరటిచెట్టులాగ నవనవలాడుతూంది. రాహువుకు భయపడి, విష్ణువు చక్రం రక్షిస్తున్నదికదా అన్న నిర్భయంతో పాతాళం చేరిన చంద్రుని సిరిలాగ వుంది. ఆ కన్యనుచూచి రాజుకు గాఢ సంతోషాశ్చర్యాలు కలిగాయి. 'ఇలాటి కన్య ఎడల నెచ్చెలి అనురక్తుడు కావడం సరైందే.' అనుకొన్నాడు; తల ఊపాడు, అప్పుడు తలపాగా కుచ్చులు అందంగా ఊగిసలాడాయి.

ఆ కన్యక వరద అయిన పార్వతిని పూజించింది; దేవి ఆమెకు వివాహమవుతుందనే వరమిచ్చింది. తిరిగివస్తూ, రాజు చంద్రసింహుణ్ని చూసింది; ఆశ్చర్యంతో దాసిని పిలిచి, 'ఆ సత్యోచితాకారుడయిన పురుషోత్తముని వద్దకు వెళ్లి, నా పూజా సత్కారాలు గ్రహించమని మనవి చేయి' అని ఆదేశించింది.

రాజు 'ఓ చక్కని కనుబొమలు గలదానా, ఇక్కడే నిలబడే నీ సత్కారం అందుకొన్నాను ఇలా మీ యజమానురాలికి చెప్పు' అన్నాడు

దాసి ఆ సందేశాన్ని రాజకుమారికి చెప్పింది. అతని నిర్వికారత్వం, సౌందర్యం, పట్టుదల ఆమెను, మంత్రం నాగినిని ఆకర్షించినట్టు ఆకర్షించాయి. రాజు, బంగారు తీగలతో అందం చిందుతూ, సకల ఋతువులలోను పుష్పించి ఫలించే రత్నాల వృక్షాలుగల ఉద్యానంలో విశ్రమించి వుండగా, రాజకుమారి అతని వద్దకు వెళ్లింది. అతనితో ఇలా విన్నవించింది. 'దేవా, నీవు మా యింటికి వచ్చిన అతిథివి. నేను ఆదరంతో ఇస్తున్న పూజను స్వీకరించు.' అని ప్రార్థించింది.

'సుందరీ, మేము, నీ ఈ నెచ్చెలితో పాటు గౌరీదేవి దర్శనానికి వచ్చాము. అర్థిసత్పలురాలయిన నిన్ను చూచాము' అని రాజు ఎత్తిపొడుపుగా అన్నాడు.

ఆ కన్యక చూపు రాజుపక్కన ముఖం వంచుకొని నిలబడ్డ సత్యశీలునిపై పడింది. తను అతనిని మోసం చేసిన సంగతి జ్ఞాపకంవచ్చి క్షణమాత్రం సిగ్గుపడింది, తర్వాత ఇలా అన్నది :

'రాజేంద్రా, నేను అసుర ప్రభువు కాలనేమి కుమార్తెను. భోగమోక్ష ప్రదాలయిన ఈ రెండు పట్టణాలు నావి. ఇవి సర్వసిద్ధులూ కలిగించేవి. రత్నాలతోను, బంగారుతోను కట్టినట్టివి. జన్మ మృత్యు జరావ్యాధులు లేనివి. నిరంతరం దివ్య సౌరభాలు వెదజల్లేవి. నేను, ఈ నా రెండు పట్టణాలు నీవే. స్వీకరించు '

రాజు ఆ మాటలు విని, తన నెచ్చెలి సత్యశీలుణ్ని చూపులతోనే తాకుతూ, 'నా మనస్సుకు దర్పణం వంటివాడు, నా ప్రేమ విశ్వాసాలకు భూమివంటివాడు అయినవాడు ఈ వీరుడు. ఇతడు నా మిత్రుడు, తండ్రి, కుమారుడు, బంధువు, యజమానుడు, సర్వమూ వీడే. సత్కులోత్పన్నుడు. నేను నిన్ను ఇతనికి అర్పించాను. ఇతడు గుణవంతుడు. నీ ప్రణయం భవ్యమయితే ఇతనికే తగింది. పుత్రీ, నామాట విను' అన్నాడు.

ఔచిత్యమంథరమయిన రాజు మాటలు విని దైత్యేంద్ర కన్య 'అలాగే' అంటూ, సిగ్గుతో, భూమిపై చూపులు ప్రసరింపజేసింది.

రాజు, ఆ కన్యను, అసురరాజ్యాన్ని సత్యశీలునికి ఇచ్చి, సత్యశీలునితో ఇలా అన్నాడు: — 'మిత్రమా, నీవు నాకు ఇచ్చిన రెండు ఉసిరిక కాయలలో ఒకదాని ఫలం ఇది రెండవదాని ఫలం నాకు—మీ యిద్దరి సుఖం.'

రాజు ఇలా వారి సుఖంకోరి, వారిద్దరి వద్ద సెలవు పుచ్చుకొని, సరోవరంలో మునిగి, తన ఉద్యాన లీలా పుష్కరిణీ తటంలో తేలాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా, రాజు, సత్యశీలుడు, వీరిద్దరిలో ఎవరు సత్యవంతులు?' అని అడిగాడు.

'బేతాళా, దీనిలో ఆశ్చర్యమేముంది? రాజు ఉపకారానికి ప్రత్యుపకారం చేయడానికి ఒకరు చూపిన మార్గంలో మునిగాడు అతని గొప్పతనమేమీ లేదు. సత్యశీలుడు, భయపడిన వారి ఆక్రందనం సహించక, దిక్కు తెలియని, నిరాలంబమయిన సముద్రంలో దూకాడు. అతడే సత్యవంతుడు' అని విక్రమసేనుడన్నాడు.

విస్తారమయిన మాయలు గల బేతాళుడు రాజు మాటలు విని వెంటనే మాయమైపోయి, శింశుపా వృక్షంమీద కనిపించాడు. ●

"సోషలిస్టు" అంటే అర్థం?

'తామెవరో వాదించటానికి ఎంతకాలమయినా గడుపుతూ ఉంటారు సోషలిస్టులు' అంటారు రేమండ్ ఫ్లెచ్చర్. ఈయన బ్రిటిషు లేబర్‌పార్టీ టిక్కెట్టుమీద పార్లమెంటుకి ఎన్నిక అయ్యాడు, సుప్రసిద్ధ పత్రికారచయిత. ఇటీవల ఈయనచేసిన వ్యాఖ్య ఒకటి 'న్యూ స్టేట్స్‌మన్' పత్రికలో పెద్ద వివాదానికి దారితీసింది. 'సోషలిజమ్' అనేమాటని ఎందరో తీవ్రవాదులు ఎన్నో విధాలుగా వాడుకున్నప్పటికీ దానికి అర్థం ఉందని ఆయన అంటాడు.

ఈ శతాబ్దం ప్రారంభంలో బ్రిటిషు లిబరల్ పార్టీకి చెందిన రాజకీయవాది, సర్ విలియమ్ హార్‌కోర్ట్—'ఈ రోజుల్లో మనమందరం సోషలిస్టులమే,' అన్నాడు ఒకసారి. తనచుట్టూ ఉన్న కొందరు సోషలిస్టులని ఉడికించాలని ఈ మాట అన్నాడు ఆయన. ఆయన ఉద్దేశం అంత మాత్రమే అయినప్పటికీ ఆయనమాటలు మాత్రం ప్రామాణికం అయిపోవటమే కాక ముందు జరగబోయేదానిని సూచించేవని ఆయన ఎప్పుడూ ఎదురుచూడలేదు. కాని, అంతపనీ జరిగింది. 20వ శతాబ్దం నాయకులెందరో సోషలిస్టులుగా వర్ణింపబడ్డారు. లేదా దూషింపబడ్డారు. అయోమయ స్థితిమాత్రం ఉంటూనే ఉంది.

నాసర్. లార్డ్—సోపర్ — వీరిద్దరూ సోషలిస్టులే. అయితే, మొదటి ఆయన (అరబ్ సోషలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కూడా) పొరుగుదేశాన్ని ఒకదానిని నాశనం చెయ్యాలంటాడు. రెండవమనిషి (మెథోడిస్ట్ సోషలిస్టు నాయకుడు) ఇది కూడదని బోధిస్తాడు. బ్రిటిషు ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ తాము చేసేదంతా సోషలిస్టు కార్యక్రమంలో భాగమే అంటారు కాని బ్రిటన్‌లోని విశ్వవిద్యాలయాలకి చెందిన యువ సోషలిస్టులు ఎందరో ఆయన సోషలిజానికి ద్రోహం చేశారని అరుస్తారు.

ప్రతి మతంలోనూ చీలికలుఉంటాయి. కొందరు కన్సర్వేటివ్ పార్టీ సభ్యులకి శ్రీ ఎడ్వార్డ్ హీత్ పెద్ద కమ్యూనిస్టు. కొందరు లిబరల్‌పార్టీ సభ్యులు తమకి అవకాశం దొరికితే తమ నాయకుడు శ్రీ జెరెమీ తార్ప్‌ని పార్టీలోనుంచి వెళ్ళగొడ్తారు, అయినప్పటికీ, మనందరికీ 'లిబరల్' ఎటువంటివాడో, 'కన్సర్వేటివ్' ఎటువంటివాడో తెలుసు. తమని తాము వర్ణించుకునే మాటల అర్థాలు ఇంకా అంత మారిపోలేదు.

తామెవరో వాదించటానికి ఎంతకాలమయినా గడుపుతూ ఉంటారు సోషలిస్టులు. తాముకోరే సాంఘిక వ్యవస్థని గురించి కూడా ఎంతో వాదిస్తూ ఉంటారు. ఇప్పటికి అరవయ్యేళ్ళ చిల్లర క్రితం ఈ దేశంలో ఒక చిన్న పార్టీ ఏర్పడింది. దీనిపేరు 'సోషలిస్ట్ పార్టీ ఆఫ్ గ్రేట్ బ్రిటన్'. జీతాలు, ధనం, ఆస్తి, రాజ్యం ఇవన్నీ రద్దు కావాలని వారు అప్పుడే అన్నారు. ఈ నాటికీ వారు ఆదేసిద్ధాంతాలని ప్రచారం చేస్తారు. కమ్యూనిస్టు చెయినాకూడా పెట్టుబడిదారుల ముఠాలోనిదే అంటూ ఉంటాడు.

శుద్ధసోషలిజమ్ ఉండితీరాలని వాదించనివారుకూడా తీవ్రంగానే ఖండిస్తూ ఉంటారు తమలోతాము పోట్లాడుకొన్నప్పుడు కమ్యూనిస్టులు సోషలిస్టులని ఘాటుగా కోప్పడుతూఉంటారు. అయితే ఈ సోషలిస్టులలో తీవ్రవాదులు చెప్పేదేమిటి? (రష్యా టాంకులు, చెయినా సేనలు, చేగ్వేవారా అత్మ వీటిని మినహాయిస్తే.) సోషలిస్టుపిత లెనిన్‌కూడా సరిగ్గా చెప్పలేక పోయాడు. పాత సమాజాన్ని నాశనం చెయ్యటం ఎలాగో చెప్పాడు కాని కొత్త సమాజస్వరూపం వివరాలుమాత్రం చెప్పలేక పోయాడు.

'ఒకటే ఒక పెద్ద ప్రభుత్వ — బాంకు, ప్రతిజిల్లాలోనూ ప్రతిఫాక్టరీలోనూ డానిబ్రాంచి.' అని రాశాడు ఆయన తన 'బోల్షెవిక్కులు అధికారంలో ఉండగలరా' అనే పుస్తకంలో. 'సోషలిస్టు నిర్మాణంలోని 10 భాగాలలో 9 భాగాలవంతు దీనిదే,' లేబర్‌పార్టీ రాజ్యాంగంలోని భాగం 4 ప్రకారం ఇది సరికాదు. బ్రిటిషు లేబర్‌పార్టీకీ కమ్యూనిజానికీ మధ్య వెయ్యిమైళ్ళ వెడల్పు అగాధం ఉంది.

ఇప్పటికి ఏభయి సంవత్సరాలక్రితమే యూరోపియన్ సోషలిస్టులు లెనిన్ సిద్ధాంతాలని కాదని తోసివేశారు. తాము 'సోషల్ డెమోక్రాట్'లమని వారంటారు. కాని శుద్ధసోషలిస్టు సిద్ధాంతం ఒకప్పుడు ఎలాగ ఉండేదో దానిని కాచి వడపోసినట్లు ఉంది లెనిన్ సిద్ధాంతాలసారం. కార్మికులు తమ అవసరాలవల్ల పెట్టుబడీదారి సంస్థని కూల్చివేస్తారనీ, దానిని సాధించటానికి ట్రేడ్ యూనియన్లకి సన్నిహితంగా ఉన్న ఒకపార్టీ తోడ్పడుతుందనీ, ఉత్పత్తి—పంపిణీ—వినిమయం సాధనలు ప్రభుత్వం స్వాధీనం అవుతాయనీ, దీనంతటి ఫలితంగా సమిష్టి ఆర్థికవ్యవస్థ ఏర్పడుతుందనీ ఆయన సిద్ధాంతాలు చెప్తాయి.

రాజ్య ప్రాతికూల్యం

ఈ సిద్ధాంతాలని అమలుపరిచే రహస్య పోలీసుదళాలు లేని దేశాలలో ఏమయింది? పనివారి కోరికలవల్ల పెట్టుబడిదారీసంస్థ ముక్కలు కాకపోగా మరింత శక్తి పుంజుకుంది. పనివారి జీతాలు ఎక్కడ అత్యధికంగా ఉన్నాయో అక్కడే (జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో) పెట్టుబడీదారీ సంస్థ సుస్థిరంగా ఉంది. ఇటువంటి కోరికలు పెట్టుబడిదారి — జపాన్‌దేశం ఆర్థిక వ్యవస్థని మరింత బలపరుస్తున్నాయి.

రాజ్యవృద్ధి అయినా అవకపోయినా ట్రేడ్ యూనియన్లకి అనవసరం. జర్మనీలో నడుస్తున్న వ్యాపారసంస్థల నిర్వహణలో తమ అధికారం హెచ్చు అవాలని ఈ వర్గాలవారు కోరుకుంటారు గాని వాటిని ప్రభుత్వం జాతీయం చెయ్యాలని కోరుకొనరు. స్వీడెన్‌లో వేతనాలనిర్ణయంలో ప్రభుత్వ జోక్యం తగ్గాలని వారు అంటున్నారు. వేతనాల కోసం వారు జేరాలు చేసేటప్పుడు ప్రజలుకూడా పాల్గొనాలని ఉత్పత్తి శాఖామంత్రి శ్రీమతి బార్బరా కాసిల్ అంటే వారికి కోపం వస్తుంది. ఆమె ఈ సిద్ధాంతాన్ని చాలా సంవత్సరాలుగా చెప్తున్నప్పటికీ సోషలిస్టు వర్గాలలో సంచలనం ఏమీ కలిగినట్లు కనిపించదు.

ప్రణాళికలు అంటే ట్రేడ్ యూని

(64వ పేజీ చూడండి)

మగువగా మారిపోయిన మగవాని అనుభవాలు! 6



జాన్‌పాల్ సిమ్మన్స్, భర్త జాన్—పాల్ సిమ్మన్స్, పెళ్ళికూతురు తల్లి సుప్రసిద్ధ నటి డామ్ మార్గరెట్ రూథర్‌ఫోర్డ్.

డాన్ పెపిటా సిమ్మన్స్

[మాజీ మిస్టర్ గోర్డన్ లాంగ్ లీ హాల్ నేడు శ్రీమతి డాన్ పెపిటా సిమ్మన్స్, మగువగా మారిన మనిషి 'జననం—జీవం' అన జీవితంలో జరిగిన పెద్ద మార్పుని స్పష్టంగా చెప్తాడు(డి)]

(గత సంచిక తరువాయి)

మగవాడిగా 30 సంవత్సరాలు బతికి—ఇప్పుడు ఆడదాని అలవాట్లు చేసుకోవటం తేలికపని కాదు

ఒక వనిత నాతో అంది—మీ కంటి రెప్పలకి చక్కటి కేశాలు (వెంట్రుకలు) అతికించుకున్నారే!, అని.

అవి అతికించుకున్నవి కావు, స్వంతమయినవే, అని నేను చెప్పగా విని ఆశ్చర్యపడింది.

మీరు 'విగ్గు' వేసుకుంటున్నారా, అని అడిగారు కొందరు నాకు బట్టతల ఉందని కొందరు అనుకున్నారుట! ఇప్పటి రోజుల్లో ఎందరో ఆడవారు స్పెషల్ విగ్గులు కొని ఉంచుకుని ప్రత్యేకమయిన సందర్భాలకి వాడుకుంటూ ఉంటారు నేనూ రెండు విగ్గులని కొనుక్కున్నాను.

కేశసంపద

అంటే, నా కేశసంపద తక్కువ అని కాదు నేను దీనిని ఎన్నో రకాలుగా ధరించాలని నా హెయిర్ డ్రెస్సర్ పెర్ట్ గ్రాంట్ ఆశ; అతని ఆశ నెరవేరేందుకు నేను సహకరిస్తూ ఉంటాను

ఇప్పుడంతా [illegible]

అని అడిగిన వారితో నేను, 'ఆగి చూడండి! తర్వాత మానష్టం దావా వేస్తాము!' అనే దానిని

ఒకప్పటి నా 'క్రూ కట్' క్రాపు నేడు ఒక వనిత మెత్తటి దీర్ఘ కేశసంపదగా మారిపోయింది!

ఒకనాడు కొత్త ఫ్రాక్‌కోట్, ఫర్ హాట్ వేసుకుని పెళ్ళి లయిసెన్సు కోసం కోర్టుకి వెళ్ళాను.

అక్కడ జడ్జి తన అభిప్రాయం ఒకటి వెల్లడి చేశాడు మీరు నిశ్చయంగా ఆడవారేనని ఊరిలో వారందరికీ తెలిస్తే మంచిది, అన్నాడు ఇక్కడ ఎన్నో పుకార్లు పుడుతున్నాయి అన్నాడు.

వనిత

నా డాక్టరు డా. ఆలివర్ విలియమ్స్‌కి టెలిఫోన్ చేశాడు ఆయన ఫోన్ విన్న తర్వాత పత్రికలకి ఒక ప్రకటన చేశాడు—'లాంగ్లీ హాల్ వనిత అని దృఢంగా తెలిసిన తర్వాతనే వివాహానికి లయిసెన్సు ఇచ్చాము' అని.

రేపు పెళ్ళి అనగా జాన్—పాల్ తల్లికి ఆదుర్దా ఎక్కువ అయింది 'గురువారం మనమంతా ఎగిరిపోతాము ఎవరో ఒకరు మన ఇంటిని బాంబుతో పేల్చివేస్తారు' అన్నది

ఆ రోజంతా మాకు లెక్కలేనన్ని టెలిఫోన్లు. రేడియోలో మా పెళ్ళినిగురించి ఎన్నో వార్తా ప్రసారాలు

ఉదయం పత్రికలలో మాకు సంబంధించిన కథలు ఎన్నో వాటిలో అబద్ధాలు తప్పి తప్పి కొన్ని

మా ఇంటికి రక్షణ కావాలని పోలీసు వారిని కోరాము

క్రాస్ బదులు

అయితే అంతా సవ్యంగా జరిగిపోయింది మా డ్రాయింగ్ గదిలో వివాహ మంటపం వేశాము 'క్రాస్' బదులు రచయిత(త్రు)లని రక్షించే సెయింట్ ఫ్రెనిస్ విగ్రహం ఒకటి వాడాము గది నిండా పుష్పాలు..

ముహూర్తానికి 10 నిముషాల ముందు వచ్చాడు జాన్—పాల్ తెల్ల టక్సెడో, తెల్ల సిల్క్ షర్టు వేసుకున్నాడు.

నేను లేసుల గౌను, ముఖానికి ముసుగు వేసుకున్నాను మేము కలిసే ముందు నప్పుడు టెలివిషన్, కెమెరావాళ్ళ దీపాల వెలుతురు దుర్భరం అయిపోయింది

తతంగం అంతా 40 నిముషాలలో పూర్తి అయింది పెంకోలాలినాటి [illegible], రెబెక్కాల ఆశీర్వచనం పొందాము, 15 నిముషాలు మౌనవితరిలో ఉన్నాము, జాన్—పాల్ తన 17 డాలర్ల 50 సెంట్లకి

నా పెళ్ళినాటి రాత్రి - మా దాంపత్య జీవితం...

కొన్న ఉంగరం నా వేలికి తొడిగాడు.

కొత్త అధ్యాయం

మేము చార్ల్స్టన్ చరిత్రలో ఒక నూతనాధ్యాయాన్ని సృష్టించాము. అక్కడ జరిగిన మిశ్ర — వివాహాలలో మాదే మొదటిది.

నా మొరని ఆలకించినందుకు, నేను ఆడదాని నయినందుకు దేవుడికి నా కృతజ్ఞతని తెలుపుకున్నాను.

మా ఇంటిబయట పెద్ద గుంపు గుమికూడింది. వారందరికీ చూపించేందుకు జాన్—పాల్ తన నూతన వధువుని బాల్కనీ మీదకి తీసుకువెళ్ళాడు.

గుంపులో నల్లవారూ, తెల్లవారూ కూడా ఉన్నారు. మమ్మల్ని చూసి ఎందరో చప్పట్లు కొట్టటం మొదలు పెట్టారు. కొందరు ఇంట్లోకి వచ్చి మమ్మల్ని అభినందించారు. అంతా ఎంతో చక్కగా, ఉల్లాసంగా ఉంది ఈ ఊరిలోనే ఉండిపోయినందుకు సంతోషించాను.

ఒకప్పుడు ఒక పుల్లవిరుపుడు వ్యవహారం — 'చార్ల్స్టన్ న్యూస్ ఎండ్ కొరియర్' పత్రిక సంపాదకుడు (నా పాత విరోధి) నా వివాహం వార్తని తన పత్రిక 'మరణ వార్తల' పుటలో ప్రచురించాడు!

ప్రచారం

మా యిద్దరిని గురించీ ఎంతో ప్రచారం జరిగింది పెళ్ళిముందే సంబంధం పెట్టుకున్నామని అన్నారు కొందరు అందువల్ల ఆ విషయము కొంత రాయవలసి వస్తోంది.

నేను నా జీవితమంతా కామ సంచలనమే లేని బ్రహ్మచారిణిగా పెరిగాను. ఇప్పుడు జాన్-పాల్ నా భర్త. నేమా లనినా ఒకటే అని నా వివాహ తతంగంలో అన్నారు. కొర్తల దురుసు-సంపల్ల ఆడవాడు ఎందరో కామం అంటే విరక్తి చెందినవారయిపోయారని చదివాను. కాని జాన్—పాల్ ఎంతో సున్నితుడు. ఎంతో జాగ్రత్త. ప్రవర్తించాడు డాక్టర్లు నా జాతిని మార్చారు. జాన్—పాల్ నన్ను స్త్రీగా మార్చాడు.

సంగీతం

'ప్రేమయొక్క సంగీతమే కామం' అన్నాడు ఆందం మా కలయికలో ఒక అంశం అయింది. అతని ఆలింగనంలో ఇమిడిపోయిన నాకు కరుణ, క్షమ, ప్రేమ అంటే ఏమిటో తెలిశాయి. మమ్మల్ని దూషించిన వారందరిపట్లా సానుభూతి కలిగింది.

మా ఇద్దరికీ సంతానం కలుగుతుందా చెప్పలేము. కాని, మా ఇంట్లో చిరుపాపలు ఆడుకోవాలి. ఇది మా ఆశయం. అందుకనే ఒక మగపిల్లవాడిని పెంచుకో పోతున్నాము. వాడికి పియెర్ అనే పేరు పెట్టబోతున్నాము. ఆ తర్వాత అతనికి తోడుగా ఉండేందుకు ఒక వియత్నాం అనాధ శిశువునికూడా పెంచుకో బోతున్నాము.

ఒకప్పుడు, అధిక మానసిక వ్యధకి లోనయి నేను నాకు గర్భం వచ్చిందని కొందరితో చెప్పాను. ఇది పొరపాటని ఒప్పుకుంటున్నాను.

ఆశయం

ఈ మధ్య ఇంగ్లాండ్లో ఒక పెద్ద డాక్టరు నన్ను పరీక్షించి—నువ్వు తల్లివి కాగలవు, అని చెప్పాడు!

ఈ అభయంవిని నేను నేరుగా అంతకి ముందే మొక్కుకున్న సెయింట్ క్లెమెంట్స్ చర్చికివెళ్ళి స్త్రీగా తొలిసారి దేవుడి ముందు మోకరిల్లి ప్రార్థించుకున్నాను.

(అయిపోయింది ●

SRINIVAS TRADING CORPORATION. (REGD)

TANUKU, W. G. DT. (A. P.)

సాహిత్య పోటి నెం. 1. రూ 12,800 గెలుపొందండి

రూ 2-00 పంపవలసిన ఆఖరు తేది 31-3-70

(a) ఆల్ కరక్టు పోటీదారులకు 10,000 రూపాయలు
(b) ఒక తప్పు రాజదూత్ మోటారు సైకిల్ లేక 2,500 రూపాయలు
(c) రెండు తప్పులు ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ లేక 300 రూపాయలు

1. ప్రజలలో మిత్రత్వము/సమత్వము ఎన్నటికి లభ్యమవును
2 జీవితములో తప్పటడుగు వేయుట మంచి దారిలో సుఖం/మంచి తెలియక పోవుటయే
3 ప్రమాదములో మానవునికి రక్షణనిచ్చేది సంతోషము/సాహసము
4. జీవితములో వినోదము / మార్పు లేనిదే జీవనమునందు రసహీనముగా ఉంటుంది
5. ఆడంబర బ్రతుకునకు పోవువారు తప్పక నష్టం/కష్ట పడుదురు
6. మానవాభివృద్ధికి ఆటంకములుగా దుర్గుణము/ఆశ

నిబంధనలు

1. తెల్లకాగితముపై, ఇందలి ఆధారముల సహాయముతో మీరు కోరుకొనే పదములు వరుసగా వ్రాయండి ప్రతి ఒక పదముల పట్టికకు ప్రవేశ రుసుము రెండు రూపాయలు. ఆ మొత్తమును మనియార్డరు ద్వారా పంపవలెను.
2 పదములు రాసిన కాగితముపై మీ పూర్తి చిరునామా వ్రాసి, దానితోపాటు 2 రూ.ల M O చేసిన రసీదు జతపర్చి పై అడ్రసుకు 31—3—'70 లోగా పంపవలెను.
3 ఒకరు ఎన్ని పట్టికలైనను పంపవచ్చును. కాని ప్రతి పట్టికతో 2 రూ ల మనియార్డరు రసీదు జతపరచవలెను M O. రసీదు జతపరచబడని పట్టికలు అంగీకరించబడవు.
4 ఒకరికన్న ఎక్కువమంది ఆల్ కరక్టు/ఒక తప్పు పంపిన పోటీదారులు సొమ్ము/రాజదూత్ సొమ్ము అందరికి సమముగా పంచబడును.
5 మేనేజిమెంటువారిదే తుదినిర్ణయము
6. ఫలితములు 8—4—1970 ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రకటింపబడును.

ఒక వారం విపరీతం


ఫాలాక్షుడు

గాలి తిని నీరు తాగి జీవిస్తున్న కుటుంబం!

"మేం కేవలం గాలి తిని, నీరు తాగి నాలుగు నెలల రోజులనుంచి జీవిస్తున్నాం. ఈ విషయంలో మీకు అనుమానం వుంటే మమ్మల్ని కనిపెట్టి చూసుకోవచ్చు" అని పాట్నాకు చెందిన డాక్టర్ భగ్వాన్జీ ఆర్య అన్నారట. భార్యా భర్తలేగాక, 12ఏళ్ళ వారమ్మాయి కూడా గాలి తినే వుంటోందట.

ఆత్మాభిమానం-ఆత్మహత్య

తన తండ్రి తనకో జత కొత్తబట్టలు కొనివ్వమంటే వీల్లేదన్నాడని రామకృష్ణపురం (ఢిల్లీలో) పదిహేడేళ్ళ మిస్. షిక్‌దాస్ గుప్త తన వంటి మీద



కిరసనాయిలు దిమ్మరించుకుని, నిప్పంటించుకుని తగులబడి పోయిందట. తన కోర్కెకు తండ్రి నమ్మతించనందువల్ల తన ఆత్మాభిమానం దెబ్బతిని యీ పని చేసిందట— పిల్లల మనస్తత్వం తెలుసుకోడం రాన్రానూ కష్టంగా వుంది.... యీ....

* * *

వార్ష అనే ఆమెను ఒక యువకుడు పెళ్ళిచేసుకుంటానని మభ్యపెట్టి అమృతసర్ నుండి ఢిల్లీకి తీసుకువచ్చి ఓ హోటల్లో మకాం పెట్టాడట. ఎన్నాళ్ళయినా పెళ్ళిమాట లేకపోవడమే గాకుండా ఆమెను 'వ్యభిచారం'లోకి దింపప్రయత్నించాడట. మొదట ఆమె ప్రతిఘటించినా, చివరికి పరిస్థితులకు తలవంచిందట. వారిద్దరూ ఒక చోట యిల్లు తీసుకున్నారట. పోయిన దసరారోజున నో విటుణ్ని తీసుకువస్తే, ఆమె నిరాకరించిందట. దాంతో అతను అలిగి బయటకు వెళ్ళిపోయాడట. పోయిన వాడు ఎన్నాళ్ళయినా తిరిగి రాకపోయేసరికి, ఆమె ఒక స్నేహితుని యింటికి వెళ్ళి అక్కడే వుంటోందట. మంచివాడుగా కనిపించిన ఆ స్నేహితుడూ తనని 'అదే' పనికి వుపయోగించుకోబోయే సరికి అక్కడి నుంచి మకాం మార్చేసిందట. జీవితంమీద విరక్తిచెంది ఆమె తిన్నగా వినయ్‌నగర్ పోలీసు స్టేషనుకు వెళ్ళి తనకథను చెప్పిందట. వారి కదను పురాణంలా విని నవ్వేశారట.

ఒక రోజున బస్‌స్టాపులో ఆమెకు వీణ అనే ఆమెతో పరిచయం అయ్యిందట. ఆమెకథ విన్న వీణ తనుపని చేస్తున్న కన్నాట్‌ప్లేస్‌లో నో వుద్యోగం వేయించిందట. నెలకు మూడొందలు జీతంయిచ్చే ఆ వుద్యోగం కేవలం అక్కడికి వచ్చిన యువకులతో గంటసేపు డ్యాన్సు చేయడమట. ఈ వుద్యోగంలో చేరవడిన కొన్ని రోజులకు ఆమెకు రాకేష్ అనే అతనితో పరిచయమయిందట. ఆమె కథవిన్న రాకేష్ ఆమెని పెళ్ళి చేసుకుంటానని మాట యిచ్చాడట. ఆమె తన నగలన్నీ అమ్మి డబ్బుచేసుకుందట. ఇద్దరూ హరిద్వార్ వెళ్ళి శాస్త్రోక్తంగా వివాహం చేసుకున్నారట.

ఈ సంగతి తెలిసిన రాకేష్ తండ్రి "నీ భార్యను వదిలివేస్తే—మహారాజులా మాయింట్లో నీకుస్థానం వుంది" అన్నాడట. రాకేష్ తలిదండ్రులకు తెలియకుండా యీ వివాహం చేసుకోడానికి వెళ్ళినప్పుడు అతన్నెవరో ఎత్తుకు పోయారనే పుకారుపుట్టి పోలీసులవరకు వెళ్ళిందట. ఇప్పుడు అతని ధైర్యసాహసాలకు, మంచిపని స్థిరంగా చేయగలిగిన అతని మంచితనానికి జోహారర్పించడంలో పోలీసులు కూడా చేరారట—తప్పులేదు.

* * *

'ఢిల్లీలో హౌజన్ఖైను'లో వున్న నో బంగారం పనివాని కొట్టుకు ముగ్గురు స్త్రీలు నో పురుషుడూ వెళ్ళారట. ముగ్గురు ఆడవారూ షాపతన్ని చుట్టుముట్టి "గాజులు ఎంతకి చేసిస్తావ్. . .అదెంత? యిదెంత" అని అడుగుతున్న సమయంలో వాళతో వచ్చిన మగతను 105 రూపాయల డబ్బు 25 రూపాయల చెక్కు పుచ్చుకుని చల్లగా జారుకున్నాడట. వాళ్ళా జారుకుంటుండగా అనుమానంవచ్చి షాపు ఆయన కేకలు వేసేసరికి చుట్టుపక్కలవాళ్ళు వాళ్ళ ముగ్గుర్నీ పట్టుకుని పోలీసులకిచ్చారట— ఎందుకు!

* * *

హాంకాంగ్‌లో వ్యాపారం చేసి, బాగా డబ్బు గడించుకుని, హిందూదేశంలో స్థిరపడదామని బొంబాయి వచ్చిన 32 ఏళ్ళ భగ్వాన్‌దాస్ దేవక్‌దాస్ అనే అతను శాంతాక్రజులో తనుంటున్న భవనంలో హత్య చేయబడ్డాడట. అతని శరీరం మీద 15 కత్తిగాయాలున్నాయట. హంతకుడింకా దొరకలేదు.

* * *

ఢిల్లీ కరోల్‌బాగ్— నయీవాలాగలిలోని 24 ఏళ్ళ చునీలాల్ అనే అతని యింట్లో అతను, అతని స్నేహితుడు హరిదత్ శర్మ అనే అతను, మరో యిద్దరు స్నేహితులూ— మొత్తం నలుగురూ యిష్టారాజ్యంగా తప్పతాగారట. హరిదత్‌శర్మ వదినగారు కమలకు యీ సంగతి తెలిసి, తన మరదిని తీసుకుని వెళ్ళడానికి ఆ యింటికి వచ్చిందట. చునీలాల్, అతని యిద్దరి స్నేహితులూ ఆమెను పట్టుకుని, బలాత్కారంగా నో కార్లో ఎక్కించి, ఒక చోటకు తీసుకువెళ్ళి, ఆమె శీలభంగంచేసి, తిసుకెళ్ళి ఆమె యింట్లో వదలేశారట తెలతెలవారుతుండగా.

స్త్రీ మొండెం, పక్కన పిల్ల శవం

హైదరాబాద్— సికింద్రాబాద్ మధ్యనున్న నో రైల్వే బ్రిడ్జి పక్కనున్న కాలనీలోని పిల్లలొకచోట ఆడుకుంటున్నారట. అంతలో ఆ ప్లేస్ కుక్క పరిగెట్టుకు వచ్చిందట. ఆ కుక్క నోట్లో నో మానవ హస్తం వుందట. శరీరం గగుర్పొడిచే యీ దృశ్యం పోలీసులూ చూసి, ఆ కుక్కను వెంబడించి, చుట్టుపక్కలవెతికితే బ్రిడ్జి క్రింద నీళ్ళల్లో చేతులూ, తలా లేని నో స్త్రీ శవం భయంకరంగా పడి వుందట. శవానికి కొంచెం దూరంలో నో ఐదేళ్ళ పసిపిల్ల శవం కూడా వుందట. స్త్రీ శరీరం నుంచి చేతులూ, కాళ్ళూ, తల వేరుచేసిన పద్ధతిని బట్టి చూస్తే మానవ శరీరశాస్త్రం బాగా తెలిసినవారె యీ పని చేసివుండి తీరాలి అనిపిస్తోందట. ఇంత ఘోర భయంకరదారుణం చేసిన వారింకా పట్టుబడలేదు.

* * *

తల్లి గర్భంలోని శిశువు ఒక్కొక్కసారి నిద్రపోతుంటుందని, యీ నిద్రలోంచి మేలుకోనకపోవడంవల్ల ఆ తల్లులకు నెలలు నిండినా ప్రసవం రాదని, దనివల్లనే తొమ్మిది నెలల్లో కావల్సిన కాన్పు రాకపోడం జరుగుతోందని గైనకాలజీ (పిలకడం) వైటెనా) డాక్టరు విల్ఫ్రిడ్ మెల్ఫ్ అనే ఆయన అన్నారట. ఒకామెకు 10 వారాలకు కూడా పురుడు రాకపోయినందువల్ల గర్భస్థ శిశువు బ్రతికుందో, చనిపోయిందో కూడా తెలియని పరిస్థితిలో అల్ట్రాసోనిక్ డిటెక్టరు ద్వారా గర్భంలో నిద్రపోతున్న శిశువును మేల్కొలపడం జరిగిందని కూడా ఆయన అన్నారట.

* * *

జేబు దొంగగా పట్టుపడ్డ జవ్వని

శ్రీపేమ్‌కుమారి అనే 20 ఏళ్ళ జవ్వని ఢిల్లీ అరిజనల్ షెడ్యూ బస్‌స్టాపువద్ద "అబడీ, తన కన్నులతో అక్కడివారిని బోల్తాకొట్టించి, ఒకాయన జేబు ఖాళీ చేస్తూ పట్టుబడిందట ఢిల్లీ నగరంలో జేబు దొంగల్లో అందమైన ఆడపిల్లలు కూడా వున్నారట—ఫోర్ట్ ట్రస్టీ గర్ల్స్ యూ పి

ఏనుగు తొండం శిశువు

జార్ఖండ్‌లో మరండ్ జిల్లాకు చెందిన రాంక్వాలి అనే గ్రామంలో ఒకామెకు ఏనుగుతొండం వంటి తొండంతో పిల్లాడు పుట్టాడట చూడ్డానికి మహమ్మార్తిలా వినాయకుడిలా వున్న యీ




పిల్లాడి ముక్కు తొండంలా 12 సెంటీమీటర్ల పొడవుందట సాక్షాత్తూ వినాయకుడే పుట్టాడని ఆ ప్రజలు భక్తితో వచ్చి, పూజా తీసుకుతోతుండాలుగా ఎచ్చేశారట ఈ పిల్లాడు ఆరు రోజుల్లో మరణించాడట "భూలోకలో మా భగవంతుడు విరక్తితో వెళ్ళిపోయాడు" అని ఆ బాలుని చావుని హోమతగురువు వ్యాఖ్యానించాడట

* * *

హైదరాబాదు కృష్ణదేవరాయ భాషానిలయంలో మాట్లాడ వచ్చిన మొరార్జీదేశాయికి నల్లజెండాలు చూపించి, 'సోషలిజం బద్ధ శత్రువా! పో వెను దిరుగు'' అని ఎలుగెత్తి కేకలేసి, అంతతో ఆగక, పొనల్లజెండాను ఆయన మెడచుట్టూ కట్టి, నెత్తిమీదున్న కాంగ్రెసు టోపీని ఎగరకొట్టారట ఈ బృందంలో స్త్రీలు కూడా వున్నారట మొరార్జీ ముకుళితహస్తుడై "నాయనలారా, కొంతలో నన్ను వదలండి" అన్నారట

* * *



కార్లో ఎక్కించుకుని డబ్బు గుంజి, క్రిందికి తోసిన ఘనులు!

19 ఏళ్ళ కన్వార్‌పాల్‌సింగ్ అనే టైర్ల వ్యాపారి ఢిల్లీలో 13వ తేదీ రాత్రి రాజేశ్వరి గార్డెన్ బస్‌స్టాపులో బస్సుదిగి, యింటికి వెళ్ళుతుండగా అతన్ని ఓ కారు నిలిపిందట. కారులో వాళ్ళు గమ్మున దిగి వచ్చి "అరెరే, ఆసుపత్రికి పదండి" అతని అతన్ని పాయింటెట్టి కార్లో ఎక్కించారట. కారు కొంత దూరం వెళ్ళాక కత్తి చూపించి, "జేబులో డబ్బు తియ్" అని అతనివద్దనున్న 4300 రూపాయలూ పుచ్చుకొని, అతన్ని కార్లోంచి క్రిందికితోసేసి, అంతర్థానమై పోయారట.

నత్తతో పోటీ పడి ఓడిపోయిన ఉత్తరం!

మా పెద్ద తమ్ముడు చనిపోయినందుకు చాలా విచారిస్తున్నాను. మనమ్మే ధైర్యపరుచుకోవాలి ఏం చేస్తాం'' అని ఋషికేశంలో వుండే ఒకామె అలహాబాదులో వుండే ఆమెకు ఒక సోదార్పు వుత్తరం రాసిందట. అయితే ఆ వుత్తరానికి బద్ధకం ఎక్కువై, నత్తతో పోటీచేసి, ఓడిపోయి, ఆరేళ్ళ ఎనిమిది నెలలు ప్రయాణంచేసి మొన్న అలహాబాదు వెళ్ళి ఆ ఎడ్రసుదారు తలుపు తట్టిందట. అయితే కొన్నాళ్ళ క్రితమే ఆ ఎడ్రసుదారు కూడా చనిపోయిందట— సో వాట్.... వుత్తరం చేరిందా లేదా!

బలవంతంగా వేసక్టమీ!

"ఆ వూరి జమిందారు చెప్పినట్టు తాము జీతగాళ్ళుగా ఆయన క్రింద పని చేయలేదని, జమిందారు వారి మీద యీ అఘాయిత్యానికి పూనుకున్నారు అని సీతాపూర్ జిల్లాలోని కువదారి అనే గ్రామంలో హరిజనులు విన్నవించుకున్నారట. కుటుంబ నియంత్రణ డాక్టర్లు పోయిందరూ, ఒక పోలీసు వ్యక్తి వచ్చి హరిజనుల నందర్నీ మాజీ జమిందారుగారింటి ముందుకు లాక్కెళ్ళి బలవంతాన వేసెక్టమీ (కుటుంబ నియంత్రణ ఆపరేషను) చేశారట. కొంతమంది తప్పించుకుని సీతాపూర్ పారిపోయి అక్కడ మేజిస్ట్రేటుకు విన్నవించుకున్నారట ఈ దుర్మార్గం జమిందారుగారు స్వయానా దగ్గరుండి చేయిస్తున్నారని వారన్నారట.



ఇటీవల ఆంధ్ర లలిత కళాసమితి (ద. మ. రైల్వే) వారు జరిపిన నాటకపోటీ సందర్భంలో తీసిన ఫోటో: శ్రీ దివాకర్ల వెంకటావధాని మాట్లాడుతున్నారు. కూర్చున్నవారిలో ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారిని చూడవచ్చు.



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది కాని, కొన్నాళ్లకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కలిగింది. శ్రీకాంత్ తనని ప్రేమించాడని మాధవికి తెలుసు. కాని, అనురాధ మనసు తెలిసిన మాధవి తనమీద ఆశలు పెట్టుకోవద్దని శ్రీకాంత్‌కి చెప్పేస్తుంది శ్రీకాంత్‌కీ అనురాధకీ దగ్గరుండి పెళ్లి చేయించేస్తుంది మాధవి. ఆమె పిల్లలతో ఎక్స్‌కర్షన్‌కి వెళ్లినప్పుడు రాజశేఖరం కనిపిస్తాడు. అతనికి టి. బి. అని విని చాలా బాధపడుతుంది. శ్రీకాంత్ అక్కడికి వచ్చినప్పుడు మాధవి తన నిర్ణయం తెలియపరుస్తుంది రాజశేఖరం పరిస్థితి తెలిసి వుండి కూడా అతన్నే పెళ్లి చేసుకోడానికి నిర్ణయించుకుంటుంది మాధవి. సారథికి జబ్బు చేసిందని విన్న మాధవి హుటాహుటీగా అక్కడికి వెళ్తుంది,

17

సారథి హృదయాన అగ్నిగుండం రగులుతోంది. తన బ్రతుకు తనకే అసహ్యం కలిగిస్తోంది. పసివాణ్ణి చూడగానే మనస్సు తరుక్కుపోతోంది. రోజు రోజుకీ కృశించి పోతోంది అనురాగపూర్ణ యువకుని దేహం.

అది గమనించి మాధవి ధైర్యం చెప్పిందా రోజున.

'మనోబలాన్ని పోగొట్టుకో గూడదన్నాయ్! జీవితంలో వున్నత శిఖరాన్ని చేరడానికి మొదటిమెట్టు మనో బలమే.'

అతడేమీ మాట్లాడలేదు విచార రేఖలు పరుగెత్తుతూన్న కనులెత్తి చెల్లెలివంక చూసి నిట్టూర్చాడు.

సాయంత్రం కొడుకుని చూసి కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆ పసివాణ్ణి కూడా ఎత్తుకోలేనంత నీరసం ఆవహించిందతణ్ణి. అరుణతో ఒక్క అక్షరం కూడా మాట్లాడలేకపోతున్నాడు. ఆమెను చూడగానే మనస్సున ద్వేషం, కక్షా పెరిగిపోతున్నాయి. తన స్థితికామే కారణమనిపించుతోంది.

మాధవి ఎలా అరుణను క్షమించగలిగింది అని ఆశ్చర్యపోయాడతడు. చెల్లెల్ని పిలిచి అన్నాడు —

'ఉద్యోగంలో జాయినవుతావా మళ్లీ?' ఉద్యోగానికి రాజీనామా యిచ్చిన సంగతి లోగడే చెప్పిందామె.

'జాయినవుతాను. కానీ యిక్కడ వదినకూ, నీకూ అండగా వుండేదెవరు.

'వదినని వాళ్ల పుట్టింటికి వెళ్లమను. వాడికోసం నెల నెలా నీకు తోచినంత పంపు' అతనికంఠం జీరవోయింది.

'ఈ మాధవి రాక్షసిగాదురా అన్నాయ్! ఇంకా మనిషిగానే బ్రతుకుతోంది. నాకు మువ్వేంలో బాబూ అంతే! మహారాజులా తెచ్చుకుంటాను.' చిన్నగా నవ్వాడు సారథి.

'ఇవన్నీ నీ వూహలు మాధవి! మహారాజా! బాబు? ఎలా అవుతాడు? ఎన్నాళ్లు ఈ బంధాల్ని వదిలించుకోకుండా వుంటావు? ఉన్నా లేని అన్నయ్య నింకా అందరూ పరిహసించాలనా? పెళ్లి గిళ్లీ వద్దనుకుంటున్నావా?'

రాజశేఖరంతో తాను చేసుకున్న నిర్ణయం చెప్పలేదామె.

క్షణమాత్రం నిశ్శబ్దం తాండవమాడిందా అన్నా చెల్లెళ్లమధ్య.

'నేనసలు పెళ్లే చేసికో దలచుకోలేదన్నాయ్!' హృదయాంతరాళాల్లో రక్తం వుడికిపోతోంది. జీవితాన్ని బాధ్యతలతో బంధించివేసింది కఠినంగా కావాలనే. అంత త్యాగం ప్రేమపూర్ణ హృదయాలే చేయగలవు అనుకుంది అరుణ ఆ మాట్లు వినగానే.

సారథి వులిక్కిపడ్డాడు. చెల్లెలివంక చూశాడు ఆశ్చర్యంతో. ఏమీ మాట్లాడలేకపోయాడు. పెదవులు కదిలాయి. కానీ శబ్దం ఎవరికీ విన్పించలేదు.

ఆ రాత్రి అరుణ భోంచేస్తూండగా అన్నది.

'నువ్వేలేకపోతే మా గతి ఏమైవుండేదో మాధవీ? దేవతలా ఆదుకుంటున్నావు. విన్నంతగా నొప్పించినా నన్ను మన్నించుతూన్న నిన్నేమనాలో తెలియకుండా వుంది' ఆమె కనులనిండుగా పశ్చాత్తాపమే.

'నా వాళ్లను నేనెలా వదులుకుంటాను? వదినా?' అన్నది ఏ మాత్రమూ గర్వం తొణకని స్వరంతో.

మనస్సులోనే ధన్యవాదా లర్పించిందా త్యాగమయికి.

రాత్రి పొద్దుపోయేవరకూ వదినా మరదళ్లు మాట్లాడుకుంటూనేవున్నారు.

'మాధవి! వచ్చే జన్మలో నీ కడుపున బుడతాను. బాబును, నన్నూమాత్రం మా వాళ్ల దగ్గరికి వెళ్లమనకు. ఇక్కడే నాలుగిళ్లల్లో పని చేసుకుని బ్రతికించుకుంటాను.' అంటోంది అరుణ.

'వదినా! నువ్వింతగా బెంగపడనవసరం లేదు. నాకు వుద్యోగం వుందిగదా! నెలనెలా డబ్బు పంపించుతాను. అన్నయ్యనూ, బాబునూ జాగ్రత్తగా చూడు.'

అన్నది మాధవి.

ఆ సంభాషణ విన్న సారథి పెద్దగా నిట్టూర్చాడు. ఆ తరువాత అందరూ నిదురపోయారు.

మాధవికి నిదుర తెరలా ఆవరించింది మొదట. కానీ కలలా కరిగిపోయింది వెంటనే దీపం కొండెక్కింది గాలికి. కళ్ళు తెరుచుకున్నా ఏ వస్తువూ స్పష్టంగా కన్పించనంత అంధకారం అలుముకుందా యింట్లో.

మాధవి హృదయాన ఆలోచనలు అల్లుకుపోతున్నాయి —

'రాజశేఖరం బావకు రేపు వ్రాయాలి, మాధవిని క్షమించమని. బావను పెళ్ళాడలేను. ఎలా? అన్నయ్యనేం చేయను! వదిన! మరి బాబు! ఉహూ! నా ఒక్కదాని సుఖంకోసం యిందర్ని కష్టపెట్టలేదు.

అన్నయ్యను వదులుకోలేను. బావకు కోపం వస్తుంది. కానీ ఎలా? పరిస్థితులు ఎదురుతిరిగాయి. నావెనుక యింతమందిని పోషించాల్సి వచ్చినపుడు అత్తయ్య నన్నెలా కోడలిగా చేసుకుంటుంది? అంత విశాల హృదయం ఎవరికీ వుండదు.

బావమనసు నొచ్చుకుంటుంది. ఏమని వ్రాయను? నిన్ను చేసుకోననా? ఎలా వ్రాయగలనామాట! అన్నయ్యకీ సంగతి తెలియచేయగూడదు.

ఉద్యోగానికి అప్లై చేశాను. పది రోజుల్లో జాయినవుతాను. ఆ బాధ్యతల్లో బావను మరచిపోవాలి? ఛా! ఛీ! బావనెందుకు మరిచిపోవాలి? ఎవరినో ఒకరిని పెళ్ళాడతాడు బావ...' ఆ పైన ఆలోచించలేకపోయిందా అనురాగమయి. తాను జీవన సర్వస్వమని భావించిన వ్యక్తి జీవితాన మరొకరు అడుగుపెడతారు అన్న వూహే చీల్చివేస్తోందామె హృదయాన్ని.

అంతలో ఏదో చప్పుడయ్యింది. గ్లాసు దొర్లిన శబ్దం అది ఎలుకలేమో అనుకుంది. కళ్ళు పెద్దవి చేసుకుని మరీ చూపింది. ఆ అంధకారంలో ఏమీ కన్పించడంలేదు.. కర్రచప్పుడయ్యింది మళ్ళీ. లేచి తలగడ క్రిందనున్న అగ్గిపెట్టె తీసికొని దీపం వెలిగించింది. నిర్ఘాంత పోయింది. అన్న మంచంవంక



చూడగానే. సారధి లేచి కూర్చున్నాడు చేతిలో చిన్న సీసావుంది.

'అన్నాయ్ ! ఏమిటది ?' చేతిలోని సీసాను తీసికొని విసిరివేసింది. స్లీపింగ్ టాబ్లెట్స్ అవి. పది వున్నాయి. అన్నింటినీ మింగాలనే లేచి కూర్చున్నాడతడు.

'నాకు బ్రతకాలనిలేదు ! మాధవీ !' నిరాశ అంగున మ్రోగిందాతని కంఠాన.

'అందుకని ఆత్మహత్య చేసుకుంటావా అన్నాయ్ ? ఎందుకురా ? నీకింత నిరాశ? ఈ చెల్లెలు బ్రతికివున్నవాళ్ళ అన్నను కంటికి రెప్పలా చూసుకుంటుందని మరిచి పోకు.'

'ఆమాట మరిచిపోలేను. అందుకే యింతబాధ' నుదురు రాసుకున్నాడతడు బాధగా.

'నాకోసం ... నీ జీవితాన్నే త్యాగం జేస్తున్నావ్ ! పెళ్ళి వద్దంటున్నావు ! సుఖం వద్దంటున్నావు. ఆ భావనే నన్ను దహించివేస్తోంది మాధవీ ! భరించలేనిక. నన్నెలాగైనా చనిపోనివ్వు !'

'అన్నాయ్ ! నీమాట నెపుడూ కాదన లేదు. ఈ మాధవిని అంత పరాయి మనిషిగా చూడగలవని కలలో గూడా అనుకోలేదెన్నాడూ. సరే! ఇదిగో! మాత్రల సీసా. నాక్కూడా నాలుగైదు టాబ్లెట్స్ యివ్వు ! నీతోపాటే నేనూ వస్తాను. అన్నను వదిలివుండలేదీ మాధవి.' అంటూ నిద్రమాత్రలసీసా అతనిచేతిలో వుంచింది. నిర్విణ్ణుడయ్యాడతడు. నోరు మెదప లేక పోయాడు. మాధవివంకే చూస్తూండిపోయాడు. అంత లోతుగా మాట్లాడుతుందని అతడూహించనేలేదు. ఆమధురానురాగమయి త్యాగానికి కన్నులనిండుగా అశ్రుబిందువులు నిండుకొన్నాయి. ఏమిచ్చి ఆ చెల్లెలి ఋణాన్ని తీర్చుకోవాలో తెలియకుండా పోయిందతనికి.

నెమ్మదిగా ఆ సీసా తీసికొని కిటికీలో వుంచాడు వహనంగా. అరుణకు మెలకువే రాలేదు.

'అన్నాయ్ ! మళ్ళీ యిలాంటి అఘాయిత్యం చేయగూడదెపుడూ. నా సుఖాన్ని గురించి నిజంగా ఆలోచించేవాడివైతే నన్నిలా బాధపెట్టలేవు. ఈ మాధవి నాలుగునాళ్ళు బ్రతకాలనుకుంటే మళ్ళీ యిలాంటిపనికి పూనుకోవు.'

అతడా దేవతముందు నోరు మెదపలేక పోయా డెంతసేపటికీ.

'నాకు తెలుసురా అన్నాయ్ ! నీ బాధ ! రంపపుకోత ననుభవించు తున్నావు. నా గురించి బాధపడవద్దు. నాకా వైవాహిక జీవితంమీద అంతమనను లేదెపుడూ. అన్నగా నిన్ను పొందడమే నాకో వరం. నీ అనురాగంకన్నా నాకేదీ వద్దు' అన్నదామె తిరిగి.

'ఎంతటి మూర్ఖుడ్నైనా వమ్మలేదు మాధవీ ! ఏ కన్యఅయినా వివాహాన్ని గురించి కలలుగనకుండా వుంటుందా ? ఈ అన్నయ్యకోసం నిన్ను బలిచేసుకుంటున్నావు. ప్చ్ !...కానివ్వు ఏమీ చేయలేను గదా...భగవంతుడే యిలా తీర్పుచెప్పా డేమిటనే నా బాధ !...' అశాంతితో నలిగిపోతోం దతని హృదయం.

ఉదయాన ఆ సంగతి అరుణకు తెలియనీయలేదా అన్నా చెల్లెళ్ళు.

కాని ఎర్రబారిన సారధినేత్రాలు ఏదో జరగరానిదే జరిగిందని చెబుతోన్నాయి. మాధవి మాత్రం నిర్వికారంగానే వుంది ఎప్పటిలా.

ఆరోజునే రాజశేఖరానికి జాబు వ్రాసింది 'తననిక మరిచిపొమ్మని, క్షమించమనీ. పరిస్థితుల్ని జయించడం సాధ్యంగావడం లేదు. అందుకే నా టతో రాజీ పడుతున్నాను,' అంటూ.

* * *

తిరిగి హైదరాబాదు వెళ్ళడానికి ప్రయత్నాలు చేసుకోవడం ప్రారంభించింది. సాధ్యమైనంత త్వరలో వెళ్ళిపోవాలని ఆతురత పడుతోంది. అందుకు కారణం రాజశేఖరం వచ్చి ఏదో అవాంతరాన్ని సృష్టించుతాడేమో నన్నదే.

మేనల్లుణ్ణి ఎత్తుకుని వాకిట్లో నిలబడివుందా సాయంత్రం. గేటుతీసిన చప్పుడైంది. తలెత్తి చూచిందామె. ఆశ్చర్యమూ, ఆనందమూ ఆవరించాయి. ఏదో నిర్వచింపరాని భావం నిలువెల్లా జరజరరా ప్రాకిపోయింది.

'రా ! బావా ! అలా నిలబడిపోయావేమిటి?' అన్నది ఎదురుగా వెళ్ళి.


'ఇంకా యీ రాజశేఖరం గుర్తున్నాడో లేదోనని చూస్తున్నాను.'

'మాధవి అంత తొందరగా మరిచిపోతుందా మనుష్యుల్ని?'

'ఏమో ! ఎవరు చెప్పగలరు? ఇచ్చిన మాటనే మరిచిపోయేవాళ్ళు మనుషుల్ని మాత్రం ఎందుకు మరిచిపోరు?'


'సరే ! యుద్ధం తర్వాత చేయవచ్చు. ముందు భోజనంచేయి, ఎప్పుడు బయలుదేరావో? ఏమిటో? బడలిగా వున్నట్టుంది. అత్తయ్య కులాసాయేనా !' అంటూ లోపలికి వెళ్ళబోయింది.

'ఆగు మాధవీ ! నాకా మర్యాదలన్నీ అనవసరం. ముందు............' అతని మాట పూర్తిగాక మునుపే అన్నదామె—



మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...

బ్రూ
మీకు కావల్సింది అదే



చిక్కని, స్ట్రాంగ్
కాఫీ చికరి బ్లెండ్
క్షణంలో తయారౌతుంది!
సేద దీర్చి, ఉల్లాసాన్నిచ్చుటలో
దాన్ని మించినది లేదు.

బ్రూక్ బాండ్
బ్రూ ఇన్‌స్టెంట్
కాఫీ చికరి బ్లెండ్

'బావా! నీకు ఓపిక వున్నంతసేపు పోట్లాడువుగాని. నాక్కూడా ఆకలిగా వుంది. ముందు భోంచేసి ఆ తర్వాత దండెత్తు. ష్! మాట్లాడకు. అన్నయ్యకీ సంగతి తెలియదు.' అంటూ అతనేదో మాట్లాడబోతూండగా చేత్తో నోటిని మూసివేసింది.

రాజశేఖరం మౌనం వహించక తప్ప లేదిక. అరుణ, యోగక్షేమా లడిగింది. సారథిని చూడగానే (మ్రాన్పడి పోయాడు రాజశేఖరం. అతడు దుఃఖంతో నోరు మెదపలేక పోయాడు. కళ్లల్లో నీళ్లు తిరుగుతూండగా రాజశేఖరంవంక చూసి పెదవులు కొరుక్కున్నాడు.

పెరట్లో కూర్చున్నా రిద్దరూ.

మాధవి మౌనంగా వుండిపోయింది ఎంతో సేపటివరకు. వెన్నెల వెలుగులో లోకాన వింత వింత అందాలు నొలికించు తోంది ప్రకృతి.

'చూశావుగా బావా? ఈ పరిస్థితుల్లో అన్నయ్యను వదులుకోలేను' అన్నది మాధవి.

రాజశేఖరం ఆమె కళ్లల్లోకి చూశాడు. క్షణంమాత్రం ఆగి అన్నాడు.

'మరి నన్ను త్యజించగలవా?'

'అది అసంభవం.'

'మరి మరిచి పొమ్మన్నావు. నాకేమీ కానన్నావు.'

'నిజమే! నీకేమీగానిక. నీ జీవితంలోకి మరో అదృష్టవంతురాలు వస్తుంది.

మనుషులలా ...

అప్పుడీ మాధవి ఏమౌతుంది?'

ఆశ్చర్యం పరువులెత్తుతోందాతని కన్నులలో.

'మరి...............'

'నీ సందేహం నాకు తెలుసు బావా! ఈ మాధవి మాటలతో మంత్రించి వేస్తోందనుకుంటున్నావు. అదేమీ కాదు. నిన్ను మరిచిపోలేదీ మాధవి. నీ రూపం ఈ హృదయాన ఎప్పుడూ దీపంలా వెలుగుతూనే వుంటుంది. నీ స్మృతుల తోనే జీవితాన్ని గడుపుతాను.' అనురాగం ఏరులై ప్రవహించుతోందామె కంఠాన.

'అవునవును. బావుంది నీ నిర్ణయం. నేనంటూ ఓమనిషిగా బ్రతికివున్నపుడు అలాగే స్మృతులతో జీవించుదువుగాని! చూడు మాధవీ! నిర్ణయాలు నిశ్చయాలూ, అందరూ చేసుకోగలరు. కానీ వాటివలన సర్వనాశనం జరుగుతుంది కొందరికి.

ఓ మనిషిగా నిలబెట్టావు. నీకు నేనున్నానన్నావు. నీ సర్వస్వమూ నాదే నన్నావు. మరిప్పుడిదేమిటి?! ఏమీ కానంటావు? నన్నలా ఆ వ్యాధితో కుళ్లి చావనీయ గూడదనుకున్నావా? ఒక్కసారే చస్తే బావుండ దనుకున్నావా?'

'బావా!...' ఆమె కన్నులనిండుగా అశ్రుబిందువులే!

'మాట్లాడకు. ఇక నీమాట విన దలచుకోలేదీ రాజశేఖరం. నీకు మనుషుల్ని చిత్రవధ చేయడం బాగా చేతనవును మాధవీ! మనస్సున మమతల్ని రేపావు. కళ్లల్లో కాపురముంటానన్నావు. కాదు పొమ్మంటున్నా విపుడు. ఎంత గుండెధైర్యం గల మనిషివో చూడు!

ఈ రాజశేఖరం ఆఖరిక్షణాలు యింత నికృష్టంగా వుంటాయని ఎవరూ వూహించివుండరు. నామీద నీకెందు కింతకక్ష? నేనేం చేశాను? నన్నెందుకు చావనీయలేదు?

మళ్లీ నన్ను త్రాగుబోతుగా చూడా లని పరదాపడ్డావా? అయితే చూడు. చూసినవ్వుకో; అమ్మ 'బాబా! రాజా!' అని ఏడుస్తూంటే నిషాతో తూలిపోయే ఈ కొడుకుని చూసి పరిహాసం చేయి. నలుగురిలోనూ నవ్వులపాలుగా నిప్ప న్నా బ్రతుకును మళ్లీ!'

ఆమె చెక్కిళ్లమీద అన్నీ కన్నీటి బిందువులే.

రాజశేఖరం ఆవేగంతో వూగి పోతున్నాడు.

'నా పరిస్థితుల్ని కూడా ఒక్కసారి ఆలోచించు బావా!'

'నే నాలోచించను. నాకెందు కంత ఖర్మ?'

'నిబాధే నాదీ బావా! ఒక్క క్షణం శాంతి వహించు—అన్నయ్య యిక ఏమీ చేయలేడు. సంసారం పూర్తిగా చితికి పోయింది. వదినను, బాబుని ఆదుకునే వాళ్లు లేరు. ఒక్క నా వుద్యోగమే ఆధారం అందరికీ. ఈ స్థితిలో వీళ్లం దర్నీ వదిలి నే నెలా పెళ్లాడను? ఎలా బాధ్యతల్ని చూస్తూనే నా కెందుకని విదిలించుకో గలను?'


'అయితే వాళ్లనుకూడా మద్రాసు తీసుకురా! మనతోనే వుంటారు.' అన్నా డతడు.

'బావా! ఏమంటున్నావో తెలుసా?'

'తెలుసు! అంత మూర్ఖుణ్ణి గాలే దింకా! ఇలాంటి వాళ్లని వందమంది నైనా పోషించగలను. కానీ నిన్ను మాత్రం వదులుకోలేను.'

'అన్నయ్య రాడు. వాడు అభిమానా నికి ఆలయం.'

'అయితే నేనే యిక్కడికి వస్తాను.



అనురాగానికి ఆలయం ఈ రాజశేఖరమని అందరూ అనుకోడానికి.' చిన్నగా నవ్వాడతడు.

ఆశ్చర్యంతో మాట్లాడలేక పోయింది మాధవి కొంతసేపటివరకూ.

'ఇంకా సందేహమేనా?'

'ఎందుకు బావా? అన్ని వైపుల నుంచీ బంధించావుగా? నీ అనురాగ బంధంతో. ఇంకెలా తప్పించుకుంటాను?'

'అమ్మయ్య ఒప్పుకున్నావు గదా యిప్పటికైనా! ఇక సారధిగారికి వచ్చి చెప్పాలి.' అన్నాడతడు తృప్తిగా నిశ్వసించుతూ.

'మళ్ళీ కాదనవుగదా సారధిముందు?' ఆమె భుజాలపైన చేతులుంచి కన్నుల్లో కన్నులుంచి అడిగాడతడు.

'అన్నా ఒప్పుకోవుగా? అయినా అదృష్టాన్ని కాదంటారా ఎవరైనా?' మృదుమధురంగా నినదించిం దామె స్వరం!

ఆ వుదయాన్నే సారధి అంగీకారాన్ని కూడా అందుకున్నాడు రాజశేఖరం.

వివాహం ఆ పల్లెలోనే జరిగింది వైభవంగా. రాజ్యలక్ష్మమ్మగారు సారధితో అన్నారు—

'నాయనా! సారధీ! నాకు రాజ ఎలాంటివాడో నువ్వూ అంతే ననుకుంటున్నాను. ఈ ముసలితల్లి కళ్ళముందరే మసలుతూంటె ఎంతో ఆనందంగా వుంటుంది. మీరుకూడా మద్రాసురండి బాబూ! ఈ అత్తయ్య కోరికను కాదనకు. మాధవి మనస్సు నొచ్చుకుంటుంది.'

'ఎలా కాదంటాడమ్మా! సామానంతా ముందే పంపించి వేశాను. మనం మనుషులమే గాదు. అనురాగం అన్న జైలులో బంధితులంకూడా. ఏం బావా?' నవ్వుతూ ప్రశ్నించాడు రాజశేఖరం.

'నిజమే బావా! మనం మమతల్ని జయించి దూరంగా వుండలేం. మనస్సున్నట్లు మనం మనుషులం. మన చుట్టూరా ఎప్పటికీ తెగిపోని బంధాలున్నాయి. అవే మమతలు.' అన్నాడు సారధి గంభీరంగా.


ఆ మరునాడే మమతానుబంధాలతో నిండిన ఆ మృదు హృదయాల్ని మద్రాసు చేర్చిందో కారు.

సామానంతా సర్దుతూండగా అన్నాడు రాజశేఖరం మాధవితో—

'నువ్వు దేవతవు మాధవీ!'

'నీకన్నా గొప్పదేవతను కాదులే బావా! నేనూ మనిషినే—నాకూ మనసువుంది. దాని నిండుగా మమతవుంది. అందుకే నిన్నందుకో గలిగాను' అన్నది నవ్వుతూ.

(అయిపోయింది) ●





ఏజెంట్లు కావలెను
(రు. 1000/- సంపాదించండి)



జీతం పరియు కమీషన్ మీద స్టాండర్డ్ ఆఫ్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు మరియు ఇండియన్ ఆర్ట్సు చీరలకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను ఉచిత షరతులకు మరియు కేటలాగుకై నేడే వ్రాయండి.

BHARAT AGENCIES, (59)
Kolhapur, Delhi—7.

కావలెను

నెల రు 650 జీతము లేక చక్కని కమీషన్ పద్ధతిమీద జపాన్ ఆర్టు చీరెలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, ప్లైన్ వగైరాలకు ఆర్డరు పొందుటకు సేల్సుమెన్ కావలెను. శాంపిల్సుకు వెంటనే వ్రాయ గోరడమైనది.

ARVIND AGENCIES (5)
Post Box 1408 Delhi-6.

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1 తెల్సుకోదగినవి.-మీ జీవిత సుఖసంతోషాలకు మీరు తెలుసుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు రూ 5-00
2. అద్భుత హాస్యకథలు - మీరు స్వభావానికి ఇతరులను బాగా నవ్వించటానికి కొన్ని వందల నవ్వించే కథలు రూ.3 50.
3 చేతిపనులు - చిన్నపరిశ్రమలకు సర్కారీ సంపాదనకు ఎన్నో రకాల సరుకులు, సులభంగా చేసుకోవే విధానాలు రూ.3-50
4. మంత్రశక్తి - మీ కోర్కెలు నెరవేర్చుకోవటానికి వివిధ మంత్రాలు తాంత్రిక అద్భుత రహస్యాలు సాధనమార్గాలు రూ 3 50.
5 జీవిత రహస్యాలు - మీ దాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవటానికి అనేక దివ్య కామసూత్రాలు రూ.3-50
6 యువతి - స్త్రీలను గురించి యువతీయువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు రూ.3-50
7 సంతానము - కామసుఖాలు అనుభవించుచు కూడ అవసరం లేనప్పుడు గర్భం రాకుండా అతి సులభ మార్గాలు రూ 3-50.
శ్రీటి ర్ణాచన ఎ యస్ మూర్తి యం.ఎ పోస్టు ఖర్చులు లేకుండా దేశ సేవ ప్రచురణలు, ఏలూరు.2., ఆంధ్రకు త్రాస్తే మీకు కావలసినవి వి. పి. పోష్టుద్వారా పంపబడును.

వారఫలం

6-3-1970 శుక్రవారం మొదలు 12-3-1970 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం ఆఖరులో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృషభం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది దైవకార్యాలు నెరవేరుతాయి

మిధునం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కర్కాటకం: సహాయం చేస్తామన్న వారు సమయానికి తప్పుకోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో అనుకూల వార్తలను వింటారు మిత్రులకు సహాయం చేస్తారు అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు— అధిక వ్యయం జరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

సింహం ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి వారం మధ్యలో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో తిరిగి అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. అనుకూలమైన వార్తలను వింటారు.

కన్య వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారిలో మాటపట్టింపులు తగవు. భాగస్వాములతో కలిపిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.

స్త్రీలకు— [illegible] టాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

తుల: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

వృశ్చికం: కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు వ్యాపారంలో అనుకూలవార్తలను వింటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది.

స్త్రీలకు.— ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మకరం: అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కుంభం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం: అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు.— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

—మహేష్



APE-AIYARS.A. 192A TEL



చివరి అంచున

యామిని

భానుమూర్తి చిన్నగా కళ్ళు తెరచేడు. కళ్ళు భగ్గున మండేయి కారం చల్లినట్లుగా. వెంటనే తిరిగి కళ్ళు మూసుకున్నాడు.

కేర్ కేర్ మని చెవుల్లోంచి మెదడులోకి మేకులు దిగుతూన్నట్లు భరించలేని శబ్దం. కళ్ళు విప్పకుండానే కళ్ళ చుట్టూ కండరాలు బిగించి సన్నగా చూసేడు. పదినిముషాల క్రితం వరకు మెదడును ముసిరిన ఆలోచనల వేడి గదంతా కమ్ముకున్నట్లుంది. జీరోవాట్ బల్బులోంచి ఎర్రని కాంతి. మండుతూన్న కళ్ళకీ చూడలేని కాంతి, వినలేని చెవులకీ భరించలేని శబ్దం తలపగిలి ముక్కలు ముక్కలుగా చెదిరిపోతుందేమో అనిపిస్తూంది. పట్టలేని కోపంతో పిచ్చిగా అరుద్దామనిపించింది. చప్పుడు చేస్తే నోట్లోంచి గాలిమాత్రమే బయటికొచ్చింది. దానికే ఎవరో పీక నులిమినట్లుగా అంగుడులో నొప్పి పుడుతూంది. వెలువడని ఆవేశం నరాల్లోంచి గుండెలోకి దూరినట్లుంది. గుండెలో పోటు వస్తూంది. గుండెలో పోటు వచ్చేసరికి ఎక్కడలేని భయం పుట్టుకొస్తూంది. ఇంటికప్పు కూలి మీద పడుతూన్నట్లుగా గదంతా నీళ్లతో నిండిపోతూన్నట్లుగా భయం. చావంటే భయం. బతికి ప్రయోజనం లేదని తెలిసికూడా చావంటే భయం. భయంతోపాటు గుండెపోటుకూడా ఎక్కువవుతూంది. దాన్ని మరచిపోవడానికి భానుమూర్తి ఎర్రని కళ్ళుతెరచి ఎర్రని కాంతిలోకి చూసేడు.

ఎదురుగా గోడమీద నిలువాటి నీడకు రెక్కలు కదులుతున్నాయి. నీడకూ దీపానికీ మధ్య వ్రేలాడుతూన్న బట్ట ఉయ్యాలలో పిల్లవాడు గుక్కపెట్టి ఏడుస్తూ వడివడిగా కాళ్లూ చేతులూ కొట్టుకుంటున్నాడు బిగపట్టిన మెడను మెల్లగా త్రిప్పి చిన్నగా వెదురు తడికెవైపు చూసేడు భానుమూర్తి.

చీకటిలో ఈగ ఒకటి భానుమూర్తి ముక్కుమీద వాలింది. ఎన్నిసార్లు తోలినా మళ్ళీ అక్కడికేవచ్చి వాలుతూంది. ఛ! అన్నీ ఒక్కసారే సమయం చూసుకొని సాధిస్తున్నాయి.

'శాంతా!'

అమ్మయ్య! మురళి కంఠం. జవాబు లేదు

'శాంతా!'

'ఊఁ!...'

'ఓ సారి లే! లేచి చూడు! బాబు ఏడుస్తున్నాడు!'

'ఊఁ!...'

'లే మరి! మళ్ళీ మా నాన్నకి మెలకువ వస్తే నిద్రపట్టదు!'

శాంత లేచి వచ్చింది. కళ్ళు నులుపుకుంటూ 'ఉష్! బబ్బోమ్మా!'-అంటూ ఉయ్యాల ఊపింది.

భానుమూర్తి ముఖంమీద చల్లటి బొట్లు పడ్డాయి. భానుమూర్తి ఉలిక్కిపడ్డాడు. గుండె దడదడ లాడింది. గుండె దడ రావడమే హఠాత్తుగా వస్తుంది. కాని తగ్గడం హఠాత్తుగా జరగదు.

పిల్లవాడు ఏడుపు ఆపలేదు. శాంత ఉయ్యాల వాపింది. క్రింద చేయి వేసి చూసింది. వెంటనే వాణ్ణి ఉయ్యాల లోంచి తీసి ఉయ్యాలలో బట్టలు మార్చి మళ్ళీ పడుకోబెట్టింది.

ఆవులిస్తూ ఉయ్యాల చేత్తో పట్టుకొని ఊపడం మొదలుపెట్టింది. అలసిన భానుమూర్తి మనస్సుకు కొంచెం ఉపశమనం కలుగుతూన్నట్లనిపించింది.

శాంత పాత గుడ్డతీసి ఉయ్యాలక్రింద నేలమీదవేసి ఊగుతూన్న ఉయ్యాల వచ్చినప్పుడు తప్పుకుంటూ కాలితో రాస్తూంది.

'ఓ సారి మురళి తేచివస్తే బాగుండును!' అనుకున్నాడు భానుమూర్తి. అనుకున్న కొలదీ మరీ ఎక్కువ అవసరం అనిపించింది.

మెల్లగా భానుమూర్తి ఎడమచేయి ఎత్తి శాంతకు సైగ చేసేడు. ఆమె ఇటు చూడటం లేదు మరో రెండుసార్లు వృథా ప్రయత్నం చేసేడు భానుమూర్తి.

'అబ్బ! మూడుసార్లు చేయెత్తేసరికే భుజం నెప్పి పుడుతూంది. శాంత వెళ్ళిపోతూంది. వెళ్ళిపోతూ ఒక్కసారి వెనక్కుతిరిగి...అమ్మయ్య! చూసింది.

'మీ నాన్నగారు పిలుస్తున్నట్లున్నారు వెళ్ళండి!' శాంత మురళితో చెప్తూంది.

'లేచేడా?'

'ఆ!'

మురళి బయటకు వచ్చేడు తండ్రి ముఖంవైపు చూసి అలుపు తీసి బయటకు వెళ్ళి మూకుడుతెచ్చి మంచం దగ్గరకు వచ్చేడు.

మురళి మూకుడు తీసుకొచ్చి నప్పుడల్లా భానుమూర్తికి అదే దృశ్యం గుర్తుకు వస్తుంది.

మురళికి మూడో నెలప్పుడు భానుమూర్తి అత్తగారింటికి వెళ్ళేడు చూడడానికి. వేరేగదిలో మంచంమీద కూర్చొని ఉండగా వదినగారు మురళిని తెచ్చి చేతికిచ్చింది మాటలమధ్య రెండు నిమిషాలు గడచేసరికి మురళి చటుక్కున బట్టలు తడిపేశాడు భానుమూర్తి ఉలిక్కిపడి తడబడటంలో మురళి చెయ్యి జారిపోయాడు. మురళి క్రిందపడిపోయి గుక్క తిప్పుకోలేనంతగా ఏడ్చేడు.

[illegible] స్పష్టమైన సంఘటన గుర్తుండ వలసింది కాదు. కాని గుర్తుండిపోయింది. భానుమూర్తి ఒడిలోంచి క్రిందికిపడ్డ మురళి అతనికోసం తెచ్చిన టిఫిన్ పళ్ళెంమీద పడ్డాడు. రక్తం చూసి కంటికేమయినా అయిందేమోనని భయపడ్డారు కంటికేం కాలేదు. కాని కనుబొమ తెగిపోయింది. ఆనవాలు మిగిలిపోయింది.

మురళి మూకుడు బయటపెట్టి సబ్బుతో చేయి కడుక్కొని లోపలకు వెళ్ళేడు.

భానుమూర్తికి నిద్ర తేలిపోయింది. అంతా నిశ్శబ్దం. ఉయ్యాలకు కట్టిన తాడు మాత్రం కొంచెం గరగరమని చప్పుడు చేస్తూంది. గోడమీద ఉయ్యాల నీడ మెల్లగా కదులుతూంది. ఉయ్యాల పూర్తిగా ఆగిపోయేవరకూ దాని నీడ చూస్తూ శబ్దాన్ని వింటూ పడుక్కున్నాడు భానుమూర్తి.

నీడలోంచి గోడమీదికి తోక తెగిన బల్లి చరచరా పరిగెత్తుకుంటూ వచ్చింది ఉబ్బిన దాని కళ్ళు భయంకరంగా ఉన్నాయి. ఈ బల్లిని గురించి పిల్లిని గురించి భానుమూర్తి గతంలో ఎప్పుడూ ఆలోచించలేదు. కాని ఇప్పుడు ఈ నాలుగు గోడల ప్రపంచంలో రోజూ అవే అతని మనసు నాక్రమిస్తున్నాయి. అసలు ఆ మాటకొస్తే భానుమూర్తికి తానెప్పుడూ మనుష్యులను అర్థం చేసుకోలేకపోయేడేమో ననిపిస్తుంది అప్పుడు ఆ మనుష్యులకంటె ఇప్పుడు ఈ చిన్న చిన్న జీవులే అర్థం చేసుకున్నట్లనిపిస్తుంది.

వెదురు తడికెకు అవసరంకొద్దీ ఎలుకలు తరువాత ఆటల్లో పిల్లలూ చేసిన చిల్లుల్లో ఒక పెద్ద చిల్లులోంచి శాంత ముఖం సగం కనబడుతూంది ఆమె ముఖంమీద మురళిచేయి. అతని చేతివ్రేళ్ళు అతని మనసులోని భావాలను ఆమె చెక్కిళ్ళమీద ముద్రిస్తున్నాయి.

భానుమూర్తి ఆసక్తిగా అటు చూసేడు గడచిన రాత్రి తాను నిద్రపోతున్నాడనుకొని మురళి శాంతతో అన్న మాటలు గుర్తుకొచ్చేయి భానుమూర్తికి.

'మా నాన్న తన నిశ్శబ్దంతో మా అమ్మను ఏమాత్రం సుఖపడనీయ లేదు శాంతా! ఆయన నోరు విప్పి మాట్లాడనక్కరలేదు ఆయనచుట్టూ ఆవరించే ఆ నిశ్శబ్దమే అంత భయంకరం. అడవిగాచిన వెన్నెలలా గడచిన మా అమ్మ జీవితం గుర్తుకొచ్చినప్పుడల్లా నా గుండె నీరయిపోతుంది!'

ఏవేవో ఆలోచనలతో కృంగిపోతూన్న భానుమూర్తి మనస్సులో క్రొత్త విషాదం అలుముకుంది.

'అంత నేరం నామీద మోపడం న్యాయంకాదు మురళీ!' అతని మనస్సు ఆక్రోశించింది.

శాంత చెక్కిళ్ళమీద కదులుతూన్న వ్రేళ్ళల్లోంచి మురళిని చూసేడు.

'నువ్వు పుట్టకముందు కూడా మీ అమ్మా నాన్నల జీవితాలు గడిచేయిరా! ఆమెకు లక్కున చేర్చుకోవాలనీ ఆమె పొందులో సర్వాన్నీ మరచిపోగలననీ నేను కన్న కలలు ఎప్పుడూ చెప్పుకోలేకపోయానురా! ఇప్పటికీ 'ఆమె' అనుకోగానే తుళ్ళిపడుతున్నాను కానీ అంతకంటె ఎక్కువ అనుకోలేకపోతున్నానని నీకు తెలుసా!' నిశ్శబ్దంతో జవాబును దీర్ఘ నిశ్వాసం బయటకు మోసుకొచ్చింది.

ఆ రాత్రి! తన మనసులోని కోరికలు వెల్లువలై ప్రవహిస్తూన్న ఆ రాత్రి! ఒకే ఒక్క మనిషి తప్ప ప్రపంచమంతా అంధకారంగా కనిపించిన ఆ రాత్రి! ఆ రాత్రిని ఇప్పుడు తిరిగిచూస్తే...

భానుమూర్తి కళ్ళముందు ఆ దృశ్యం నిలుస్తూంది సరికొత్తగా.

మనసును మత్తెక్కించే పరిమళాలు వెదజల్లుతూ దీపాలకు కూడా వెలుగునిస్తూ పార్వతి మనసుతో ప్రమేయం లేకుండానే మరుని విల్లులా పెరిగిన ఆమె శరీరం...అందమైన ఆమె పెదవుల వెనుక ఏవో సందేశాలు దాగినట్లు భ్రమ ..రెప రెపలాడే ఆమె కన్నుల్లోంచి బయటకు చూకే ఆమె మనస్సులో లేని భావాలు ..పట్టులాంటి నూనె రాయని జుట్టులో మల్లెచెండులు... పరిపూర్ణమైన యవ్వనంలో ప్రతిబింబిస్తూన్న అనురాగరంజిత కాంతులు...మైమరపించే

ఉద్రేకంలో కోరికలని జ్యోతుల్లా కళ్లల్లో నింపుకున్న తన చూపులు... కొండంత ఆశతో ఆ బంగరు బొమ్మ చుట్టూ చేరిన తన చేతులు...

మబ్బులేని ఆకాశంలోంచి మెరపులేని పిడుగు. చేయి తగలగానే ముడుచుకొని పోయి దూరంగా జరిగిపోయిందా సజీవ శిల్పం.

తీరని కోరికల కుంపటిమీద మరిగే రక్తంతో పొంగే తన హృదయంలో పంచు కత్తిపోటు. నరాలు త్రెంచుకుని ముందుకు దూకుతున్న పశుత్వానికి అడ్డు వస్తూన్న మానవత్వపు టభిమానం ...కోరికల వేగాన్ని కళ్లెంలో బిగించలేక తుళ్లిపడుతూన్న మనస్సు...

ఒకసారి కాదు. రెండుసార్లు కాదు. రాత్రంతా కత్తిపోట్లు హృదయాన్ని చిల్లులు చేశాయి. చలితో గడ గడ వణికిపోయాడు. లేచి కిటికీ తలుపు మూసేడు. చలిగాలి బయటినుంచి వస్తే కదా కిటికీ మూయగానే చలి తగ్గడానికి! అదిగో! తిరస్కరించి దూరంగా జరిగి పడుకొని మొద్దు నిద్రపోతూన్న ఆమె శరీరంలోంచి ఈ చలిగాలులు. అలాగే చేసేదిలేక ఆమెను నిద్రలో స్పృశించి గుండెలో గాయాల్ని పెంచుకున్నాడు. తెల్లవారేసరికి మనసులో చెరిగిన విప్పలు కళ్లల్లోంచి ఎర్రగా కనబడుతున్నాయి.

అన్ని శక్తులూ ఉడిగేక చివరకు చికాకనిపించినప్పుడు చికాకుపడే శక్తి కూడా లేకపోయిన తర్వాత ఒక దాని తర్వాత ఒకటి అర్థమవుతున్నాయి.

ఆమె మాత్రం ఏం చేస్తుంది? ఆమె దృష్టిలో భర్త అత్తగారి తరపున హింసించడానికి వచ్చిన ప్రతినిధి. ఆ భావాన్ని పుట్టింటిలో ఎవరి అనుభవాల ద్వారానో పిండి ఆమెకు ఉగ్గుపాలతో పోసి ఒంట బట్టించేరు. ఆమె మనస్తత్వంలోని ఆ మహావృక్షాన్ని పెకిలించడానికి తన వయసెంత? తన అనుభవ మెంత? శరీరంలోని యువ్వనం మనసునంతా ఒక అపూర్వమైన అనుభవం మీదకు త్రోసుకొస్తూంటే, అది ఆమె మానసిక రూపంలోని లోపమని తెలుసుకొనేంత సూక్ష్మదృష్టి [illegible]

చివరి అంచున

తీరని కోరికలు! తన హక్కు! ఏదో మోసం! ఆమె తనకు లొంగి తీరాలి. అర్థంకాని పోరాటం, తనలోని మనిషిని జయించిన పశువు. ఫలితం! తనకు అద్దంలో మనోహరంగా కనబడే తన రూపంలో ఆమె ఏమి చూసేదో ఏమో... తరువాత తాను కనబడగానే ఫిట్లు!... గాలి, ధూళి వైద్యాలు. తానా ఊరు వెళ్లగానే ఏదోమృగాన్ని చూసినట్లు రోడ్డుకు రెండువైపులా కళ్లను పొడిచే చూపులు.

'పార్వతి మొగుడు!' అంటూ చెవులు చిల్లులు పడేటట్లు గుసగుసలు. వాళ్లింట్లోనో... మర్యాదకోసం పెదవుల మీద చిత్రించుకున్న చిరునవ్వుల వెనుకనుంచి తనను వెక్కిరించే భయం అసహ్యం! గదిలోకి పొమ్మని పార్వతిని బతిమాలడాలు! చిన్నపిల్లలా పెద్ద ఏడుపులు...ఇన్ని సమ్మెటపోట్లు ఒకదాని మీద ఒకటి తగులుతూన్నా స్వాభిమానానికి గంతలుకట్టి వయసులోని ఉద్రేకం తనను ఎన్నిసార్లో ముందుకు నెట్టింది.

ఆరోజు పట్టపగలే చిక్కని చీకటి. నల్లనితెర భూమ్యాకాశాల మధ్య నిలచింది. మొండి అద్దాల గోడలను ముందు నిలబెట్టినట్లు యాభైగజాల దూరంలో వస్తువుకూడా కనబడకుండా కుంభవృష్టి. భానుమూర్తిని ఇంటికి తీసుకెడుతూన్న బస్సు దారి కడ్డంగా కూలిన చెట్టుముందు నిలచిపోయింది. ప్రక్కనుంచి వర్షపునీరు మీద పడుతూంటే కొంచెం లోపలకు జరిగేడు భానుమూర్తి. తలిలో వెచ్చనిస్పర్శ. అతని కాలిమీద మూడు రాళ్ల ముద్దుటుంగరాన్ని ధరించిన మృదువైన చేయి. ప్రక్కనున్న మనిషిని దొంగతనంగా చూసేడు భానుమూర్తి. ఆమె వయస్సులోనున్న స్త్రీ. ఆ పరిస్థితుల్లో ఆమె అందచందాలను ఎంచగలిగే శక్తి లేదు భానుమూర్తికి. ఆ స్పర్శలోనే ఏదో అపూర్వమైన అయస్కాంతశక్తి అతని అనుమతిలేకుండానే అతనిచేయి ఆమెచేతిని చేరింది. కూలిన చెట్టుముందు ఇరుకైన బస్సులో చలిమంటలో ఆరు అమృతపు [illegible], చుట్టూ అనర్తైన పినర్తైన

చీకటి. బస్సు బయలుదేరింది. అబ్బా! దారిపొడుగునా చెట్లు కూలిపోతే ఎంత బాగుండును! పది నిముషాల తర్వాత తన ఊరికి పది మైళ్లముందే అనుకోకుండా బస్సుదిగి పోయాడు. ఆ చీకటిలో ఆమెకు నీడగా నడిచేడు. కొత్త మనిషితో కొత్తచోట సరికొత్త అనుభవం. మనసులో ఎన్నాళ్లనుంచో గూళ్లు కట్టుకున్న భారం, అశాంతి, వర్షం కురిసిన మబ్బుల్లా విడిపోయాయి. శరీరం దూది పింజలా తేలిపోయింది. ఒక్కక్షణం! ఒక్క స్త్రీని గెలిచిన సంతృప్తి!...ఒక అపూర్వ విజయం! ఉడికిపోయిన మనస్సుకు ఉపశమనం. కాని నాలుగురోజులకు కుళ్లు పొడిచినట్లు ఒళ్లు నెప్పులు! జ్వరం! తలపోటు! ఇది ఎవరికీ చెప్పుకోలేని మరొక రకం బాధ! గుట్టుగా డాక్టరు దగ్గరకు పరుగెత్తేడు. డబ్బు తీసుకుని చేతిమీద సూదిపోటు పొడుస్తూ కళ్లజోడు అద్దాల మీదనుంచి దొంగను చూసినట్లు చూసేడు డాక్టరు.

యుద్ధాల తరువాత సంధి జరిగింది. సంధి స్నేహమెలా అవుతుంది! భానుమూర్తి పార్వతి ఒకరికొకరు పూర్తిగా అపరిచితులుగా ఉండగానే ఒకటి...రెండు మూడు...నాలుగు!

భానుమూర్తి చెంపలు చాలావరకూ తెల్లబడ్డాయి. కాని పార్వతి శరీరం కరగి పోలేదు. పార్వతి మనసు పూర్తిగా వికసించింది. విలువుటద్దం ముందు నిలబడి భానుమూర్తి లాంటి హృదయంలేని మనిషితో జీవితాంతం ఊహించుకొని ప్రతిబింబం కన్నీటి పొరల్లో కరగిపోయే వరకు నిలబడేది.

పసిపిల్లవాడికి పాలిస్తూ పైపిల్లకు జడవేస్తూ ప్రక్కనున్న పిల్లవాడి కళ్లల్లోకి ప్రేమగా చూస్తూన్న పార్వతి చూపుల్లోంచి, భానుమూర్తికి ఇల్లంతా తనపట్ల శత్రుత్వం పారుతూన్నట్లు కనిపించేది. తాను బయట ఉన్నంతసేపు పిల్లల ఆటలతో కేకలతో మార్మోగిపోయే ఇల్లు తాను ఇంటికొచ్చేసరికి చీమ చిటుక్కుమంటే వినబడేంత నిశ్శబ్దంగా తయారయ్యేది. తను చేసిన శబ్దాలే తనకు వినబడేవి. పరోక్షంలో పిల్లలమీద కలిగే జాలి ప్రేమా పార్వతి అక్కున వాటిని

చూడండి, మీకే తెలుస్తుంది...

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్ !





ఫలితమును చూడండి. బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కను మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, దువ్వాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

ఖరీదయే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బకెట్‌కి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తుంది.

® టినోపాల్ జె ఆర్ గైగి ఎస్ ఏ బాల్
స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

సుహృద్ గైగి లిమిటెడ్, పో. బా. బాక్సు 11050, బొంబాయి 20 బి ఆర్.

చివరి అంచున

చూడగానే మాయమయ్యేవి. దగ్గరకు తీసుకుంటే ఒక్కక్షణం నిలబడి చల్లగా జారుకునే వాళ్ల విముఖతను పోగొట్టు కోలేక పోయాడు భానుమూర్తి. బహుశా భానుమూర్తి వాళ్లనుకూడా సరిగా అర్థం చేసుకోలేకపోయాడేమో! కాలం ఒకరకంగా తనకూ వాళ్లకూ మధ్య దూరాన్ని పెంచిందేకాని తగ్గించలేదు.

హైస్కూలు చదువుకు పంపిన పెద్ద కొడుకు ఊరిచివర గానుగ ప్రక్క కొత్త కోమటికొట్లో సిగరెట్ త్రాగుతూ కని పించేడు. ఆరోజు భానుమూర్తి వాణ్ణి పులుసులోకి ఎముక లేకుండా బాదేడు. తల్లి రాత్రి కళ్లొత్తుకుంటూ వేణ్ణీళ్ల కాప డం పెట్టింది. భానుమూర్తి చేసిన పని వాడిమీద ఏమీ పనిచెయ్యకపోగా కొంచెం జాగ్రత్తపడడం నేర్చుకున్నాడు. 'చదువూ లేదు! చట్టుబండలూ లేదు! పిచ్చి పిచ్చి వేషాలేస్తే కాళ్లురెండూ విరిచి ఇంట్లో కూర్చోబెడతాను జాగ్రత్త!' వారించేడు భానుమూర్తి. కాని ఏడాది తిరిగేనరికి 'నేను చదువుకోను! నా చదువుకోసం ఏమి ఖర్చుపెట్టినా దండుగ!' అని తన ఎదురుగానే కూర్చొని తల ప్రక్కకు తిప్పి అన్న వాడిమాటలు వినేసరికి భానుమూర్తి గతుక్కుమన్నాడు. తాటిచెట్టు ఎక్కలే నన్నవాడిని ఎక్కిస్తానని పట్టుపట్టడం అర్థమేముంది!

ఏమిటో ఒక్కక్షణంకూడా కాలం ఆగ లేదు. భానుమూర్తికి నిలిచి ఆలోచించు కోడానికి సమయం దొరకలేదు. అతని గుండె చప్పుడుతోపాటు అది నడచి పోతూనే ఉంది.

వెదురు తడికెను ఎలుక కొరుకుతూన్న ట్లుంది కొరకొరమని శబ్దం దానికి చిల్లులు చాలలేదు కామోసు! లేనా పళ్లకి అలవాటు తప్పిపోకుండా ఉండ డానికి వ్యాయామమేమో!

భానుమూర్తి ఎదురు గోడవైపు చూసాడు. గోడక్రింద నల్లని చిన్న నీడలో రెండుమెరుపు చుక్కలు. అహో! మార్జాలమా! నాలుగు రోజులనుండి దర్శనమే లేదు! అవును. ఈ నాలుగు రోజులూ ఎలుకను చూసిన గురు కూడా లేదు.


దాని నల్లని ముఖంలో ఎంత ఏకా గ్రత! అడుగులో అడుగు వేసుకుంటూ తడికె ప్రక్కకు చేరి ముడుచుకొని కూర్చొని 'ఎలుకకు చెప్పకు!' అన్నట్లు భానుమూర్తివైపు చూసి రెండుసార్లు చికిలించింది.

అది జీవితంలో అసాధారణమైన కొత్త అధ్యాయం. పార్వతి పోయిన ఆరునెలల తరువాత ఒకరోజు సాయంత్రం వచ్చింది శేషమ్మ. పార్వతికి దూరపు చుట్టంట! కూడా పధ్నాలుగేళ్ల పిల్ల వాడు. వస్తూనే పెద్దగా ఇంటి కప్పెగిరి పోయేటట్లు ఏడుపు మొదలు పెట్టింది. కళ్లల్లోంచి కడివెడు నీళ్లు! ఆ పిల్ల వాడు రాయిలా కూర్చున్నాడు. ఆమె నెత్తి నోరూ మొత్తుకుంది. పది పదిహేను నిమిషాలు ఏడ్చి సడెన్‌గా మానేసింది. ఏవేవో మాట్లాడింది. పార్వతిని పొగి డింది. భానుమూర్తి ముఖాన్ని చూసి భగవంతుడు కళ్లల్లో నిప్పులు పోసు కున్నాడంది. ఆవిడతో అంతకుముందు పరిచయం లేకపోయినా ఓసారి కళ్లతో చూసేవరకు మనసొప్పలేదంది. ఇరవై రెండేళ్ల మురళిని గడ్డం పుణికి 'ఎంత కష్టమొచ్చిందిరా నాయనా!' అంది. వాడికి తల్లి గుర్తుకొచ్చి రెండుకళ్లలో నీళ్లు నిండిపోయాయి. కళ్లు తుడుచు కొని లోపలకు పోయాడు. అడదిక్కు లేక ఇల్లు వెలవెల బోతూందని వంటిం ట్లోకి వెళ్లింది.

ఎన్నోరోజుల తర్వాత ఆ రోజు భాను మూర్తికి తిరిగి భోజనం చేసినట్లని పించింది. అడుగడుక్కూ ఆప్యాయత చూపిస్తూ తన హృదయంలో మారుమూల చీకట్లను తడిమి సానుభూతి ప్రకటిస్తూ మీదికి వచ్చే శేషమ్మను దూరంగా ఉంచ లేక పోయాడు అంతకూ దేశద్రిమ్మరిగా తిరుగుతూన్న పెద్దకొడుకొసారి డబ్బు కోసం ఇంటికి వచ్చి శేషమ్మను చూసి అనరాని మాటలన్నాడు నలుగుర్నూ వింటారని తొలిసారిగా వాడడిగిన డబ్బిచ్చి పంపించేడు భానుమూర్తి ముఖం మాడ్చు కొని కూర్చున్న శేషమ్మను ఓదార్చబోతే ఏ మనస్సులో నాకింత చోటుంటే అదే చాలని ఏమీ జరగనట్లుగానే తనపనులు తాను చేసుకుపోయింది.

నాలుగురోజులు తిరగకుండానే కూతు ళ్లిద్దరి దగ్గరనుంచీ ఉత్తరాలు వచ్చేయి. అమ్మను బ్రతికి ఉన్నన్నాళ్ళూ హింసిం చేవు! చచ్చిపోయిన తర్వాత ఆవిడ ఆత్మకుకూడా శాంతిలేకుండా చేస్తు న్నావు!' అని. భానుమూర్తి ఉత్తరాలు చదువుతూన్నప్పుడు శేషమ్మ ప్రక్కనే ఉండగా వాటిని కసిగా చింపి శేషమ్మను దగ్గరకు తీసుకోవడం కంటె ఏమీ చెయ్య లేక పోయాడు. పెద్దవాడు కావలసిన డబ్బు తీసుకుపోడానికి ఇదొక మార్గ

అయినా నిన్నెవర్రా ఆ సినిమా యాక్టర్లు వస్తే చూడ్డానికి వెళ్ళమంది



మయింది.

అసలే ఎక్కువగా మాట్లాడని మురళి కళ్ళముందుకు రావడమే మానేశాడు. ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు పోతాడో, ఏం తింటున్నాడో ! భానుమూర్తికీ మురళికీ మధ్య శేషమ్మ గోడై నిలచింది.

ఒకరోజు మురళి నిలబడ్డాడు భానుమూర్తి కళ్ళముందు తలవంచుకొని.

'ఏమిటి ?'

మురళి చాలాసేపు మాట్లాడలేదు. రెండునిముషాలు అలాగే నిలబడి తండ్రి రెట్టించగా 'నేనో అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను' అన్నాడు.

భానుమూర్తి ఉలిక్కిపడ్డాడు. కాని ఆరోజు వాడు నోరు విప్పి అడగాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందా అని ఆలోచించలేక పోయాడు. తన కర్తవ్యాన్ని విస్మరించిన విషయం గుర్తుకు తెచ్చి హేళన చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడనే అనుకున్నాడు. భానుమూర్తికి కూడా ఏమనాలో తోచలేదు.

'ఎవరా అమ్మాయి ?' చివరకు అడిగేడు

'మన కులం కాదు !'

భానుమూర్తికి ఒళ్ళు మండిపోయింది.

'నీకు ఒళ్ళు తెలిసే మాట్లాడుతున్నావా ? పిచ్చి పిచ్చిగా వాగితే గుమ్మంలో అడుగు పెట్టనియ్యను.'

మురళిలో ఏమీ చలనం లేదు.

'అయితే నేను వెడుతున్నాను.'

'ఎక్కడికి ?'

జవాబురాలేదు మురళి వెళ్లిపోయాడు. భానుమూర్తి కోపంతో అవమానంతో ఊగిపోయాడు అతని ఆలోచనలకు మళ్లీ శేషమ్మ అడ్డు వచ్చింది.

రెండేళ్ల తర్వాత వో సారి మురళి వచ్చేడు. భానుమూర్తి వీదిలోకి వచ్చే సరికె వీదిలో శేషమ్మ ఉంది మురళి రోడ్డుమీద వెనుదిరిగిపోతూ కనిపించేడు. భానుమూర్తి మనసు మూల్గింది

ఉన్నట్లుండి పిల్లి ఒక్కసారి ముందుకు దూకింది ఎలుక ఒక్కసారి కుంయ్ మంది. నల్లపిల్లి తన ముస్తైపైడవ ఎలుకను తినేసింది. ఈ ఎలుకల లెక్కను మరచిపోవాలని ఎంతగానో ప్రయత్నించేడు భానుమూర్తి. కాని సాధ్యం కాలేదు. ప్రయత్నించినకొలదీ

తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్' వార్త వాడుకగా వస్తోంది

మీ శిశువును

వుడ్‌వార్డ్స్

గ్రైప్ వాటర్‌తో

ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్‌ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపులో కుట్టు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్లు వచ్చునప్పటి జబ్బులు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.





సురక్షితంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను
దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్
తెలివైన తల్లులు
వంద ఏళ్లకు మించి
వాడుచున్నారు.

AT. 30 TL

మరెంత స్పష్టంగా గుర్తొంటూంది.

సరిగా ఆరు నెలల ముందు ఒళ్ళు తెలియని జ్వరంలో ఉండగా శేషమ్మ మాటా ముళ్ళే సర్దుతూంది. 'ఈ పరిస్థితిలో ఒక్కణ్ణే విడచి ఎక్కడికి వెడుతున్నావు?' అన్నాడు భానుమూర్తి. 'నా జీవితం అంతా నీకు ధారపోసేనా. నాలుగు వేల రూపాయలిస్తే ఉంటా' నంది శేషమ్మ. శేషమ్మ కాళ్ళు పట్టుకున్నాడు. భానుమూర్తిని కాలదన్ని వెళ్ళిపోయింది. కన్నుగిప్పి ఏం పట్టుకు పోయిందో తెలియదు

తిరిగి కన్ను తెరిచేసరికి భానుమూర్తి మురళి ఇంట్లో ఉన్నాడు! కులం తక్కువ కోడలు, బాలింతరాలు శాంత పరిచర్యలు చేస్తూంది. భానుమూర్తి సిగ్గుతో కుంచించుకుపోయాడు.

'నన్ను నీ యింట్లోంచి వెళ్ళగొట్టేనురా! నన్నెందుకురా నీ నెత్తిమీద పెట్టుకుంటున్నావు!' అని అడుగుదామనుకున్నాడు భానుమూర్తి. కాని నోరాడలేదు కుడికాలు కుడిచేయి కదలటం లేదు. కాని అతని మనసులో ఆలోచనలు నిలువలేదు. తన యింటిలో పెరిగిన ఈ మురళిలో ఈ నిగ్రహం ఈ క్షమ ఎన్నడూ తనకంట బడలేదే! బహుశా ఈ దృష్టితో తాను చూడలేదేమో!

శాంత! బంగారుబొమ్మ! ఈ చిన్న వయస్సులో వీళ్ళకి పరస్పరానురాగాలు ఎలా కలిగేయి! ఎంత అదృష్టవంతులు!

ఉన్నట్టుండి భానుమూర్తికి ఆత్మవిశ్వాసం కలిగింది! అవును! జరిగిందేదో జరిగిపోయింది! గతంలో తానెవరి మనోభావాలనూ సరిగా పరిశీలనగా అర్థం చేసుకోలేకపోయాడు. ఇప్పుడో! ఎవరే పని చేసినా దాని వెనుకనున్న భావాన్ని అర్థం చేసుకోగలడు! తనపట్ల మనుష్యులు చూపే నిర్లిప్తతను నిర్లక్ష్యాన్ని విస్మరించగలడు. పరిహాసాన్ని సహించగలడు ఆప్యాయతకు వెనుకనున్న ఆత్మీయతను కొలిచి దానికి తగిన భావాన్ని ప్రతిబింబింప చేయగలడు. అవును! ఇప్పుడు ఒక విజయవంతమైన జీవితాన్ని గడప డానికి తగిన వివేకం తనకు కలిగింది! కాని... గడపడానికి జీవితమే మిగిల్లేదు. భానుమూర్తి హృదయం ఒక్కసారి కృంగి-

చివరి అంచున

పోయింది

ఒక్కసారి తాను గతం ముందుకు నిజంగా పోగలిగితే! జీవితాన్ని మళ్ళీ మొదలుపెట్టే అవకాశం దొరికితే! గతంలోకి జారిన కాలం వెను తిరగదని తెలుసు. కాని దాని స్మృతులు మాత్రం చెరిగిపోవటం లేదు. ఒకటి కాదు రెండు కాదు. ఎన్నో దృశ్యాలు, ఎర్రని కాంతితో మండుతున్న కళ్ళముందు కదలిపోతున్నాయి కిళ్ళీకొట్టు అవతారం సిగరెట్లకు అరువు పెట్టినడబ్బు పెద్దకొడుకు ఇయ్యలేదని వాడిని నడివీదిలో నిలబెట్టి చెప్పుతో కొట్టిన దృశ్యం, చేతిలో డబ్బులేక ఇంట్లో బియ్యాన్ని రెండిళ్ళవతల చిట్టమ్మకు కొలుస్తూ తన్ను చూసి తప్పించుకోలేక తెల్లబోయిన పార్వతి ముఖం, నెలనెలా కొబ్బరికాయల దింపులో ... ఎదురుగానే నాలుగు కొబ్బరికాయలను తీసుకొనిపోతూ వారించబోయిన తన కళ్ళల్లో దాహాన్ని గుర్తించి, తనపక్క పొలం కాపలా కాసే నరసిగాడి పెళ్ళాం రత్తి ఎత్తైన రొమ్ము మీంచి పైటజార్చి పళ్ళికిలించే దృశ్యం, తండ్రిని మోసం చేస్తున్నారన్న బాధతో నోరుజారిన మురళిని గుమ్మందిగి మాట్లాడమని శేషమ్మ మూపుడు వేలు చూపించిన దృశ్యం, 'వాణ్ణి ఒక్కసారి చూసి చచ్చిపోతానండీ! మీరు తీసుకొస్తే వస్తాడు. ఒక్కసారి చూపించండీ!' అని తుది ఘడియల్లో ఇల్లువిడచి వెళ్ళిపోయిన పెద్దకొడుకుని తీసుకొనిరమ్మని మొదటిసారిగా పార్వతి తనకొక కోరిక కోరిన దృశ్యం... 'అబ్బాబ్బా! నేను చూడలేను. గడచిపోయిన గతంలోని దృశ్యాలు ఎందుకింత ప్రత్యక్షంగా ముందుకొస్తున్నాయి! శరీరంలో మిగిలిన అవయవాలతో పాటు ఈ మెదడుకు కూడా పూర్తిగా ఎందుకు పక్షవాతం రాలేదు? ఈ మెదడులోని జ్ఞాపకాలగది ఎందుకు నలిగిపోయి నిర్జీవం కాదు? పని చేయవలసిన నరాలు పని చేయక తననింత అవస్థ పెడుతూంటే ఎందుకు ఈ మెదడు మరీ ఎక్కువగా పని చేసి మనసును మలమలా మాడ్చేస్తూంది?

ఇదంతా తన పూర్వజన్మ పాపమా! అయినా పూర్వజన్మ కర్మను తీర్చుకుంటూనే తననంటిపెట్టుకున్న వాళ్ళందరినీ హింసించి మరో పది అశాంతి జీవితాలకు తగిన కర్మను చేసుకున్నాడా?

శాంత పసిపిల్లవాడిని ముద్దుపెట్టుకుంటూంది.

అవసరం వచ్చినప్పుడు వాడు కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ ఏదో సూచిస్తున్నాడు. తనకు ఒకవైపు కాలు చెయ్యి ఆడనే ఆడవు. అదీ చూడకపోతే వాడు కేర్ మని ఏడుస్తున్నాడు. తనకదీ చేత కాదు. వాడిబోసి నవ్వు వెన్నెలలు కురిపిస్తుంది. వాడి అశక్తత వాళ్ళకు అపురూపం. వాడికి సేవచేయడం వాళ్ళకానందం. కాని తనకు సేవ చేయడం ఒక శాపం. తన అశక్తత అందరికి అసహ్యం. తనకే అసహ్యం. పండంటి వాడి శరీరంలో జ్ఞానంకంటే దివ్యమైన అజ్ఞానం. తనలో కుళ్ళిపోయి పురుగులు పట్టిన మిడిమిడి జ్ఞానం. జీవనవలయం యొక్క మొదటి అంచుపై వాడు చివరి అంచుపై తాను. తెగిన ఈ వలయపుటంచుల మధ్య కాలం పూడ్చలేని అగాధం.

గోడమీద తోకతెగిన బల్లి దూకినట్లుగా నాలుగడుగులు ముందుకు వేసి మూతి కదిపి ముందుకు పోయింది. బహుశా ఇప్పటిదాకా తనను వేధించిన ఈగ బల్లికి దొరికిపోయిందేమో! బల్లి వెళ్ళినవైపే చూసేడు భానుమూర్తి. గోడమీద చివర ఏవేవో నీడలు. మనిషి భయంకరంగా నోరావలించినట్లుగా ఉంది నీడ. భానుమూర్తికి వెంటనే భయం అనిపించింది. చిన్నతనంలో అటువంటి నీడలను చూసి భయపడి సందు లేకుండా దుప్పటి కప్పుకొనేవాడు. కాని ఆనాటి భయానికి కారణం తెలియకపోవడం, తెలిసిన తరువాత ఆ భయం పోవడానికి అవకాశం ఉంది. తెలిసిన తరువాత కలిగే ఈ భయాన్ని పోగొట్టుకొనే దెలా? అప్రయత్నంగా కదిలిన ఎడమ చేయి దుప్పటిని ఒక అంగుళం పైకి లాగింది.

భానుమూర్తి అలసిన కళ్ళు మూతపడుతున్నాయి అతనికి తెలియకుండానే. కళ్ళముందు కళ తరుగుతూన్న ఎర్రని కాంతిలో గోడమీద వెలుగునీడలు ఏకమవుతున్నాయి.



విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయటంవల్ల ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:


బయట-చర్మం మీద


లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



516C

విక్స్ వేపొరబ్ - జలుబుబాధలకి ఆధునిక ఔషధం

35 సం. అనుభవం
వరిబీజము బుడ్డలు బొడుద్దు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయబస్‌డిపో ఎదుట,
హైదరాబాద్-12
ఆఫీస్ ఫోన్. 42870. ఇంటిఫోన్: 45426.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్
నెలకు రు. 10/-
వంతున వాయిదాలపై
చెల్లించి ప్రపంచ
ఖ్యాతి గల నేషనల్-70

3 బ్యాండ్స్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ గ్యారంటీతో పొందండి. ప్రతి గ్రామము పట్టణమునకు పంపబడును. వ్రాయండి.
MUSIC & SOUND (ASVPM-10)
P. B 1576, Delhi-6

3 నెలలవరకు ఉచిత బహుమతి
కాశ్మీర్ &బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు
సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను హావన్ గల పెద్ద సైజులలో మాత్రమే లభించును.

1 డీలక్స్ - చీర రు 13-50, 2 కి రు. 26; 3 కి రు. 37-50, 4 కి రు. 47. రెండు లేక అంతకుపై చీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం.
మీ ఆర్డరును పోస్టు పార్శిల్‌ద్వారా పంపెదము
ATLAS LIT CO., (APM-99)
P. B. 1329, Delhi-6.

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, ఆర్మెచర్ వైండింగ్ ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది)
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.
M. CHANDRAS (E)
Box No. 1271 Delhi 6.

అపరాజిత

ఆలోచిస్తుంది—

* * *

పెళ్ళనేది వ్యక్తిగత విషయం కాదు. నూటికి నూరుపాళ్ళా సామాజికవిషయం. వ్యక్తిగత విషయాలుగా మనం భ్రమపడే చాలా విషయాలు సామాజిక విషయాలే! సమ్మతించని వివాహాలు భగ్నమవుతాయి. సాధారణంగా — సమాజం సమ్మతించని వివాహమే అయినా కొన్నిసార్లు అది ఫలవంతం కావచ్చు —అలాంటిది ఒకే ఒక సందర్భంలోమాత్రం సాధ్యమవుతుంది— అది ఆ దంపతులు ధనికులయినప్పుడు—

ధనం తుచ్ఛమయినది—నిజమే!

ఐశ్వర్యానికి అంతనేదిలేదు. ఎంతున్నా ఇంకా కావాలనిపిస్తుంది—ఎంతలో అంత సరిపెట్టుకోవచ్చు—ఇదీ నిజమే!

మనిషి వ్యక్తిత్వపు విలువ ముందు డబ్బు గడ్డిపోచ—ఎవరూ కాదనలేరు— కానీ—ఈనాటి సమాజాన్ని డబ్బు పరిపాలిస్తోంది—సౌఖ్యజీవితానికి ఒక ఉపకరణం మాత్రమేకాదు ఐశ్వర్యం ఈనాడు—అది కారాన్నంతటినీ హస్తగతం చేసుకున్న మహాశక్తి—మేధావులూ—మూర్ఖులూ— ఉన్నతులూ, నీచులూ—అందరూ ఆధికారికి తలవంచక తప్పదు— అందుకే— సహజంగానే— మిగిలిన అన్ని విలువలూ డబ్బుకు గులాం చేసేస్తున్నాయి—

పార్వతి తనవాళ్ళనందరినీకాదని రాధాకృష్ణను చేసుకున్నప్పుడు ఈ సంగతులేవీ ఆలోచించలేదు. తనకు రాధాకృష్ణ కావాలి. అతను లేకుండా బ్రతకలేదు అంతవరకే తెలిసింది—ప్రేమకు తనూ రాధాకృష్ణా మాత్రం చాలనీ —కానీ పెళ్ళయి పిల్లాపాపలతో గృహజీవనం గడపటానికి ఇంకా చాలా విషయాలతో ప్రమేయం ఉంటుందని ఆనాడు పార్వతి ఆలోచనలోకి రాలేదు—పాపం, ఆవిడ మనసంతా రాధాకృష్ణే ఆవరించుకోవటంవల్ల ఆలోచనకు స్థానమే లేకపోయింది—

పార్వతి శుద్ధశ్రోత్రియుల కుటుంబంలో పిల్ల — రాధాకృష్ణది నాయుళ్ల కుటుంబం—రెండు కుటుంబాల ఆర్థిక స్థితీ అంతంత మాత్రపురే! పార్వతి థర్డ్‌ఫారం దాటి చదువుకోలేదు—రాధాకృష్ణ బి. ఎ. పాసయి ఆఫీస్‌లో గుమాస్తాగా పనిచేస్తున్నాడు—

రాధాకృష్ణ బి. ఏ. చదివేరోజుల్లో పార్వతి కుటుంబమూ రాధాకృష్ణ ఒకే ఇంట్లో వేరువేరు భాగాల్లో అద్దెకుండేవారు—అలా ఏర్పడిన పరిచయమే పెళ్ళి వరకూ వచ్చింది—

పెళ్ళయిన రెండేళ్ళవరకూ పార్వతి తాను పొరపాటు చేసానని ఎప్పుడూ అనుకోలేదు—అలా అనుకునే అవసరం రాలేదు—అంతా సవ్యంగా ఉంటే ఆ తరువాత కూడా ఎన్ని ఒడుదుడుకు లొచ్చినా తనచర్యకు పార్వతి పశ్చాత్తాప పడేది కాదేమో! కాని పాపం సరిగ్గా పార్వతి జీవనాడిమీద దెబ్బతీసాడు విధాత—వారం రోజుల జ్వరంతో అయిదునెలల గర్భంతో ఉన్న పార్వతిని సమాజానికి వదిలి శాశ్వతంగా కళ్ళు మూసాడు రాధాకృష్ణ— ఒకప్రక్క శూన్యమయిన జీవితం—మరో ప్రక్క తనలో పెరుగుతున్న మరో జీవి— 'మాబాగా అయింది శాస్తి' అనే ధోరణిలో వస్తున్న ఓదార్పులు—పార్వతి తల గిర్రున తిరిగిపోయింది—అభిమానం చంపుకుని తండ్రి కుత్తరం రాసింది—తిరుగుటపాలో వచ్చింది జవాబు — అందులో సారాంశం—

'ఆనాడు ఎంత చెప్పినా మా మాటలు నీ తలకెక్కలేదు—మాకు నువ్వొక్కదానివే కాదు—ఇంకా నీ తరువాత ఇద్దరు ఆడపిల్లలున్నారు—నువ్వు చేసిన ఘనకార్యం కారణంగానే వాళ్ళకి సంబంధాలు కుదర్చలేక చస్తోంటే, నువ్వొచ్చి మా నెత్తిన కూర్చుంటే వాళ్ళకి జన్మలో పెళ్ళి కాదు—మనం చేసిన కార్యాలు సంఘసంస్కారణలుగా వెలిగి పోటానికి మనం డబ్బున్నవాళ్ళం కాము — అందుచేత నువ్వు మా దగ్గరకి రావటానికి వీల్లేదని చెప్పటానికి చింతిస్తున్నాను —. నువ్వు మమ్మల్ని కాదన్నా మేం నిన్ను కాదనలేం గనుక, పిల్లలకు తల్లిదండ్రుల లెక్కలేంపోయినా తల్లిదండ్రులకు పిల్లలమీద ప్రేమ పోదు గనుక — నాకున్నదానిలో ఉన్నంతలో—నెలకు ఇరవైరూపాయలు పంపుతాను - నేను చెయ్యగలిగిన దింతే!'

ఇక పార్వతికి రుక్మిణమ్మను ఆశ్ర

యించక తప్పలేదు—ఇష్టమున్నా ఇష్టం లేకపోయినా, రుక్మిణమ్మకూ పార్వతిని భరించక తప్పలేదు—ఎందుకంటే అందరిలా అన్ననూ వదిననూ వెలెయ్యగలిగే అవకాశం రుక్మిణమ్మకు లేకపోయింది—రుక్మిణమ్మ మొగుడు కనీసం మెట్రిక్ కూడా పాసవలేదు. రాధాకృష్ణ, చెల్లెల్నీ చెల్లెలి మొగుణ్ణీ కూడా తన దగ్గరే ఉంచుకుని బావమరదికి ఉద్యోగప్రయత్నాలు చేశాడు—దగ్గర దగ్గర నాలుగేళ్లవరకూ బావమరిదికి ఉద్యోగం దొరకలేదు—అన్ని రోజులూ చెల్లెలి కుటుంబాన్ని రాధాకృష్ణే భరించాడు. రాధాకృష్ణకి పెళ్లి కానంతవరకూ రుక్మిణమ్మకు పరమానందంగా ఉండేది—వాళ్లాయనకు ఉద్యోగం దొరక్కపోతేనే బాగుండేదని కోరుకునేది మనసులో. పైకి 'అన్నయ్యా! ఎంత కాలం ఇలా ఉంటావ్? పెళ్లి చేసుకో!' అంటోన్నే లోలోపల అన్న ఎక్కడ పెళ్లి చేసేసుకుంటాడో అని భయపడిపోయేది—పార్వతిని చేసుకోవాలని ఏనాడో నిశ్చయించుకున్నా రుక్మిణమ్మ కుటుంబం ఒక గిట్టున పడేవరకూ పెళ్లి చేసుకోకూడదనే రాధాకృష్ణ ఆగాడు

అతి కష్టంమీద రుక్మిణమ్మ భర్తకి ఎలిమెంటరీ స్కూల్లో మాస్టరుద్యోగం దొరికింది—

ఈ వార్త విన్న రుక్మిణమ్మ పొంగిపోక పోయినా సంతోషించింది—ఉద్యోగముంటే చేదా? తిండి అన్న ఇంట్లో గడిచిపోయినా జీతంరాళ్లు పై ఖర్చులకయినా వస్తాయి—

కానీ రాధాకృష్ణ వేరే ఇల్లు చూస్తానని చెప్పగానే మాత్రం కృంగిపోయింది


అది గమనించి లోలోపల నవ్వుకున్నా పైకి గంభీరంగా అడిగాడు రాధాకృష్ణ.


'అదేం రుక్మిణీ! అలా అయిపోయావ్? బావకు ఉద్యోగం దొరికిందిగా! ఇంక వేరే ఉండటానికేం? ఇంటద్దె చాలా తక్కువ...'

'ఊహూ! అది కాదన్నయ్యా! ఒంటరివాడివి—ఇంత కాచి ఉడకేసేవాళ్లు లేకుండా...'

'ఆ బాధ లేదులే! మీ వదిన వచ్చేస్తుంది—'

'ఏదీ! పెళ్లి చేసుకున్నావా? నాకు





తెలీకుండా'

'ఇంకా చేసుకోలేదు—శుక్రవారంలో చేసుకుంటాము—రిజిష్టర్ మేరేజ్—'

'అదేమిటన్నయ్యా? రిజిష్టర్ పెళ్లి కర్మమేం? లక్షణంగా పెళ్ళిమంటూ పెళ్లి చేసుకోక...'

'వాళ్ల వాళ్లకీ పెళ్లి ఇష్టంలేదు—అందుకని...'

'అంత ఇష్టంలేని సంబంధం దేనికన్నయ్యా!'

'ఇష్టం లేనిది పెద్దవాళ్లకి—నాకూ ఆవిడకీ ఇష్టమే! అది చాలదూ!'

'సరే! అదుంటే చాలు—'

ఎలాగో అనేసి తన హావభావాలు దాచుకోవటానికి అక్కడినుండి వెళ్లిపోయింది—

పార్వతిని కంటితో చూడకముందే పార్వతి పట్ల ఒక విద్వేష భావాన్ని పెంపొందించుకుంది రుక్మిణి—పార్వతి రాధాకృష్ణకు ఇల్లాలిగా వచ్చాక ఆ ద్వేషం మరింత ఎక్కువయింది—పాపం, పార్వతి ఆడబిడ్డతో స్నేహంగా ఉండాలనే ప్రయత్నించింది—కాని, ఆ రుసరుసలూ, మూతి విరుపులూ చూసి తటస్థంగా ఉండిపోయింది—తను అన్నయ్య దయమీద ఆధారపడి ఉంది గనుక—ఆ అన్నయ్యకు పార్వతంటే ప్రాణం కనుక — రుక్మిణికి తన ఆడపడుచుతనం చూపించుకోవటానికి

అపరాజిత

మాత్రం అవకాశం రాలేదు—

పార్వతితో కాపురం ప్రారంభించాక కూడా రాధాకృష్ణ రుక్మిణికి, అడపాదడపా అయినా, పదీ సర్దుతోనే ఉన్నాడు—అయినా రుక్మిణికి మంటగానే ఉండేది—అవును మరి! ఈ 'దెయ్యమే' రాకపోతే, అన్న సంపాదనంతా తనదయ్యేది కాదూ!..రుక్మిణికి తనపట్ల ఏకోశానా సద్భావం లేదని, కలగదని అర్థమయిపోయాక, పార్వతి అసలు రుక్మిణిని పలకరించటమే మానుకుంది—

ఈ నాటికి పార్వతికి ఆ రుక్మిణినే ఆశ్రయించవలసిన దురవస్థ పట్టింది—డబ్బు సంగతలా ఉంచి, తానున్న స్థితిలో ఒక అండలేకుండా ఒంటరిగా ఎలా ఉండగలదు? ఎన్నాళ్ళుగానో మనసులో అణిచేసుకున్న రుక్మిణీకోరిక ఈ నాటికి ఫలించింది—

తన ఆడబడుచుతనం చెలాయించటానికి మంచి అవకాశం దొరికింది—

జీవచ్ఛవంలా తయారయిన పార్వతిని చూస్తుంటే ఆవిడకి జాలి బదులు చిరాకే కలిగింది —

'ఒకొక్కళ్ల పాదం! అడుగు పెడుతూనే భస్మమనిపిస్తారు — రాయిలాంటి మనిషి—ఏనాడూ జ్వరమూ చీదెరగడు—నిముషాల మీద దెగిరిపోయాడు — వైధవ్యయోగం రాసిపెట్టుకతల్లి! పెళ్లో తాళి కట్టాక ఇంక తాళన్న వాకిలా దక్కుతాడు?'

ఇలాంటి వాక్యాలు రోజుకు పది సార్లయినా దొర్లేవి రుక్మిణినోట్లోంచి. అసలే పార్వతిలో జీవం చచ్చిపోయింది—ఈమాటలు విని విని తనంటే తనకు అసహ్యం బయలుదేరింది — అన్నం మానేసి—చన్నీళ్ల స్నానంచేసి తడిబట్టలతో గంటలకొద్దీ ఉండిపోయి—ఇలా తనను తను ఎన్నివిధాల హింసించుకోగలదో, అన్ని విధాలా హింసించుకునేది—ఫలితం, చిక్కి శల్యమయి కూర్చుంటే లేవలేని దశకొచ్చింది—

'అమ్మో! సిస్టర్ వాళ్ళంటే అందరికీ రోగాలే! నేనొక దాన్నున్నానుగా చాకిరికి—'

అని రుక్మిణి ఎంత సణుక్కున్నా పార్వతికి మందలించి లేచేశక్తి లేకపోయింది—


సృష్టికర్త విచిత్రమైంది ఎక్కడుంచినా ఇంచుమించు మరణావస్థలో ఉన్నా, ఏమాత్రం వైద్యసహాయం లేకపోయినా, నాటు మంత్రసాని మోటుతనం మరింత ప్రాణాలమీదకు తెచ్చినా, పార్వతి ప్రసవించింది — ఆడపిల్ల— ప్రసవవేదన పడి పడి శిశువును భూమిమీద వదిలి తన రాధాకృష్ణ దగ్గరకు పారిపోయింది పార్వతి—

(ఇంకా వుంది)

ఆల్బో-సాంగ్

అన్ని వయసుల
వారికి ఆదర్శక బలవర్ధకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం. వృద్ధులకు యువకులకు కూడా పటిష్టమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతి రోజూ కూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు



జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).

మిస్ కేరళ

సి అయ్ టీ కాలనీలో అందమైన భవనం అది మేము కాలుపెట్టిన పోర్షన్ మరీ సుందరంగా వుంది అందమైన డెకరేషన్స్‌తో—నివసిస్తున్నవారి 'అభిరుచి'కి దర్పణంగా అన్నీ చక్కగా అమరి వున్నాయి

టీపాయ్‌మీద ఆల్బం వుంది వివిధ భంగిమల్లో ఒక చక్కనిచుక్క ఫోటోలవి ఏవేషానికయినా నప్పే పర్సనాలిటీ ఆ సుందరి సొంతం అనిపించింది

'డ్రింకు తీసుకోండి'

వినిపించిందొక మధురమైన కంఠం, కనిపించిందొక మెరుపుతీగ ..! చేతులో ట్రే, ట్రేలో రెండు ఆరెంజి గ్లాసులతో



వంపులొలికే వయ్యారమే

ప్రత్యక్షమయింది—

సన్నగా నాజూగ్గా వెచ్చని చాయలో

రాణీచంద్ర

మెరిసిపోతున్న కోమలాంగి

'ఈమే మిస్ రాణీచంద్ర'

పరిచయం చేశాడు ఫోటోగ్రాఫర్ ప్రభాకర్.

'మిస్ కేరళ' అని అర్థమైపోయింది.

'మిస్ కేరళగా ఎప్పుడు ఎన్నుకోబడ్డారు?' అని అడిగా

'65లో నండి' అందామె సవినయంగా

శీలంలో రాణులతోను, అందంలో చంద్రులతోనూ పోటీ పడుతున్న మిస్ రాణీచంద్ర బ్యూటీకాంటెస్టుల్లో ఎప్పుడూ పాల్గొనలేదట ప్రాంతీయంగా


(47 వ పేజీ చూడండి)



అందాలొలకబోసే హరిణేక్షణ,



తారగా ప్రకాశించాలనే కోరిక —ఫోటోలు, ప్రభాకర్,



ఫణి

శ్రీరామ నామ సంకీర్తన లౌడ్ స్పీకర్‌లో గట్టిగా వినబడుతూంది. అది పెద్ద మేడ. పూర్వకాలం నాటిది. సింహద్వారం దాటగనే పెద్ద హాలు. అందులో జనం కిక్కిరిసి ఉన్నారు. కొందరు కూర్చునిఉంటే కొందరు కూర్చోవేందుకు చోటులేక నిలబడే ఉన్నారు ఆడాళ్ళందరూ ఓ పక్కగా చోటు చేసుకున్నారు.

హాలు మధ్యలో ఒకాయన గ్లాస్కోపంచె కట్టుకుని భుజంమీద కండువా కప్పుకుని ఉన్నాడు. నుదురుమీదా, ఛాతీమీదా, రెండు చేతులకీ విభూతిబొట్లు, ముఖానికి పొడుగాటి నామం. ఆయన ఎదురుగా ఉన్న మైక్‌లో గట్టిగా పాడుతూంటే మిగతా వాళ్ళంతా తాళంవేస్తూ భజన చేస్తున్నారు. ఉన్నకొద్దీ ఎక్కువ ఉద్రేకంతో ఆయన భజన చేస్తుంటే భక్తులు ముఖ్యంగా ఆడాళ్ళు, ముసలాళ్ళు రెట్టింపిన ఉత్సాహంతో భజనలో పాల్గొంటున్నారు

హాలుకి వో మూలగా నాలుగ్గదుల గుడి మందిరం ఉంది. దాంట్లో విగ్రహాలూ వాటిమీద పువ్వులూ, కుంకం, పసుపూ పూజచేయబడి ఉన్నాయి. మందిరానికి ముందర ఒకాయన కూర్చుని ఉన్నారు. వయస్సు సుమారు ముప్పై ఉంటుంది. జుట్టూ గెడ్డం బాగా పెరిగిపోయాయి. ఆయన మట్టుకు భజన చేయటం లేదు. మౌనంగా కూర్చుని ఏదో ఆలోచిస్తున్నారు

'అదిగో ... ఆ మూల జుట్టు గెడ్డం అదీ లేదూ...ఆయనే స్వామి. వెళ్ళి ఆయన కాళ్ళకి దణ్ణం పెట్టరా' అంటూ చెప్తూంది వో తల్లి అయిదారేళ్ళ కుర్రాడితో.

'ఊ' అని తలూపి అందర్ని దాటుకుంటూ...ఆయన దగ్గిరకెళ్ళి కాళ్ళకి దణ్ణంపెట్టాడు.

స్వామి తలెత్తి చూసారు ఎదురుకుండా ఉన్న పళ్ళెంలోంచి ఒక అరటిపండు పిల్లవాడిచేతిలో పెట్టారు. పిల్లాడు మళ్ళీ నమస్కారంచేసి తల్లిదగ్గిరికి వెళ్ళిపోయాడు.

'ఆ మైక్‌దగ్గర పాడుతున్నారే ..., ఆయనే చినస్వామి ... అంటే స్వామివారి శిష్యుడు' ఒక ముసలాయన అప్పుడేవచ్చిన ఇంకొకరితో చెప్తున్నాడు.

చీకటిపడింది అందరూ క్రమంగా వెళ్ళిపోతున్నారు ఎవరికి తోచింది వాళ్ళు స్వామి ముందున్న పళ్ళెంలో వేసి, స్వామి పాదాలకు నమస్కారంచేసి వెళ్ళిపోతున్నారు. కొందరు అరటిపళ్ళు...బత్తాయి పళ్ళు తెచ్చి పళ్ళెంలో పెడుతున్నారు. స్వామి అందరికీ తలో పండు ప్రసాదంగా ఇస్తున్నారు

ఒక అరగంటలో ఇంచుమించు అందరూ వెళ్ళిపోయినట్టే.

'రాములూ. .పైన స్వామివారికి పక్క అదీ సరిగా సిద్ధం చేసావా ...మంచినీళ్ళు

చెంబులేదూ...అదేనా వెండి చెంబు. పైన పెట్టు...ఆ... పాలగ్లాసు మీద మూత సరిగ్గా పెట్టేవా?' ఇంటి యజమాని నౌకర్లకి పురమాయిస్తున్నాడు.

'ఐ...చిత్తమండి... అన్నీ సరిగ్గానే పెట్టానండి...చినస్వామిగారి పక్కకూడా వేశానండి...ఇక వెళ్తా బాబూ' చేతులు కట్టుకుని నిలబడ్డాడు రాములు.

'ఆ...తెల్లవారకట్టే స్వామి వారి స్నానానికి అన్నీ ఏర్పాట్లుచేయాలి పెందలాళే...రా...ఆ...స్వామికి నమస్కారంచేసి ప్రసాదం తీసుకు వెళ్ళు.'

'ఐ'

మళ్ళీ పొద్దున్నే పూజలూ...హడావుడీ.

జనం వచ్చేవాళ్ళు వస్తున్నారు.. వెళ్ళేవాళ్ళు వెళుతున్నారు.

బయట పుట్‌పాత్‌మీద అరటిపళ్ళు, కొబ్బరికాయల దుకాణం ఒకటి వెలిసింది. వాటితోపాటే పసుపూ, కుంకం కూడా అమ్ముతున్నారు. ఉన్నది ఒకటే కొట్టు మూలాన ధరఎక్కువచెప్పినా కొంటున్నారు.

గుమ్మానికి అటూ ఇటూ పదిమంది దాకా బిచ్చగాళ్ళు కూర్చున్నారు. కుంటాళ్ళు, గుడ్డాళ్ళు చిన్నపిల్లలు వచ్చేపోయేవార్ని 'అమ్మా' 'బాబయ్యా' అంటూ అడుక్కుంటున్నారు. ఎవరో తనకి వేయబోయి ప్రక్కనే ఉన్న గుడ్డిమ్మికి వేశాడని వో బిచ్చగాడు ఆ గుడ్డిదాన్ని పట్టుకుని నానా తిట్లు తిట్టి కొట్టే సంతపని చేస్తున్నాడు. వాళ్ళలోనే ఒక ముసలాడు తనకు తానే నాయకుడై అందర్నీ వరసలో కూర్చోపెడుతున్నాడు కొత్తవాళ్ళెవరువచ్చి చేరకుండా జాగ్రత్త పడుతున్నాడు. అందరూ తీసుకోండనిచ్చిన డబ్బులు మధ్య మధ్యలో అందరికీ పంచుతున్నాడు.

పిల్లలు వెళ్ళిపోయేవార్ని ప్రసాదం కోసం బతిమాలుతున్నారు.

ఎదురుకుండా రావిచెట్టుకింద రెండు మూడు రిక్షాలు ఆగి ఉన్నాయి. దూరం వెళ్ళే వాళ్ళ రిక్షాలని బేరమాడుతున్నారు. కొందరు బేరం కుదరక కాబోలు ముందుకు సాగిపోతున్నారు

ముష్టోళ్ళ నాయకుడు కిళ్ళీకొట్టు వాడికి 'రూపాయికి పదిపైసలు కమిషన్' అంటూ తన దగ్గరున్న చిల్లరంతా లెక్కపెట్టిస్తున్నాడు! వాడు లెక్కపెట్టుకుంటూంటే సగం కాల్చి పారేసిన సిగరెట్టు ముక్క ఏరి తెచ్చుకొని కాల్చుకుంటున్నాడు.

లౌడ్‌స్పీకర్‌లో ఏవో మంత్రాలు గట్టిగా వినబడుతున్నా బయట గొడవగానే ఉంది. ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు.

ఎవరో నిన్నే కొన్న జోళ్ళు పోయాయనుకుంటూ వెతుకుతున్నారు.

లోపల హాల్లో మందిరం ముందు స్వామి కళ్ళు మూసుకుని కూర్చున్నారు. ప్రక్కనే ఉన్న శిష్యుడు మోకాళ్ళమీద కూర్చుని ఆయనతో ఏదో నెమ్మదిగా చెప్తున్నాడు. స్వామి తలూపుతూ మధ్య మధ్యలో కళ్ళు తెరిచి మళ్ళీ మూసుకుంటున్నారు.

ఇంటాయన అటూ ఇటూ హడావుడిగా తిరుగుతూ...ఏవో పనులు పురమాయిస్తున్నాడు. పాలేళ్ళందరూ పనులమీద వెళ్తే కొడుకుని పిల్చి ఆరోజుకి కావలసిన కూరలూ, నెయ్యి, నూనె బజారుకెళ్ళి పట్టుకురమ్మని ఇరవై రూపాయలిచ్చి పంపించాడు. తనుకూడా పళ్ళుపువ్వులు తేవడానికి చినస్వామితో ఏదో చెప్పి బయలుదేరాడు.

బ్రాహ్మణులు మంత్రాలు చదువుతూ చేస్తున్న పూజ అయిపోయింది.

అంతదాకా హోరుగా ఉన్న లౌడ్‌స్పీకరు ఒక్కసారి నిశ్శబ్దాన్ని ప్రసారం చేసింది.

బ్రాహ్మణులంతా లేచి నుంచున్నారు. కొందరు పంచెలు ముడివేసు కుంటూంటే కొందరు పిలకలు ముడేసుకుంటూ గట్టిగా మాట్లాడుకుంటున్నారు.

పళ్ళెం ముందెట్టుకుని శిష్యుడు అందిస్తూంటే స్వామి ఒక్కొక్కరూపాయి బ్రాహ్మణులందరికీ ఇస్తున్నారు. బ్రాహ్మణుల్లో ఒకరు ప్రక్కనే నుంచుని మంత్రాలు చదివిన బ్రాహ్మణులందరికీ దక్షిణ ఇప్పిస్తున్నాడు. పైవాళ్ళవరైనాకూడా తీసుకుంటారనేమో.

వాళ్ళకిచ్చిన రూపాయల్ని బొడ్లో దోపుకుని తమలపాకులు నములుతూ బయటికొచ్చారు. ఒకళ్ళిద్దరు సిగరెట్లు కాల్చుకోడానికి కిళ్ళీకొట్టువైపు వెళుతున్నారు.

'అబ్బే లాభం లేదురా... రూపాయిస్తే ఏం చాలుతుందీ పొద్దున్నించి గొంతు చించుకుంటే ఒక్కరూపాయా ... పొద్దున్నే ముప్పై పైసలు పొదర్‌పోయిందా... పోనీ సిగరెట్లు పదిపైసలగ్గిపెట్టె... ఇంకా మధ్యలో అలా 'టీ'కి వెళ్ళానా వెధవ టీ వాడూనూ అరగిద్దెడు లేదు పదిహేను పైసలుచ్చుకున్నాడు' సైకిల్‌మీద వెళ్ళే ఓ బ్రాహ్మణుడు వివరించాడు పక్కవాడితో.

'నిజమే...నేను చద్దన్నం తినొచ్చాను కాబట్టి ఆ పొదరు ఖర్చు తప్పింది కానీ మిగతావి మామూలేకదా...నాపక్కన కుర్రవెధవ లేడూ వాడికి ఒక్కమంత్రం కూడా సరిగా వచ్చి చావదు...నలుగురితోపాటూ గొంతు కలిపేశాడంతే ... మనకి రూపాయిచ్చి వాడికీ రూపాయివ్వడం నాకేమీ బాగా లేదు చెప్పొద్దూ...'

బ్రాహ్మణులంతా వెళ్ళిపోయారు.

భక్తులుకూడా అందరూ వెళ్ళిపోయినట్లే.

'స్వామి...మేడమీద భోజనం ఏర్పాటు చేస్తాము ... స్వీకరించండి... ఈరోజు ఖర్చు బంగారు వర్తకులు గోపాలంగారిది. రేపటికి సినిమాహాలు ప్రొప్రయిటర్ మాధవయ్యగారు మాటిచ్చారు...అన్నట్లు స్వామీ బజారువీధిలో ఉన్న నేతి కొట్టు తను నిన్న మీ దర్శనానికి వచ్చారు. అప్పుడే మీరు మేడమీదకి వెళ్ళిపోయారు. ఎల్లుండి ఆదివారంవచ్చి మీ దర్శనం చేసుకుంటానన్నారు ఇరవైరూపాయలూ... నాలుగువీశెల నెయ్యి...ఇచ్చివెళ్ళారు'

ఇంటాయన చెప్తుంటే స్వామి వింటున్నారు.

చినస్వామి హారతి పళ్ళెంలో డబ్బు లెక్కపెడుతున్నారు.

'ఏవండీ' గుమ్మం దగ్గర ఎవరో పిలిచారు.

'ఆ...మీరా...రండి రండి ... సరయిన సమయానికి వచ్చారు అదృష్టవంతులు'

'స్వామి వీరు సూర్యనారాయణగారనే తాసిల్దారుగారు'

'స్వామివారు ప్రస్తుతం మౌన వ్రతంలో ఉన్నారు ఎవ్వరితోనూ మాట్లాడరు. ఈయన వారి శిష్యులు... చినస్వామి.'

'కూర్చోండి' చినస్వామి చెప్పారు.

'స్వామి చంద్రుడికో నూలుపోగు...మా చిన్న కానుకను స్వీకరించాలి' అంటూ

గ్లాసెడు పంచదార పాలు ఒక పళ్ళెం కండువా, అత్తరు అమృతపాణి అరటి పళ్ళు స్వామి చేతిలో పెట్టారు తాసిల్దారు గారు.

సాష్టాంగప్రమాణంచేసి కూర్చున్నారు.

'స్వామి మీరొచ్చి వారం రోజులయినా తమ దర్శనం చేసుకోడానికి వీలులేక పోయింది, క్షమించాలి, తమకు భోజనం వేళయినట్లుంది సాయంత్రం తమ దర్శనం చేసుకుంటాను.'

'ఫరవాలేదు చెప్పండి' చినస్వామే జవాబు చెప్పారు.

'ఏవో ఆఫీసు గొడవల్లో రావలసిన ప్రమోషన్ ఇంకా రాలేదు...ఆవిషయం.'

'గొడవలంటే...లంచం...' చినస్వామి వివరించమన్నట్లుగా చూసారు.

తాసిల్దారుగారు కంగారుపడ్డారు.

'ఆ...ఆ...అబ్బె అటువంటిదేమీ లేదు స్వామి...ఎవరో కిట్టనివాళ్ళు, అసూయా పరులు లంచం పుచ్చుకున్నానని రిపోర్టిచ్చారు...ఆ గొడవల్లోనే రావాల్సిన ప్రమోషనింకా రాలేదు... ఈ విషయం తమతో మనవి చేసుకుందామని...ఆ...'

స్వామి కంతా అర్థమైందన్నట్లు చిరునవ్వు నవ్వారు.

తాసిల్దారిగారి కళ్లలో కలవరం స్పష్టంగా కనబడింది.

'మీకు...తెలియనిది ఏమిటి స్వామి... మీదగ్గర దాచడమెందుకు ... ఏవో ...' చేతులు నలుపుకుంటూ తలొంచుకున్నారు.

జ్ఞానోదయం

'ఆ...ఈ మధ్యనే గ్రహమేదో బాగా లేదంటె శాంతి చేయించి అన్నదానం చేసాను... ఇప్పట్లో ప్రమోషన్ వస్తుందంటారా? ఆలశ్యమవుతుందా ... పూజలేమైనా చేయించాల్సినవుంటే చెప్పండి స్వామి...ఖర్చెంతయినా ఫరవాలేదు.'

స్వామి కళ్ళు మూసుకున్నారు.

ఓ నిముషం తరువాత శిష్యుడికేసి తిరిగి తలూపి ఆరువేళ్ళు చూపించారు.

'ప్రమోషన్ తప్పకుండా వస్తుందిట... ఆర్నెల్లు పడ్తుందంటున్నారు స్వామి.' శిష్యుడు వివరించాడు.

'అలాగే స్వామి ... తమరిదయ... మరి నాకు శలవిప్పించండి స్వామి'

ప్రసాదం తీసుకుని వెళ్ళిపోయారు తాసిల్దారుగారు. స్వామి భోంచేసి పడుకున్నారు.

మధ్యాహ్నం మూడింటికే స్వామింకా లేవకముందే భక్తులు వచ్చి భజన మొదలు పెట్టేరు.

కొంతసేపటికి స్వామి, శిష్యుడుకూడా వచ్చి కూర్చున్నారు. మధ్యాహ్నం వేళ తిరిగ్గా ఉంటుంది కాబట్టి ఆడాళ్లే ఎక్కువగా వస్తారు. సాయంత్రం చీకటి పడ్డాక మగాళ్ళు చాలామంది వస్తారు...

ఒక్కొక్కరే వచ్చి స్వామి పాదాలకు నమస్కారంచేసి భజనలో పాల్గొంటున్నారు.

'స్వామికాళ్లకి నమస్కారం చెయ్యి' ఒకావిడ అయిదారేళ్ల కొడుకుతో చెబుతూంది.

'ఊహూ...నేను చెయ్యను'

'తప్పమ్మా త్రి...స్వామి కోప్పడతారు'

'ఊ...హూ...ఆయనసలు సామేకాదు' తల అడ్డంగా వూపుతూ అన్నాడు బుంగ మూతి పెట్టి.

చినస్వామి ఎవరితోనో మాట్లాడుతూ తక్కున వెనక్కి తిరిగాడు.

తల్లి కంగారు పడిపోయింది.

'అయ్ తిక్కవెధవా కళ్ళుపోతాయి... అపరాధం మన్నించండి స్వామి పిల్లాడేదో తెలియకన్నాడు' చెంపలు వాయించుకుని పిల్లాడి బుగ్గలు నుంచమబోయింది తల్లి కళ్ళెర్రచేస్తూ...

వద్దని సౌంజ్ఞ చేసి కుర్రాణ్ని తీసుకుని ఒళ్లో కూర్చోపెట్టుకున్నారు.

పళ్లెంలోంచి ఒక ఆపిల్‌పండు తీసిచ్చి తినమన్నట్లుగా సౌంజ్ఞ చేసారు.

కుర్రాడు ఆపిల్‌పండు చేతిలో పడగనే తక్కునలేచి తల్లిదగ్గరికి పరుగెత్తాడు.

స్వామి ఏదో ఆలోచనల్లో మునిగి పోయారు.

సాయంత్రం దాకా భక్తులు వస్తూనే ఉన్నారు. కాసేపు కూర్చుని భజనచేసి వెళ్ళిపోతున్నారు.


ఎనిమిదయ్యే సరికల్లా జనం పూర్తిగా వెళ్ళిపోయారు. స్వామి అల్లాగే కూర్చుని ఉన్నారు. ఆయనముఖం ఎర్రగా కందిపోయింది. కళ్లలో బాధ కొట్టొచ్చినట్లు కనబడుతూంది. ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ కళ్ళ మూసుకున్నారు.

'స్వామి ఈరోజు అలా ఉన్నారే' శిష్యుడు పళ్లెంలో ఉన్న డబ్బుని లెక్కపెట్టి ప్రసాదాలు ఇవ్వగా మిగిలిన పళ్ళు సర్దుతూ అడిగాడు

స్వామి మాట్లాడ్లేదు. ఆయన ఇవేమి వినిపించుకునే స్థితిలో లేరు.

'అవునుస్వామి ... చాలా సేపట్నుంచి మీరు చాలాబాధ పడ్తున్నట్లున్నారు... మా సేవలో ఏదైనా లోపం తెలియక చేస్తే క్షమించండి' ఇంటి యజమాని దీన మనస్కుడై ఎదురుగా నిలబడి అన్నాడు.

స్వామి మాట్లాడ్లేదు...కళ్ళు తెరవ లేదు... కాని అదేమి కాదన్నట్లు తల



సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి వుతికితే
ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు
వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం
బట్టకు కలుగుతుంది






సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికిన వస్త్రాలు
దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు సార్లు వుతికిన వస్త్రాల
కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నవని విపులమైన లేబొరేటర్
శోధనలు నిరూపించాయి. దీనిని మీ అంతట మీరే వాడి చూడండి.
మీరు మరల ఎన్నటికీ రెండవ రకమును కోరరు. అదిగండి సూపర్ సర్ఫ్ —
భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్.

సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపుచేసే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు.)

లింటాస్-SU. 61-140 TE

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



మాంసాహార వృక్షాలు.

ఓమ్మి కోనేటేటి రావు

చాలా జంతువులు మొక్కలను తిని జీవిస్తాయని అందరికీ తెలుసు (అలా కాక పోతే అసలు మొత్తం జంతుజాతే నాశనమైపోతుంది.) కాని జంతువులను తినే మొక్కలను కూడా ప్రకృతి సృష్టించింది— మచ్చుకు అలాటివికూడా కొన్ని ఉండాలనట్టుగాను. నిజానికి ప్రకృతి వింతల్లో ఇది ఒకటి.

మాంసకృత్తులు అన్ని జీవులకు అవసరము. సాధారణంగా మొక్కలు వీటిని భూమినుండి గ్రహిస్తాయి. కాని కొన్ని రకాల నేలలలో ఇది లభ్యంకాదు. ఆ సందర్భాలలో జంతువులనే భక్షించి వాటి నుండి మాంసకృత్తులను గ్రహించడం ఈ మొక్కలు అలవాటు చేసుకొన్నాయి. ముఖ్యంగా మూడు పద్ధతుల్లో జరిగేట్టుగా మొక్కల్లో ఈ నిర్మాణం కనబడుతుంది. అన్ని చెట్లకూ ఉండే ఆకులే ఈ చెట్లలో ఆకర్షణీయం గాను ప్రమాదకరమైన బోనులు గాను మారాయి.

'పిచ్చర్' మొక్కలు అనేవి కొన్ని ఉన్నాయి. వీటి ఆకులు పొడవుగా 'బాకా' ఆకారంలో ఉంటాయి. కొన్ని పచ్చగా, అంచులుఎర్రగా ఉంటాయి. ఈ అందం చూచి మోజుపడి పురుగులు దాని మీద వ్రాలి పాపం లోపలికి పడిపోతాయి. గొట్టంలో 'వెంట్రుకలు' ఏటవాలుగా క్రింది దిక్కుకు వంగి ఉండడంవల్ల అవి బయటకు రాలేవు. క్రిందికి జారి జీర్ణమయి పోతాయి.

'సన్‌డ్యూ' చెట్లు చిన్న చిన్నవి. వీటి ఆకులు గోళాకారంలో ఉంటాయి. వాటి మీద వెంట్రుకలు చాలా ఉంటాయి. ప్రతి వెంట్రుక నుంచి జిగటపదార్థం స్రవిస్తూ ఉంటుంది. దురదృష్ట వశాత్తూ (అదృష్ట వశాత్తూ!) ఒక పురుగు దానిమీదవాలినప్పుడు వెంట్రుకలకు చిక్కుకొని పోతుంది. అన్ని వెంట్రుకలు దాని మీదవంగి బంధించి వేస్తాయి. దని మరణం తరువాత జీర్ణమం. మొక్కచేత పీల్చుకోబడుతుంది.

"వీనస్ ఫ్లై ట్రాప్" అందమైన చెట్టు. ఆకులు మూడు అంగుళాల సైజులో ఉంటాయి. వాటి అంచులకు సన్నని వెంట్రుకలుంటాయి (తమలపాకు చీలినప్పుడు మనం పంచుతాం.) తియ్యని ద్రవాన్ని స్రవించడంచేత, ఈ అందమైన ఆకుచేత ఆకర్షించబడే పురుగులు దాని మీద వాలుతాం. తాకిడికి వెంటనే మూసుకొని పురుగును ఖైదీని చేస్తాయి. తరవాత ఆ చెట్టుకు ఆహారమవతాయి

డార్విన్ వంటి మహనీయుడికే ఆరోజుల్లో వీటితత్వం తెలియ లేదు— 16 ఏళ్ళు కృషి చేసినా ఇప్పటికి వాటి రహస్యం తెలియ లేదు. అసలు ఆకు అకస్మాత్తుగా ఎలా మూసుకో గల్గుతుందో అంతు పట్ట లేదు అది జీర్ణమయి ఎలా గ్రహించ పడుతుందో అంతకన్నా అవగాహన కాలేదు!

జ్ఞానోదయం

అడ్డంగా వూపారు. మళ్ళీ ఆలోచనల్లో పడి పోయారు.

రెండు నిముషాలు వరాసం.

స్వామి కళ్ళల్లోంచి నీళ్ళు టప టపా రాలాయి. వెంటనే ఏదో స్ఫురించి నట్లుగా లేచి మేడమీదకి వెళ్ళిపోయారు.

శిష్యుడు కంగారుగా ఆయన వెనకాలే వెళ్ళాడు. ఇదేమి అర్థంకాక యజమాని భయం భయంగా చూస్తూ నిలబడ్డాడు.

స్వామి మాట్లాడకుండా తన గదిలో కెళ్ళి తలుపేసుకున్నారు.

'ఎందుకో మనసు బాగా లేదులాగుంది' శిష్యుడు మనసులోనే అనుకుని తనగది కెళ్ళి వెళ్ళిపోయాడు.

ఏదో కల...

కలలో ఒక ఆజానుబాహుడైన తేజస్వరూపుడు తనని గట్టిగా కౌగలించుకున్నాడు. బ్రహ్మాండమైన చల్లటి వెలుగులోకి తనని చేయిపట్టుకుని తీసుకెళ్ళాడు.

ఉదయం లేచి స్వామింకా లేవలేదేమిటాసుకుంటూ స్వామి గదికేసి దారి తీసాడు శిష్యుడు.

స్వామిగది తలుపు దగ్గరగా వేసిఉంది. పిలుస్తూ లోపలికెళ్ళాడు.

ఆశ్చర్యం...స్వామిలేరు.

ఎక్కడికి వెళ్ళారా అని ఆశ్చర్యపోతూ బల్లమీద కృష్ణవిగ్రహం పాదాల దగ్గరున్న కాయితం తీసాడు.

స్వామి దస్తూరీయే.

ఆత్రంతో గబ గబా చదవసాగాడు.

ప్రియమైన సోదరులారా

సత్యమే దైవమంటారు.

అది గుర్తించలేకనే ఇన్నాళ్ళూ నేను మోసపోయి మిమ్మల్ని మోసగించాను

ఇప్పటికయినా ఆ దైవాన్ని చేరుకోడానికి...అలా కాక పోతే...ఆ దైవం పంపితే నరకానికే... సంతోషంగా వెళ్తున్నాను...

చేసిన పాపాన్ని తెలుసుకుని ఇప్పటికయినా తగిన శిక్ష అనుభవించడానికి తయారైనందుకు నన్ను నేనే ఆఖరిసారిగా అభినందించుకుంటున్నాను.

నన్ను ఇన్నాళ్ళు గొప్ప స్వామిలాగ భక్తుడిలాగా చూసి ఆదరించారు.

అందుకు మీకు నే నెంతో ఋణపడి ఉన్నాను. ఆ ఋణం తీర్చనిదికాదు. వచ్చే జన్మలోనయినా మీ ఋణం తీర్చే అదృష్టం, అవకాశం ఇమ్మని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

కాని...

ఆ ఋణం ఈ జన్మలోనే తీర్చే అవకాశమే నాకుంటే అది ఒక్క చిన్న సలహా రూపంలో...అదే 'ఎప్పుడూ...ఎవర్నీ...మోసగించవద్దు.' నాలాంటివాడు ఇలాంటి సలహా ఇవ్వడం హాస్యాస్పదంగా కనుపించవచ్చు.

కానీ...

నేను మోసగించి...మోసగించి...నేర్చుకున్న పరమ సత్యమిది...సరియైనది.

పుట్టుకతో మాది చిత్తూరు.

నేనూ నా స్నేహితుడూ కొద్దిగానే చదువుకున్నాం...ఆ రోజుల్లో బొత్తిగా పొట్ట గడవడమే కష్టమయేది. బీదతనమేమిటో పాపమంటారు అందుకే కాబోలు కూటికోసం కోటి విద్యలు.

ఆ కూటికోసమే మేమీ వృత్తి చేపట్టాం.

నేను స్వామినయ్యాను నా స్నేహితుడు శిష్యుడయ్యాడు. మేము వెళ్లినచోటల్లా మాకు ఆదరణ లభించేది.

ఒక్కో ఊళ్లో సుమారు నెల్లాళ్ళుంటూ మూడేళ్ళు గడిపాం. నాకీ క్షణంలో జ్ఞానోదయం కలుగకపోతే నా జీవితం ఇంకా ఈ పాపపు ఊబిలో కూరుకుపోయేదే.

జ్ఞానోదయం కలిగింది.

కలిగిందనడంలో సందేహం లేదు.

తన్ను తాను తెలుసుకోనడమే జ్ఞానము.

ప్రతి ఒక్కరు భగవంతుడిలో లీనం అయిపోవాలి—

కనీసం అందుకు ప్రయత్నం చేయాలి.

పిల్లలు దేముడితో సమానమంటారు.

ఆ బాలదైవమే నాలో జ్ఞానదీపం వెలిగించాడు.

ఆ తల్లి 'తప్పమ్మా కళ్ళు పోతాయన్న' మాటలే నాకళ్ళు తెరిపించాయి.

మనిషి నిప్పురుగప్పిన నిప్పులాంటివాడు.

ప్రేమ, దయ, జాలి, ఓర్పు, మంచితనం ప్రతిమనసులోనూ ఉంటాయి.


కే. వి. కృష్ణమూర్తి ఆచార్యిగారి

"మేల్ మాయిల్ మందు"

వర్ణరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు గజ్జి మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

పెద్ద డాక్టర్ కే వి. కృష్ణమూర్తి ఆచార్యి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి



Mfrs: SEENU & CO., MADRAS-21

స్టాకిస్టులు : పిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రామగోపాల్ వీధి, విజయవాడ-1.

Advt. Permitted under G.O. MS. No. 1121

కంటి రక్షణకు,
అందమునకు
తప్పకుండా
దర్‌బార్ కాజల్
(రిజిష్టర్డు)
వాడండి.





దర్బార్ చాంద్ (కుంకుం) & కాజల్ తయారుచేయువారు:

రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

కాలం గడిచిన కొద్దీ...

కోపం, భయం; ధనం, స్వార్థం ఇవి ఆ విప్పును బూడిద కప్పేసినట్లుగా మూసివేస్తాయి.

ఆ నిప్పును ఎర్రగా స్వచ్ఛంగా మళ్లీ మార్చే శక్తి మనలోనే దాగి ఉంది.

ఆశక్తిని కూడా కప్పివేసేదే 'ఆశ'

ఆ...ఆశే వస్సే పాపపు రొంపిలోకి లాగింది.

తను కన్నబిడ్డలు కష్టాలేమీలేకుండా ఎప్పుడు సుఖంగా... సంతోషంగా ఉండా లంటే భగవంతుడికి నేనిచ్చే వలహా ఒక్కటే—

'ఆశ' అనేది లేకుండా చేయడం.

పిల్లలుగా పుట్టినప్పుడు మనమంతా భగవంతుని స్వరూపాలే...

జ్ఞానోదయం

కాలం గడిచిన కొద్దీ భగవంతుడికి దూరం అవుతూ వస్తాము

ఆశలు, అర్థ, కామ, మద మోహాలు మస్వలా దూరంచేస్తాయి

ఈ లోకంలో నాకు తెలిసినవి రెండే రెండు భగవత్ స్వరూపాలు.

పిల్లవాడు—పిచ్చివాడు.

ఏ విధమయిన కుళ్లు, చెడు, మోసం; దగా, స్వార్థం, భయం వాళ్ల మనసులో లేవు. ఉండవు.

పాపం పిచ్చివాడంటారు కాని అతడే... భగవంతునికి అతి దగ్గరలో ఉన్నవాడు.

గుడ్డివాళ్లనీ, చెవుడివాళ్లనీ, మూగ వాళ్లనీ దురదృష్టవంతు లంటారు.

చెడుని చూడ్డం; వినడం; మాట్లాడం చేయలేని అదృష్టవంతులు వాళ్లు

కాలాన్ని తిట్టడానికి వీల్లేదు. ఏకాలం అయితే భగవంతుడికి దూరం చేసిందో ... ఆ కాలమే మళ్లీ పాపుల్ని అందర్నీ ఒక ఒడ్డుకి చేరుస్తుంది.

మనిషి చిన్నప్పుడు భగవంతుడికి అతి దగ్గరగా ఉంటాడు క్రమక్రమంగా కాలం గడిచినకొద్దీ దూరమవుతూ యవ్వనంలో అత్యధిక దూరానికి పోతాడు. అప్పుడు భగవంతుడున్నాడనే విషయం కూడా నమ్మడు. క్రమంగా ముసలివాడయిన కొద్దీ భక్తిని నేర్చుకుంటూ మరణంతో భగవంతుణ్ణి చేరుకుంటాడు.

అందుకే కాబోలు చిన్నప్పుడు మా మాష్టారు అనేవారు

'కాలానికీ ... భగవంతుడు, మానవుల మధ్య దూరానికీ గ్రాఫ్ గీస్తే వచ్చేది 'పెరాబోలా' అని. అప్పట్లో అది నాకంతగా అర్థమయ్యేది కాదు.

లోకం గురించి నాకు తెలిసిన నాలుగు మాటలు నలుగురికీ జ్ఞానోదయం కలిగిస్తాయని ఆశిస్తున్నాను.

నేను ప్రస్తుతం అంతిమ దశలో భగవంతుడికి అతి దగ్గరలో ఉన్నాను.

కొన్ని నిముషాల్లో భగవంతుణ్ణి కలుసుకోబోతున్నాను. పవిత్ర గోదావరి గర్భంలో సూర్యోదయంతో మీకందరకీ జ్ఞానోదయం కలగాలని ఆశిస్తున్నాను.

ఇట్లు

మీ కందరికీ ఎన్నోవిధాల ఋణపడి ఉన్న స్వామి.

శిష్యుడి కళ్లవెంట కన్నీళ్లు ధారలై ప్రవహించాయి.

'స్వామీ జ్ఞానోదయం నాలో కలిగింది స్వామీ ... నేనూ వస్తున్నా మీతో కలవడానికి ఇద్దరమూ ఆ భగవంతుని చేరుకుందాం.'

బొటబొటా కన్నీళ్లు రాలుస్తూ ఉత్తరం కింద పడేసి పొగ్గైన జనాన్ని తోసుకుంటూ గోదారివైపు పరుగెత్తాడు శిష్యుడైన చినస్వామి.

పవిత్ర గోదావరి భగవత్ స్వరూపంలో తన ఇద్దరు బిడ్డల్నీ సమాన సంతోషంతో కౌగిట్లోకి తీసుకుంది. ●

డాక్టర్ కబుర్లు

ఒకే కన్ను ఉండేవారికి 'లోతు' తెలుస్తుందా?

రెండు కళ్లు ఉంటే చూడబడే వస్తువు కళ్లకి ఎంత దూరం ఉందో మెదడు లెక్క వేస్తుందంటారు.

ఒకే కన్ను ఉన్న వారి సంగతి?

ఒకే కన్నుతో రెండుకళ్లతో తెలుసుకున్నంత తెలుసుకోలేము నిజమే కాని, కొంత దాకా లోతు (లేక దూరం) తెలుసుకోవటం అలవాటు చేసుకోవచ్చు.

[. ఒక పరిశోధన లేక ప్రయోగం ఫలితం – ఒక అయిదునెలల బిడ్డ కన్ను తీసివెయ్యబడింది. ఆ బిడ్డకి 10 నెలలు రాగానే ఒక గాజు నేలమీద పాకేట్లు చేశారు. ఈ నేలకి సగం ఒక డిజయిన్ వేశారు. అవతల సగం గాజుకింద ఖాళీస్థలం వదిలి ఆ ఖాళీస్థలం నేలమీద (అంటే గాజు కింద 'అగాధం'అడుగుమీద) అదే డిజయిన్ వేశారు. బిడ్డ గాజుమీద డిజయిన్ అయిపోయిన మేరని దాటి పాకటానికి అంగీకరించ లేదుట!

అవతల లోతుగా ఉందని తెలుసుకుందన్న మాట. (గాజు



అడ్డు ఉందని గ్రహించటానికి వయస్సు చాలదు.)

ఒక కన్ను మూసుకుని 2, 3 అడుగుల అవతల వస్తువులని ముట్టుకోవటానికి ప్రయత్నించండి...

హెచ్. ఎల్. హార్ట్సన్‌సోన్ (కాపీరయిటు)

ఏర్పాటు చేసిన ఒక అందాల పోటీలో ఆమె మిస్ కేరళగా ఎన్నుకోబడిందట.

రాణిచంద్ర 'మిస్ కేరళ'. ఏ ప్రాంతానికి చెందినదో వేరే రాయక్కరలేదు. ఆమె కాలేజీలో చదువుకుంది. చదువుకు తగ్గ సంస్కారం వుట్టిపడే ప్రవర్తన ఆమె ఆభరణాలు అనిపించాయి.

ఐ.ఏ.యస్. ఆఫీసరు కావాలని కలలు కన్నదట మిస్ రాణి. ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినందువల్ల ఉన్నతాశయాలు వుండడం సబబే.

ఆమె ఆశలు తారుమారవుతూ 1968 లో శర్వాణా ఫిలింస్ ద్వారా చలనచిత్రరంగంలో ప్రవేశించింది.

ఆ కంపెనీ అధినేతలు ముఖ్య బంధువులవడంవల్ల వారే నా జీవితాన్ని మలుపు తిప్పించినవారు. వారికి నేను ఋణపడివున్నాను.'

—అంటుంది మిస్ రాణి.

రెండు మలయాళ చిత్రాల్లోను, ఒక తమిళ చిత్రంలోను నటించింది. మూడు చిత్రాల్లోను పెద్ద హీరోల ప్రక్కనే నటించింది. తెలుగుచిత్రాల్లో 'ఆఫర్లు' వస్తున్నాయట !

'వన్నెల విసనకర్రల్లాంటి వేషాలు నాకు నచ్చవు. 'సీరియస్ రోల్స్' వెయ్యాలని అభిలాష. 'ఫామిలీస్టైల్' వేషాలంటే నాకు చాలా యిష్టం. అయినా, భవిష్యత్తు దృష్ట్యా నా పాత్రల నిర్ణయాన్ని నిర్మాతలకే విడిచి పెట్టేస్తున్నాను. ఫలితంగా క్లబ్ డాన్సులు చేయక తప్పడం లేదు' అన్నది నిస్పృహగా.

'వెర్రితలలు వేస్తున్న చలన చిత్ర పరిశ్రమలో నీతి నిజాయితీగల తారలు అంతగా రాణించలేక పోతున్నారు అందుకే వుత్సాహమూ ప్రతిభా వున్నా—మంచి కుటుంబాల స్త్రీలు ముందుకు రాలేకపోతున్నారు' అని ఎంతో అనుభవజ్ఞురాలిలా పరిశ్రమ పరిస్థితిమీద ఒక చెణుకు విసిరింది.

వర్సనాలిటీలోను హావభావ ప్రకటనలోనూ యల్. విజయలక్ష్మిని పోలిన మిస్ రాణి చలనచిత్ర పరిశ్రమకి అవసరమైన తారగానే కనిపించింది,

మిస్ కేరళ

(39వ పేజీ తరువాయి)

మలయాళ, తమిళ భాషలు అనర్గళంగా వచ్చు. తెలుగు నేర్చుకొంటున్నది పరిశ్రమకు కథానాయికలు కరువైపోయారు. ఉత్సాహమూ, నిండైన విగ్రహమూ, తారగా పరిపూర్ణమైన లక్షణాలూ వున్న మిస్ రాణీచంద్రకి చలనచిత్ర రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు వుంటుందని వేరే చెప్పక్కర్లేదు —ఆరా

ఎత్తు పల్లాలు

మా దండలు పొడిచిన రుధిరం
మీ గుండెల నిండిన మధురం!!
మా కడుపున ఆకలిమంటలె!
మీ బ్రతుకుల నిండిన పంటలు!!
మా కన్నుల నిండిన కన్నీరె!
మీ మేనుల చిందిన పన్నీరు!!
మండుటెండల్లో మాడేది మేము!
పండువెన్నెల్లో ఆడేది మీరు!!
కూలిపోవు గోడలు మావి
పైకిపోవు మేడలు మీవి
చింకిపాతల సింగారం మాది
ఒళ్లంతటా బంగారం మీది
మా గూడుల్లో పవళ్ళే రేళ్లు
మీ మేడల్లో రేళ్ళే పవళ్లు
మీ మోటరు లేపిన గాలి
మా మోమున పోసెను ధూళి
ఉపవాసాలే అరగవు మాకు
ఆపసోపాలె తరగవు మీకు!!
మీ కార్లకు కొత్త టైర్లు
మా కాళ్లకు లేవు జోళ్లు!!
అగ్నిజ్వాలల మిగుల్లు మాకు
అజీర్ణశూలల తేగుల్లు మీకు!!
ఇంకెన్నాళ్లు?! మీకీ డాబులు!
విన్పించవా! పేదల గుబుల్లు?!
కన్పించరా! గాంధీబాబులు!!

—'కృష్ణ'

మేఘమాల

పి. ఎస్. నారాయణ

జరిగిన కథ

త్యాగరాజుకు పాటలు రావు. వినడంలోనూ అంత ఆసక్తి లేదు. నారాయణ అతన్ని ఒక కచేరీకి తీసుకు వెళ్లాడు. నారాయణ సంగీతాన్ని ఆస్వాదిస్తుంటే త్యాగరాజుకి విసుగ్గా వుంది. చలపతితో కలిసి బయటికి వెళ్లిపోయాడు. రాణి సుందరమూర్తితో లేచి పోయిందని చలపతి చెప్పినప్పుడు త్యాగరాజు నిర్ఘాంతపోయాడు. అతను హైదరాబాదు బయల్దేరాడు. దారిలో ప్రకాశం చచ్చిపోయాడు. ప్రకాశం అపరిచితుడే అయినప్పటికీ చావుకబురు అతని చెల్లెలు శకుంతలకి అందజేయాల్సి వచ్చింది. అదే కబురు అతన్ని ఆ యింట్లో కట్టి పడేసింది. రాణి కనిపించిన కారణంగా వుద్యోగంలో చేరడం అతనికి ఇష్టం లేకపోయింది. తనపై శకుంతలకున్న అభిప్రాయం తెలిసిపోయాక ఇక ఆ యింట్లో వుండడం అతనికి మనస్కరించలేదు. ఉద్యోగాన్వేషణలో వూరిమీద పడ్డాడు అతనికి రాజేశ్వరి కనిపించింది. ఇద్దరూ కలిసి అద్దెకి ఒకే యిల్లు తీసుకోవాలనుకున్నారు.

7

ఆ కొత్తయింట్లో రాత్రి పదిగంటలప్పుడు — కొత్తగా కొన్న చాపమీద పరిచిన బెడ్డింగ్‌మీద త్యాగరాజు పడుకొని వున్నాడు.

రాజేశ్వరి అతడికెదురుగా మరో చాపమీద కూర్చొని వున్నది

మానసికంగా ఎంతగానో అలసిపోయిన సత్యవతి దూరంగా చాపమీద పడుకొని అప్పుడే నిద్రలో మునిగిపోయింది.

ఆపూట రాజేశ్వరి ఎంతగా వద్దన్నా వినకుండా త్యాగరాజు వాళ్లిద్దరినీ గూడా తీసుకొని హోటల్‌కు వెళ్లి భోంచేసి వచ్చాడు.

అసలు ఇంటిదగ్గిరే వంట చేస్తానన్నది రాజేశ్వరి.

సామాన్లకోసరం బజారులో తిరగటంలో అలసిన రాజేశ్వరిని మరింత ఇబ్బంది పెట్టదలుచుకోలేదు త్యాగరాజు.

'నిద్ర రావటంలేదా, రాజేశ్వరీ?' త్యాగరాజు అడిగాడు.

అమె ఆలోచనలు పుటుక్కున తెగినట్లుగా ఉలిక్కిపడి, 'ఉఁహూఁ... !' అన్నది.

ఎత్తైన పొడువుపాటి జడను బుజంమీదగా ముందుకు లాక్కొని కురులను అల్లుకోసాగింది.

'మౌనంగా వుండిపోయినావ్?'

'ఏం వున్నాయి మాట్లాడటానికి?'

'ఏమీలేవా?' అన్నాడు తలెత్తి. పక్కకు ఒత్తిగిల్లి పడుకొని రాజేశ్వరి మొఖంలోకి చూడసాగాడు. 'నీ వెందుకో ఈ రోజు చాలా ముభావంగా వున్నావ్ రాజేశ్వరీ!' అన్నాడు.

గుడ్డిదీపపు వెలుగులో రాజేశ్వరి త్యాగరాజు కళ్లల్లోకి దేనికోసరమో వెతుక్కోసాగింది.

'నీ నిర్ణయం గురించిగాని తిరిగి ఆలోచించుకోవడం లేదుగదా?'

'దేనికి?'

'మరి—ఉద్యోగమూ, ఊరు, అమ్మనీ, చెల్లెల్నీ అన్నీ వదులుకొని వస్తివి... ఎన్నాళ్ళుంటావ్ ఇలా ఇక్కడ?'

ఆమె ఒక్కక్షణమాగి, 'అవన్నీనా ముఖ్యం నాకు—మీ రెక్కడుంటే అక్కడే నా జీవితం!' అన్నది.

ఆమె ఓ దీర్ఘనిశ్వాసం విడిచింది.

'నీ నిర్ణయం మారదా!'

'మార్చుకోవాల్సిన అవసరం ఏమైనా వున్నదా?'

'నేను మోసగాణ్ణి కానని నీకు నమ్మకమేమిటి?'

'మీకేం లభిస్తుందని నన్ను మోసగిస్తారు?' హేలగా నవ్వింది.

ఆమె కూర్చున్న చాపమీదకు త్యాగరాజు చేయి జాపాడు.

ఆమె అతడి అరచేతిలో తన చూపుడువేలుపెట్టి పిచ్చిగీతలు గీయసాగింది.

'మనం యిల్లు చూడటానికి వచ్చినప్పుడు యింటి యజమానురాలు ఏమన్నదో మీకు గుర్తున్నదా?'

'ఎందుకు లేదు! — అప్పటినుంచే ఈ ముభావనగూడా — నిన్ను ఆ ప్రశ్న ఎంతగా కలచివేసిందో నాకు తెలుసు రాజేశ్వరీ!' అన్నాడు. 'దానికి నేను క్షమాపణలు చెప్పకోక తప్పదుగూడా!' అన్నాడు తిరిగి పశ్చాత్తాప కంఠంతో.

ఆమె అతడి కంఠానికి విచలిత అయి, ఎదురు ఎదురుగా అతడి కళ్ళల్లోకి చూస్తూ, 'ఆమె మాటలకు మీరు క్షమాపణలు చెప్పకోవటం దేనికి?' అన్నది.

'నా వలననేగదా నీ వవమానం జరిగింది—మరి నేనుగాదా చెప్పవలసింది?'

'అవమానమా?' కళ్ళు చికిలించి చూస్తూ వినబడీ వినబడకుండా గొణిగింది — గుండె ముందుకు ఉవ్వెత్తుగా లేవగా.

ఆమె అరచేతిని అతడి అరచేతిలో పెట్టింది.

ఆమె ప్రశ్నకు అతడికి వెంటనే సమాధానం దొరకలేదు.

ఏదో చెప్పబోయాడు. గొంతు పెగ ల్లేదు. హృదయం అద్భుపడింది. నాలిక మడతపడింది.

చటుక్కున ఆమె అరచేతిని తన చేతిలో బిగించివేసాడు.

—ఆమె చేతినరాలు చిట్లిపోయేలా నొక్కాడు అతడికి ఆయాస మొచ్చింది.

'రాజేశ్వరీ!'... అన్నాడు భరింపలేని వేదనతో.

ఇంకేదో చెప్పబోయాడు.

కాని,

రాజేశ్వరి అక్కడలేదు.

అప్పటికే చేయి విడిపించుకొని వెళ్ళి, సత్యవతికి పక్కగా తనకోసరంగామ వెసుకున్న పక్కమీద పడుకున్నది!

* * *

గూర్ఖాగాబోలు 'టకటకా' రోడ్డుమీద కర్రతో కొట్టుకుంటూ వెళుతున్నాడు.

పదకొండు దాటివుండవచ్చు!

కొత్త ప్రదేశమేమో త్యాగరాజుకు నిద్రపట్టలేదు.

ఒక్కసారి లేచి నిలబడి కిటికీలోంచి మంచు కురిపిస్తున్న ఆకాశంలోకి మత్తు మత్తుగా తడిసిపోతున్న రోడ్డుమీదకి చూచి తిరిగివచ్చి బెడ్డింగ్‌మీద పడుకొని దుప్పటి బుజాలవరకూ కప్పుకున్నాడు.

చంద్రానికి తగ్గుతుందా?

ఆ అర్ధరాత్రి నిశ్శబ్ద వాతావరణంలో వినేవారి గుండెలు కలుక్కుమనేలా, అతడి నుండి వెలువడిన ఓ వేడి నిట్టూర్పు ఆ పరిసరాలనంతా ఆవరించుకు పోయింది.

—రేపు సత్యవతి వంటరిదయితే!

ఓ భయంకరమైన ప్రశ్న!

పుట్టింటివారిని ఎగరిస్తించి, పారిపోయి భర్తతో వచ్చేసింది!

—తిరిగివారు ఆమెను ఆదరిస్తారా?

'ఎందుకు ఆదరిస్తారు?

అత్తగారూ—?

హూఁ...వారు మాత్రం...

కొడుకును బుట్టలో వేసుకొని, నాదికి గాకుండా చేసినందుకుగానూ తరిమి కొడతారు!

'భగవంతుడా! చంద్రం జీవితం కోసరం కాకపోయినా, సత్యవతికోసరమైనా చంద్రాన్ని బ్రతికించు!'

ఇంటి యజమానుల తలుపు ఎవరో తడుతున్నారు.



ఓ రెండు నిముషాల తరువాత లోపలనుండి భయంకరమైన కంఠం వినబడింది.

'తీయను! తీయను! ... ఎక్కణ్ణుంచి వచ్చారో అక్కడికే వెళ్ళి తెల్లవార్లూ గడపండి!...మీకు భార్య లేదు! ఇల్లు లేదు!...పొండి!...పొండి!'

మధ్య చెక్కకూర్చిడవ్వటంతో ఆమె మాటలు స్పష్టంగా వినబడుతున్నయి.

ఆమె మాటలు ఆగిన కొన్ని క్షణాల తరువాత వాకిట్లోనుండి ఓ మొగకంఠం, 'తీయవే తలుపు ముందు...ఎవరన్నా వింటే నవ్విపోతారు!' దీనంగా వినబడింది.

'ఎవరన్నా వింటే నవ్వరు!... ఇంత పేడకళాపి మీ మొఖాన జల్లుతారు!... తెలిసిందా?' అంటూనే పెద్దమోత అయ్యేలా తలుపు బార్లా తెరిచింది.

—ఆ మోతకూ, ఆమె వాగ్దాటికీ రాళ్ళ నాలుగు సంవత్సరాల పిల్లవాడు భూమ్యాకాశాలు ఏకమయ్యేలా నోరుతెరిచి ఏడుపు మొదలుపెట్టాడు.

సత్యవతి చికాగ్గా లేచింది: 'ఏంవ యింది?'

'ఏంవో!' పెదిమ విరిచి గూడ లెగ రేశాడు త్యాగరాజు ఆ గుడ్డిచీకట్లో.

'అదేవిటి ... ఇంకా మీరు నిద్ర పోలేదా?'

'లేదు!'

'టైం ఎంతయింది?'

'పదకొండు దాటి వుండవచ్చు!'

మేఘమాల

తిరిగి యింటి యజమానురాలి కంఠం ఇంతలోనే వినబడింది—

'ఇదుగో ... మీ కిదే ఆఖరిసారి చెబుతున్నాను ... ఇంకెప్పుడైనా ఇలా ఆలశ్యంగా వచ్చారంటే నేను సహించేది లేదు ... అడ్డమైన కొంపలూ తిరిగి అర్ధరాత్రప్పుడు వెంచేస్తే మీకు వండివార్చేందుకు నేనేం మీరు వుంచుకున్న దాన్ని కాదు ... తెలిసిందా!' గంయ్‌మన కేక లేస్తోంది.

ఆయన ఏదో చిన్నగా సర్ది చెప్ప ప్రయత్నిస్తున్నాడు.

'నేనేం చిన్నపిల్లని గాదు!... అర్ధరాత్రి దాకా ఆఫీసులో పనున్నదంటే నమ్మేందుకు... మీ రోకరాల సంగతి ఈ ఇరవయి సంవత్సరాల జీవితంలో నాకు కొత్తా?' ఇంకా అరుస్తూనే వున్నది— అంతేగాదు, ఆమె వాలకం చూస్తే పడుకొని దుప్పటిగూడా బిగించి నట్టున్నదల్లో వున్నదిగూడా!

... వంటయింట్లో కంచాల చప్పుడవుతోంది!

'భగవాన్!'

* * *

సరిగ్గా ఆ కొత్తయింట్లో జేరిన మూడవ రోజున— ఉదయం ఏడుగంటలప్పుడు స్వామి వచ్చాడు త్యాగరాజు దగ్గరకు.

వస్తూనే నమస్కరించి నిలబడ్డాడు.

'చెప్పు!' త్యాగరాజు దీక్షగా అతడి మొఖంలోకి చూస్తూ అన్నాడు.

'ఒక సహాయం చేయాలి సార్!' సిగ్గుపడుతున్నట్లుగా తలవంచుకొని అన్నాడు స్వామి.

'ఏంవిటది?'

'రోజూ మీకు తీరికున్నప్పుడు కాస్త నాకు చదువు చెప్పాలిసార్...!' నాన్చుతూ, 'నేను డబ్బులిచ్చి ప్రైవేటు చెప్పించుకోలేను సార్ ... క్షమించండిసార్ ఇబ్బంది కలిగిస్తే!' అన్నాడు.

త్యాగరాజు తేలిగ్గా నవ్వాడు.

'భలే వాడివోయ్...నేను చెబుతాలే ... డబ్బులేమీ ఇవ్వ నవసరంలేదు!'

అతడి హృదయం సంతోషంతో నిండగా, వెళ్ళటానికి ఉద్యుక్తుడవ్వుతూ 'మధ్యాహ్నం వస్తాను సార్!' అన్నాడు.

'మంచిది...నీ యిష్టం...నీ కెప్పుడు వీలుంటే అప్పుడే ... నేను లేకపోయినా ఈ అమ్మగారైనా చెబుతుంది!' అన్నాడు అప్పుడే ఆ గదిలోకి వచ్చిన రాజేశ్వరిని చూపిస్తూ.

రాజేశ్వరి అన్నది: 'ఏంవిటది?'

'స్వామికి చదువు చెప్పాలిట! ... అన్నాడు నవ్వి త్యాగరాజు.

'దానికేం...అలాగే!'

స్వామి వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళినవైపే తదేకంగా చూస్తూ, చాలాసేపు— అతడిని, అతడి చదువుని, అతడి పువ్వేసిన కంటినీ గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు త్యాగరాజు.


ఆలా ఆలోచిస్తున్నప్పుడు అతడి మొఖంలో తృప్తి, విచారం, దిగులు, జాలి ఒకటి తరువాత ఒకటి అతడిని చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరి చేసినయి.

'స్వామికి చదువు చెప్పాలి—అతడిలోని ఆసక్తిని ప్రోత్సహించి, అతడి కోరికను నెరవేర్చాలి! అది ఒక ధ్యేయంగా పెట్టుకోవాలిగూడా!' అనుకున్నాడు.

రాజేశ్వరి ఫ్లాస్కు తీసుకువచ్చి త్యాగరాజుకు దగ్గరగా పెడుతూ, 'ఇక మీదే ఆలస్యం!' అన్నది.

త్యాగరాజు లేచి త్వరత్వరగా గుడ్డలు మార్చుకున్నాడు.

'ఈరోజున ఆలస్యమయిందల్లో వున్నది—



...వాడికి ఆకలేస్తున్నదేమో ... నేను రిక్షాలో వెడతాలే!' అంటూ ఫ్లాస్కు తీసుకొని బయల్దేరాడు.

'అదేమిటి!...మీరు కాఫీ త్రాగకుండా వెళతారా?' అన్నది వెనగ్గా కాఫీగ్లాసుతో నిలబడ్డ రాజేశ్వరి.

'ఇవ్వు!...' తన పరధ్యానానికి నవ్వుకుంటూ అన్నాడు. తీసుకొని అంత వేడికాఫీని రెండు గుక్కల్లో త్రాగేసి గ్లాసు క్రింద పెట్టాడు.

'అంత హడావుడి దేనికి?'

'స్వామితో మాటల్లోపడ్డాను...ఆలస్య మయింది!'


చెప్పులు తొడుక్కొని బయటకు



కలం స్నేహితులు కావాలా?


ఒంటరిగానున్న మీకు దేశ విదేశాలలోని స్త్రీపురుషులతో మిత్రత్వం ఏర్పరచి, వివాహ, వ్యాపార ... యింకా అనేక విషయాలలో సహాయం చేసేందుకు స్థాపించిన కళ్యాణరువు "స్నేహ మంజరి" నేడే సభ్యులుగా చేరేందుకు 20 పైసల స్టాంపు పంపుతూ, వివరములకు వ్రాయండి.

స్నేహ మంజరి,
మచిలీపట్నం (A. P.)



రైల్వే స్టేషన్ పెద్ద రాఘవాలయం ప్రతి.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్



4 బ్యాండ్ ఆల్ వరల్ బాండ్ (స్ప్రెడ్ "నేషనల్" ట్రాన్సిస్టర్ ఇప్పుడు వెలకు రు. 5 ఎంతువ చెల్లించి పొందవచ్చును. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. వ్రాయండి:

AIR LINKERS (WAPM)
P. B 719, New Delhi-1.



దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శక్తి నష్టము, హస్త ప్రయోగము, అసంతృప్తి, ..., (దమ్ము) బోదకాళ్లు, చెవుడు, కడుపునొప్పి, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టుల ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ పి. కుమారస్వామి దేవర,
ట్రావెలర్సు బంగళా రోడ్, తెనాలి.

మేఘమాల

నడిచాడు.

రాజేశ్వరి పనిలో మునిగిపోయింది!

సత్యవతి స్నానం చేసేటందుకు బాత్ రూంలోకి వెళ్ళింది.

—ఆమె గంటా, గంటన్నరలో భోజనంచేసి హాస్పిటల్‌కు వెళుతుంది.

* * *

సరిగ్గా తొమ్మిదిగంటలప్పుడు త్యాగరాజు వుంటున్న అద్దె ఇంటి ముందు ఓ చిన్న కారు ఆగింది.

అప్పటికి ఇంకా త్యాగరాజు చంద్రం దగ్గరనుండి ఇంటికి రాలేదు.

అప్పుడే రాజేశ్వరి వంట పూర్తిచేసి సత్యవతికి భోజనం పెట్టింది—ఆవిడ తిని లేచి చేయి కడుక్కున్నది గూడా!

ఇక హాస్పిటల్‌కు వెళ్ళే ఉద్దేశ్యంలో చెప్పులు తొడుక్కుంటూ, తలుపుమీద వున్న వెంకటేశ్వరస్వామి ఫొటోకి కళ్ళు మూసుకునే ఒక్కక్షణం నమస్కరించు కున్నది.

—అటువంటి సమయంలోనే రాణి లోపలికి వచ్చింది!

'రా రాణీ!...పొద్దున్నేవచ్చావ్! ఏంవిటి విశేషాలు?'

రాజేశ్వరి రాణి రాకను గుర్తించి ఎదురుగా వచ్చింది ఆహ్వాన సూచకంగా—తడిచేతులను చీరె చెంగుకు తుడుచు కుంటూ.

'శకుంతల వళ్ళంతా కాలిపోయింది!... ప్రస్తుతం హాస్పిటల్‌లో వున్నది ... మీకు చెబుదామని వచ్చాను!'

'అరె!...ఎప్పుడు?'

'పొద్దున్నే!...వాళ్ల పక్కింటి కుర్ర వాడిద్వారా నాకు కబురందింది!...వెంటనే నేనూ, ఆయనా, మా బావగారూ వెళ్ళాం! ...గాంధీ హాస్పిటల్లో చేర్చి ఇంటికి పోతూ మీకు చెప్పి వెళ్దామని వచ్చాను!' అని గొంతు తగ్గించి. 'అన్నయ్య లేడా?' అడిగింది

'చంద్రం దగ్గరకు వెళ్ళారు'

'మరి అన్నయ్యతో చెప్పవద్దా!' అన్నది కొద్దిగా గుండె గుబులు గుబులు మం టుండగా.

'సత్యవతి హాస్పిటల్‌కే వెడుతున్నది... అన్నయ్యను తర్వాత పంపుతుందిలే!' అన్నది సత్యవతి వంక చూస్తూ,

'పిలుచుకురానా మరి' అన్నది సత్యవతి.

'నీవు అక్కడే వుండు... ఆయన్ని పంపు!'

సత్యవతి బయల్దేరింది.

రాణి అన్నది: 'మరి కారులో వెళ్దామా?'

రాజేశ్వరి ఒక్కక్షణం గూడా ఆలస్యం చేయకుండా—

'వద్దు...వద్దు! దగ్గరేగా వెళ్ళనీయ్!' అన్నది.

సత్యవతి వెళ్ళిపోయింది.

వెళుతున్న సత్యవతి మీదనుండి చూపులు మరల్చి రాణి మొఖంలోకి చూచే టప్పటికి—ఆమె మొఖం తెల్లగా పాలి పోయి వున్నది!

రాజేశ్వరి మనస్సు కలతపడింది.

'అదేంవిటి అలా అయిపోయావ్?'

'అన్నయ్యకు నామీద కోపం ఎప్పటికి తగ్గుతుంది వదినా!' అన్నది చాలా చిన్నగా గొణుక్కుతున్నట్లుగా— ఆమె పెదిమలు భయంతో అల్లల్లాడిపోయి— ఆమె కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది.

రాజేశ్వరి ఆమెకు దగ్గరిగావచ్చి భుజంమీద అనునయంగా చేయి వేస్తూ, 'ఛా, ఛా! భయందేనికి — నే నున్నాను గదా!' అన్నది

'అదే నాకు ధైర్యం ... చివరి ఆశ గూడా!' మాటలను ముద్దుముద్దుగా పుండల్లా దొర్లిస్తూ అన్నది.

రాజేశ్వరి రాణి కళ్ళల్లోకి చూస్తూ 'మరి మా అన్నయ్యగారిని చూపించే దెప్పుడు?' అన్నది— కళ్ళల్లో ఆశను కేంద్రీకరించుకుంటూ

'కారులో వున్నారు...పరిచయం చేస్తా పద!' అన్నది దుఃఖాన్ని తెలియని ఉత్సాహం మ్రింగివేయగా

'పద!' అన్నది రాజేశ్వరి ఆమెలోని మార్పును గమనిస్తూ.

'రాణి ఇంకా పెరగాలి!' అనుకున్నది. 'రాణి చిన్నపిల్ల!'

కారులో జయరాం స్టీరింగ్ ముందు కూర్చొని వున్నాడు.

వెనుక సీట్లో సుందరమూర్తి కూర్చున్నాడు.

ఇద్దరికీ, నవ్వును పెదాలమీద 'దిద్దు కుంటూ, 'మా పెదమ్మ..రాజేశ్వరి!' అని పరిచయం చేసింది.

నమస్కరించింది ఇద్దరికీ రాజేశ్వరి.

సుందరమూర్తి మందహాసంతో, 'ఒక సారి మీరూ, మా బావగారూ, మా ఇంటికి రావాలి?' అన్నాడు.

రాజేశ్వరి చిన్నగా నవ్వి, 'మాట అయితే ఇవ్వలేనుగాని...రావటానికి ప్రయ త్నిస్తాను!' అన్నది.

'థాంక్స్ ... మీకైనా మామీద అయి ష్టత లేనందుకు కృతజ్ఞులం!'

'అలా అనబోకండి ... ఆయన కు మాత్రం అయిష్టత దేనికి? ... ఏదో పట్టింపు ... అహో మనస్తత్వం!' ఏదో సర్ది చెబుతున్నట్లుగా అని, 'ఇక నేను వుంటాను, రాణీ!' అన్నది.

రాణి ఆమె మాటలను అర్థం చేసు కున్న దానిలా, 'మరి వెళతాం!' అంటూ కారు తెరిచి పెసెంజర్సీట్లో కూర్చున్నది.

'నమస్కారం!'

'నమస్కారం!'

కారు వెళ్ళిపోయింది.

రాజేశ్వరి ఒక్కనిముషం అక్కడే నిల బడి — దూరంగా వెళ్ళిపోతున్న కారు కనబడకుండా మలుపు తిరిగేటంతవరకూ చూసి — లోపలికి వచ్చేసింది.

తరువాత పది నిముషాల్లోనే త్యాగ రాజు హాస్పిటల్‌నుండి వచ్చాడు.

వస్తూనే, 'రాజేశ్వరీ! నేను శకుం తల దగ్గరకు వెళ్ళివస్తాను!' అన్నాడు.

'పదండి...నేనూ వస్తాను!'

'సరే...పద మరి!'

ఇద్దరూ బయల్దేరారు.

నాంపల్లి స్టేషన్ దగ్గరకు వెళ్ళి, ఆ పైని ఆర్టీసీలో సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్ళి—గాంధీ హాస్పిటల్‌కు వెళ్ళేటప్పటికి పదిన్నర అయింది.

ఆసుపత్రి లోపలికి వెళ్ళబోతుంటే గేటు దగ్గరున్న గూర్ఖా 'ఇది టైము కాదం'టూ ఆపేశాడు!

త్యాగరాజుకు కోపమొచ్చింది.

ఏదో ఆ కోపంలోనే అతడిని అన బోయాడు గాని, రాజేశ్వరి చేయి పట్టు కొని పక్కకు తీసుకువెళ్ళింది.

మీ మధ్య కోపమెక్కువయింది—ఎందు కనో!' అన్నది నవ్వి.

'లేకపోతే—?' అన్నాడు విసుగ్గా.

'మీరు కోపగించుకున్నంత మాత్రాన లోపలికి వెళ్ళగలుగుతారా? అతడు అతని విధిని నిర్వర్తిస్తున్నాడు!' అన్నది చాలా సౌమ్యంగా. ముందు ఏం చేయాలో ఆలో చించండి!'

'ఏంచేద్దాం మరి?'

'ఆర్. ఎమ్. ఓ.ని కలుసుకొని పర్మి షన్ తీసుకోండి!' అన్నది.

ఆ పని పూర్తి చేసుకొని శకుంతల బెడ్‌దగ్గరకు వెళ్ళేటప్పటికి ఓ పావు గంట పట్టింది.

శకుంతల మెడవరకూ దుప్పటి కప్పు కొని, కప్పు వంక కళ్ళప్పగించి దీనంగా చూస్తూ పడుకొని వున్నది!

ఆమె పక్కన, దుప్పటిమీద చేయివేసి భయం భయంగా, కూతురు మొఖంలోకి చూస్తూ ఓ స్టూలుమీద కూర్చొని వున్నది ఆమె తల్లి.

త్యాగరాజును చూస్తూనే ఆమె కన్నీరు కారుస్తూ వెక్కివెక్కి ఏడ్వసాగింది.

'భయపడకండి. ఏమీ భయంలేదు!' అన్నాడు చిన్నగా త్యాగరాజు.

శకుంతల మొఖం దగ్గరిగా నిల్చున్నాడు.

శకుంతల ఏదోలాగా త్యాగరాజు మొఖం లోకి చూస్తూ వుండిపోయింది.

'ఏం శకుంతలా! ఎలా వున్నది?'

ఆమె మాట్లాడలేదు.

శకుంతల తలవైపుగా రాజేశ్వరివచ్చి నిలబడ్డారు.

'దేవుడు నాకు సరియైన శిక్ష విధిం చాడు!'

'శిక్ష దేనికి?'

'నా అహం అణిచేందుకు!'

త్యాగరాజు ఆమె మొఖంలోకి చూస్తు న్నాడు.

'నీకు అహం వున్నదని ఎవరన్నారు?' రాజేశ్వరి అన్నది.

'నేనే చెప్పుకున్నాను!' ఎక్కి వెక్కి ఏడ్వసాగింది 'నాకు తగిన శిక్ష విధిం చాడు—ఏ అందాన్నైతే చూసుకొని విర్ర వీగానో—దాన్ని కాస్తా నానుండి లాక్కు న్నాడు—నా గర్వ మణిగిపోయేలా చేశాడు!'

కప్పుకున్న దుప్పటిలో ఎక్కడెక్కడ కాలిందో అడిగితే తెలియదుగాని— మొఖంమీద గూడా, ఎడమవైపు చెంప మీద, గడ్డంక్రింద కాలినట్లుగా పెద్ద పెద్ద మచ్చలు కనపడుతున్నాయి—దాని మీద ఏదో సిలిసరిన్‌లాంటిది వ్రాసి వున్నది.


'ఛా! తప్పు శకుంతలా—అలా బాధ పడగూడదు!'

త్యాగరాజు లనునయంగా పలికాడు.

రాజేశ్వరి ఆమె తలమీద చేయివేసి మృదువుగా నిమరసాగింది.

'అనవసరంగా లేనిపోని ఆలోచనలతో మనస్సు పాడుచేసుకోకు శకుంతలా!' అన్నది.

'లేదక్కా! నే చెప్పేది నిజం!' అన్నది



వృతంగా.

'ఎలా జరిగిందిది అసలు?' అన్నది ఆమె మనస్సు మరలుస్తూ.

'స్టౌమీద మసలుతున్న నీళ్లను స్నానం చేసేందుకుగాను దింపబోయాను— స్టౌబోర్లాపడి ఒక్కసారి భగ్గుమన్నది!'

'అరె!'

నిట్టూర్పు విడిచింది రాజేశ్వరి.

'దెబ్బమీద దెబ్బ...వాడు పోయి మూడు నెలలయినా కాలేదు...ఈ ఘోరం...మా యింటినీ, నన్నూ ఏదో శనిపట్టుకు పీడిస్తోంది!...ఆమెతల్లి ఏడుస్తూ అన్నది.

'ఊరుకోండి...ఊరుకోండి!' అన్నాడు 'పెద్దవారు మీరే ఇంతగా బెంబేలు పడిపోతే...ఇక శకుంతలకు ఎవరు ధైర్యం చెప్పగలరు...అన్నీ సర్దుకుంటాయి త్వరలోనే!' అన్నాడు త్యాగరాజా.

రాజేశ్వరీ పక్కబెడ్ దగ్గరవున్న ఖాళీ స్టూలునుతెచ్చి త్యాగరాజాకు వేసింది.

అతడు కూర్చున్నాడు.

'వంటిమీద గూడా బాగా కాలిందా?' అడిగాడు శకుంతల మొఖంలోకి చూస్తూ.

'అవున'న్నట్లుగా తల ఊపింది.

'ఎన్నాళ్లు ఉండవల్సి వస్తుందన్నారు ఆసుపత్రిలో!'

'ఏమో అడగలేదు...అయినా ముందు వున్నదే కష్టం... ఎలా భరించగలనో ఈ బాధను నేను!' తిరిగి కళ్లవెంట నీరు గిర్రున తిరిగింది.

త్యాగరాజా జాలిగానవ్వుతూ 'నిన్ను నేంతో ధైర్యస్థురాలిగా ఊహించుకున్నాను...కాని నీవు చాలా భయస్థురాలివి! బలహీనురాలివి గూడా!' అన్నాడు.

'మీరన్నట్లుగా నేను స్త్రీనే గదా?' అన్నది నవ్వి.

త్యాగరాజా నవ్వాడు.

'అయినా—నీవు అందరిలాంటి స్త్రీవి కాదు, అవునా?' అన్నాడు కవ్వింపుగా.

'ఆ విషయం నాకు తెలియదు!' అన్నది చాలా తేలిగ్గా అతడి మాటలను తీసుకుంటూ.

రాజేశ్వరి కల్పించుకుంటూ 'త్యాగరాజాగారూ! మీరు వాదించుకోవటానికి ఇదేసమయం దొరికిందా?' అన్నది కాస్త నవ్వి.

'అననీయ్ అక్కా! ఆయనకు నామీద ఆ హక్కు వున్నది! ... ఇంకా ఎన్నన్నా గూడా ఆయన్ని నేనన్న వాటితో పోలిస్తే చాలా తక్కువే!'

'శకుంతలా!' ఆమె కంఠస్వరానికి విచలితుడయి అన్నాడు.

కంఠమూ, మొఖమూగూడా చాలా గంభీరంగా మారిపోయినయి.

రాజేశ్వరి ఫక్కున నవ్వింది—అకస్మాత్తుగా మారిన ఆ బరువైన వాతావరణం మీద తేలికదనాన్ని తెల్లని వెల్లలా వేస్తూ.

'మాడు శకుంతలా! ఈ మొగవాళ్లు వున్న హక్కులతోటే మన ప్రాణాల్ని కొరుక్కు తింటున్నారు ... ఇక మరిన్ని ఇచ్చామో మనకు పుట్టగతులే వుండవు!

రాజేశ్వరి మాటలకు శకుంతల తేలిగ్గా నవ్వింది.

—అలా నవ్విన ఆమె ఆ క్షణంలో విరిగిన వీనస్‌లా కనబడుతోంది!

రెండుక్షణాలు తటపటాయించి త్యాగరాజ 'ఒకనాటి నామీద ద్వేషానికి కారణం తెలుసుకోవాలను కుంటున్నాను శకుంతలా!' అన్నాడు.

'నా తెలివితక్కువ!' అన్నది క్షణం కూడా ఆలస్యం చేయకుండానే.

రాజేశ్వరి కల్పించుకుంటూ, 'ఇంతటితో మీ వాదనలు ఆపరా?' అన్నది— కాస్త ఇబ్బందిగా అటూయిటూ కదుల్తూ.

అంతకు క్రితమే శకుంతల తల్లి వరండాలోకివెళ్లి ఒకపక్కగా కూర్చున్నది.

'కాదు ఏదో బలమైన కారణం వుండి వుండాలి!

'అదేదో నేను చెప్పగా మీరు చాటుగా విన్నారు!' అన్నది నవ్వి శకుంతల—ఆమె మొఖం సిగ్గుతో ఎర్రబడింది!

'నా ఉద్దేశ్యం అంతకంటేగూడా బలమైనదేదో వుండివుండాలని!' అన్నాడు ఒత్తి పలుకుతూ — ఆమె సమాధానం కోసరం పట్టుపడుతున్నట్లుగా.

'ఏంవున్నది!...మీరేదో మాకు సహాయం చేసేందుకు నడుంగట్టారు ... ఈనాడు ఎవరైనా ప్రజాసేవ చేస్తున్నామంటే ఎంతమంది నమ్ముతారు ... ఉహూం... ఎవరూ నమ్మరు!... ఏం లాభంలేందే ఆ పని చేస్తున్నాడో అనుకుంటారు! ... అలాగే మీరు మాకు చేస్తున్న సహాయాన్ని అందరిలాగానే నేనూ అర్థం చేసుకున్నాను—ఇందులో మీకేదో కాంక్ష వున్నదని—ఆ కాంక్ష దేని మీదై వుంటుందా అని తీక్షణంగా ఆలోచిస్తే నాకు నేనే కనబడ్డాను — అప్పుడు నాలాంటి స్త్రీకి...అందునా అందాన్ని చూచుకొని విర్రవీగే నాలాంటిదానికి— మీమీద వెగటు భావం ఏర్పడటానికి అంతకు మించిన కారణం ఇంకేం కావాలి?' అన్నది చాలా చిన్నగా— ఏదో తప్పుచేసి క్షమాపణ కోరుకుంటున్నదానిలా.


ఆమె కళ్లు కావాలని మూసుకున్నది.

శకుంతల పక్కమీద పక్కగా జారవిడిచిన చేతిని రాజేశ్వరి పట్టుకొని గట్టిగా నొక్కింది.

వింతగా శకుంతల రాజేశ్వరి మొఖంలోకి చూచింది.

రాజేశ్వరి చూపులు వెన్నెలలా — చల్లగా, మంచులా — ఆమెమీద కురుస్తున్నాయి.

(ఇంకా ఉంది)



ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

ఎస్. హెచ్, కోవెలకుంట్ల

దేవుడున్నాడని మనం, లేడని ఇంగ్లీషోళ్ల వాదం. ఎవరిది నిజమండీ ?

ఇంగ్లీషోళ్లలో కూడా మనవాళ్ల లోలగానే దేవుడు లేడనేవాళ్లు కొందరే. దేవుడు ఉన్నాడా? లేడా? అన్న విమర్శ అంత సులభంగా తేలిపోయేదికాదు.

రాజశ్రీ, మిర్యాలగూడ

భార్యాపిల్లలు లేకుండా మానవుడు బ్రతకలేడా ?

మహారాజులా బ్రతక్కలడు. బ్రతకడానికి ఏం వాళ్లేం అడ్డా?

ఏ. వి, ఏ. పి, పెదపట్నంలంక

ప్రశ్నావళికి కార్డులు వెయ్యకూడదా?

ఎందుకు వేయకూడదు! కార్డయినా కవరయినా ఒకటే. రాటేసులో మీ లేఖ వచ్చేసరికి లేటు కావచ్చుగాని, మరెందుకూ మీకు జవాబు రాకుండా ఉండదు!

బి జె. ఆర్. తాళ్ల ప్రొద్దుటూరు

దేవునికి మానవునికి కల సంబంధమేమిటి ?

మానవుడు నిరాశా పీడితుడై, అందర్నీ ఆడిపోసుకోవాలని అనిపించినప్పుడు... ఏ "ఒక్కణ్ణీ" ఆడిపోసుకుంటే చాలో అతగాడే దేవుడు. ఇప్పుడూహించలేరా—ఇరువురి సంబంధం?

కె. ఆర్. కె, గుడివాడ

ఇదే పత్రికలో కొద్ది సంవత్సరాల క్రిందట మనమూ మన దేహస్థితి అనే విషయంపై సీరియల్ ప్రచురింపబడింది. దాని రచయిత బహుశ గాలి బాల సుందరరావుగా రనుకుంటాను. వారు ప్రాక్టీసు చేస్తున్న డాక్టరా? లేక అది బిరుదు మాత్రమేనా ?

వారు ప్రాక్టీసు చేస్తున్న డాక్టరుగారే వృత్తిరీత్యా వైద్యులు ఉట్టి బిరుదాంకితులు కడు!

ఆర్. ఎస్ పి, చీరాల

ఏమండీ రామలక్ష్మిగారూ, మనం బజారులో వెడుతున్నప్పుడు కొంతమంది ఎవరైనా పెద్దలు కనబడితే రెండు చేతులు కలిపి నమస్కరిస్తారు. దేవుని గుడిలో కూడా అదేవిధంగా నమస్కరిస్తారు. మరి ఆ పెద్దమనుషులకు దేవునికి తేడా ఏమిటి ?

పెద్దలు దైవ స్వరూపులని భావించేవారే అలా, చేతులు జోడించి నమస్కరిస్తుంటారు బాబూ, ఈ రోజుల్లో కుర్రాళ్లు పిన్నా పెద్దా తేడా గమనిస్తున్నట్లు లేదు. 'హై' అంటూ వో వెకిలి నవ్వు పడేస్తారు అది కుర్రకారు కలుసుకున్నప్పుడైతే ఫరవాలేదు. పెద్దలపట్ల అలా ప్రవర్తించడం ఎబ్బెట్టుగా ఉంటుంది.

బ్రహ్మవిష్ణుమహేశ్వరులు, పరలోకం

డియర్ రామలక్ష్మిగారూ, ఆడదాని హృదయం 'కవికలం' విధివిలాసం ఈ మూడింటినీ అర్థం చేసుకోవడం అంత సులభం కాదంటాను. మరి మీరేమంటారు ?

వో పరలోకమందున్న జగత్పితా! తమకే బోధపడని విషయం కదా! నన్నడగడం ఏమిటి?... అయినా మీ పరలోకానికి పోస్టు ముద్ర శ్రీకాకుళమా ఏం?!

కె. వి. జి. పెరికేగూడెం

వివాహిత జీవితంమీద ఎన్నో కలలు కన్న స్త్రీ వివాహం జరిగిన మర్నాడు నుంచే అసహ్యించుకొంటూ అనుక్షణం అపార్థం చేసుకొంటూ ..ప్రతి నిముషం క్రూరంగా హింసించే భర్తను...

మీదంతా మరీ విపరీతంగా ఉంది! వూహాలోకాలకు వాస్తవ జీవితానికీ తేడా ఉండవచ్చు. భార్యా భర్తలమధ్య అభిరుచులు విభిన్నంగా ఉండవచ్చు. అంతమాత్రంచేత సంసారం మీ విపరీతపు టూహల్లాగా ఉండదు. స్త్రీకి ప్రేమకు ప్రాధాన్యం హృదయం అనిపిస్తే పురుషునికి ప్రేమ ప్రముఖంగా శారీరకమైనదిగా, అనుభవైక వేద్యంగా తోస్తుంది. వైవాహిక జీవితపు తొలి రోజులలో యీ విషయంలో భార్యా భర్తల అభిరుచులలో ఏకీభావం ఏర్పరచుకుంటే—ఏ గొడవా లేదు.

సి. ఏ. ఎస్, సికింద్రాబాదు

పెన్ ఫ్రెండ్సు కావాలంటే ఎవరికి వ్రాస్తే తెలుస్తుంది ? పేపర్లో ఎడ్వర్టైజ్‌మెంట్లు పడుతున్నా నాకు వాటి మీద నమ్మకం కుదరడం లేదు. ప్లీజ్ చెప్పరూ ?

యదాలాపంగా స్నేహాలు కుదిరి పెంపొందాలే గాని, 'నా అభిరుచు లివి. మీవేమిటి? అంటూ కలం స్నేహం ప్రారంభిస్తే—అది మూడునాళ్లలో ముగియనూ వచ్చు. అసభ్య రచనా వ్యాసంగానికి కక్కుర్తి మనుషులు దిగనూవచ్చు!..... మీరంగారు కదా అని నాకు తెలిసిన నాలుగు విశ్రమ లిచ్చేస్తే వనుకుంటే—మీరుట్టి అమాయకులై ఉండాలి.

కె. హెచ్. కె, నర్సీపట్నం

కవి అంటే ఎవరు? రచనలు దేనికి ప్రతిబింబాలు ?

కవిత్వం రాసేవాణ్ణి కవి అనేవారిదివరకు ఆ నిర్వచనం పాతబడింది. వివాదాలూ, తమకున్న ఆవేశ కావేషాలూ ప్రదర్శించి 'ఏంటారా? చస్తారా. అని బెదరింపులు యీరోజు కవిత్వంగా చెలామణి అవుతున్నాయి. ఇక రచన—పూర్వం కవిగారి మానసిక ఆందోళనలవి, ఆశలవి వూహా కల్పనలవి, అంతెందుకు? అతగాడు కట్టిన కట్టదలచిన గాలి మేడలవి ప్రతిబింబించేవి. నాటి మానవునివట్ల అతగాడి అభిమానం ఆవేశం, కోపం, తాపం ప్రతిబింబించేవి. కాని ఇప్పు డలాంటివి కవిత్వం' కాదు. తుపాకి ట్రిగ్గర్పై వేలుంచి అరిచే అరుపులు, దంపాదాక్షిణ్యాలని సజీవ సమాధిచేసి నమ్మిన మార్క్సు బాటపై ఎయివించటు మొక్కటే సరైనదారని అరిచే వెర్రివారి గుడ్డి ధోరణిమాత్రమే ప్రతిబింబిస్తున్నాయనడం—సాహసమే అయినా సత్యదూరం అనలేరు మీరు. అవునా?

పి. వి. ఎల్, పెదరావూరు

రైటింగు అందంగా ఉంటే తప్పు కథలుబాగున్నా అర్థమయ్యేలాగున్నా ప్రచురించరటగా ? ఎందువేతనంటారు ?

అది శుద్ధ అబద్ధం. అదే నిజమైతే యీనాడు ప్రముఖులైన ఎందరో రచయితలు మరుగునపడి ఉండేవారే! ప్రచురణ యోగ్యతని చేతివ్రాత నిర్ణయించదు సోదరీ, మీ రచనే నిర్ణయిస్తుంది.

కె. ఆర్. బి. కాజూరు

అసలు దేవుడున్నాడంటే మీరు నమ్ముతారా ?

నమ్మకపోతే ఎలా...?

కె ఆర్. ఎస్, తిరుచ్చి

స్త్రీలకుకూడ సమాన హక్కులు కావాలనడమూ, బస్సుల్లోనూ రైళ్లలోను కళాశాలలయందు మాత్రం ప్రత్యేక స్థలం కావాల ఎందుకో ? మగవారి పక్కన కూర్చుంటే తప్పామరి? ఏమో ?

మగవారిపక్కన కూర్చుంటే తప్పుకాదు కలిసి ప్రయాణంచేస్తే నామోషీకాదు. 'ఇంతమందిలో నవ్వనుకోరు' అన్నట్టు కొందరు వయస్సు మళ్లిన పెద్దలు కూడా అమ్మాయిలని తోసుకుంటూ, అసభ్యంగా ప్రవర్తిస్తారు. సమాన హక్కులిచ్చినంతమాత్రాన స్త్రీని గౌరవంగా చూడాలని లేదా ఏం? శారీరకంగా కొన్నిట అబల కనుక స్త్రీపట్ల అనాదినుంచీ మగవాడు పిహార్లీ ప్రదర్శిస్తూ వచ్చేవాడు. ఈ తరం వారిలో దెక్కడం మినహా షివాలీ చూపించడం కన్పించదు! ●

తెలుగు వారికి భారతి



కుమార ప్రసాద్, నల్లపాడు

మీ గురించి ఆంధ్రసచిత్ర వారపత్రికలో చదివి మీకు సంస్కృతం వచ్చునని తెలుసుకున్నాను. నేను మీ యింటికి వస్తే మీతో సంస్కృతంలో సంభాషించడానికి సాధ్యపడుతుందంటారా?

ఏ. ఎస్. కానీ నేను మీకు దొరకాలిగా; నేను మద్రాసు, బొంబాయి, మైసూరు, హైద్రాబాదు చిత్రాల్లో నటిస్తున్నానుగా. మరి నేను యింట్లో దొరకడం బహుకష్టం.

కె. సి., తాడేపల్లిగూడెం

మీకు ఏ సినిమాలోనైనా నిర్మాత మీ కంటె పొట్టిగానున్న నటుడ్ని హీరోగా సెలెక్టు చేస్తే మీరేం చేస్తారు?

నేనేం చేస్తాను. ఆయన ప్రక్కన నటిస్తాను అంతే.

ఎస్. విఠల్, కూచనపల్లి

మోడరన్ సిస్టర్, సినిమాల్లో సెక్సుపై మీ ఉద్దేశ్యం?

సెక్స్ కల్పించేంతగా సెక్సు పెరిగిపోతుందంటున్నారు కొంతమంది – నాకు దాన్ని గురించి వివరించే వయస్సు లేదు జిమా బ్రదర్!

కొనేనాగ వెంకట ఆంజనేయులు, ఏలూరు

ప్రౌఢగా అప్సర్ స్టైలాబ్‌లో చిత్రంలో మీరే మీ డైలాగులు మాట్లాడారా?

లేక మీరు మాట్లాడినట్లు కలగన్నారా?

డి. కృష్ణ, ప్రొద్దుటూరు

1969 సంవత్సరములో మీరు మరచిపోలేని ముఖ్యంఘటన ఏది?

నాకు వివిధభాషా చిత్రాల్లో నాయికపాత్ర లభించడమే.

మాపెండ్ల సంజీవరెడ్డి, ఖమ్మం

మీరు జమ్మం ఆర్ట్స్ దినోత్సవానికి వచ్చినప్పుడు, రామారాయుడుగారు మాట్లాడమంగా '–నమస్కారం' అని మాట్లాడటం మానేశారు. ఆ 'మస్కా' ఏమిటో చెప్పండి?

మీ అందరి సమక్షంలో నిలబడి వున్నప్పుడు, నా మనస్సు బ్రహ్మానందంతో నిండిపోయింది. మాట రాలేక పోయింది. నోరు నమస్కారం అని మాత్రం అనగలిగింది. ఇది 'మస్కా' అనుకుంటే ఎలా!

ఓ. హరినాథరావు, రాయచోటి

తెలుగు మాట్లాడటం వచ్చాండి? తెలుగుచిత్రాల్లో మీకు డబ్బింగు ఎవరు పలుకుతున్నారు?

శుద్ధ తెలుగు రాకపోయినా, సినిమా డైలాగులు పలికేంత ప్రవేశం వుంది. నా డైలాగులను నేనే మాట్లాడుతున్నాను.

'నటన' అంటే మీ అభిప్రాయం?

సహజత్వానికి మరీ దగ్గరగానూ కాకుండా, దూరంగానూ లేకుండా వుండేదాన్నే "నటన" అంటాను.

పి. వి. మహేశ్వరరావు, ముసగపాక

తోడబుట్టిన వారి ప్రేమ, అనురాగం ఎంత గొప్పదని?

నీడలాగా వెంటాడే ప్రగాఢమయిన అనుబంధమే తోడబుట్టిన వారియొక్క అనురాగం.

కె. చంద్రశేఖర్, కడప

మీరు నటించే 'మేజర్ చంద్రకాంత్' చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు ఏమౌతారు కావాలి? నాగేశ్వరరావు పేరు ఏమవుతారు?

నాకు "మావారు" కావాలి; ఆయన పేరు రవి.

ఓ అప్పారావు, తాడేపల్లిగూడెం

భారతిగారు, ముఖ్యంగా స్త్రీ కోరుకునేదేమిటి?

స్త్రీకి శీలం, సహనం చాలా ముఖ్యంగా బట్టి ఆవిడ వాటినే కోరుకుంటుంది.

పి. వెంకట్, నర్సపేట

తెరమీద ఆదర్శాలు, మీరు మీ నిజ జీవితంలో ఎంతవరకు ఆచరిస్తున్నారు?

ఆదర్శాలు మంచివయితే ఎవరు చెప్పినా, ఎక్కడవారైనా ఆచరించే అలవాటు నాకు పుట్టుకతోనే వచ్చింది. ●

ఆంధ్ర సచిత్ర వారపత్రిక–సింథాల్ పోటీ గడువు తేదీ పొడిగించమని కొందరు కోరటం చేత దానిని 28-2-1970 నుంచి 7-3-1970 వరకూ పొడిగిస్తున్నాము. (సం)

సినిమా



'పెళ్ళిసంబంధం'లో వాణిశ్రీ, కృష్ణ.

విదేశాలు తిరిగివచ్చిన రామారావుకి సన్మానం

శ్రీ ఎన్ టి రామారావు బహుముఖ ప్రజ్ఞావంతుడు, అందంలో మన్మథునితో, చదువులో బృహస్పతితో రామారావును పోల్చవచ్చు ఆయనకి 'వజ్రాయుధం' పత్రికలో చక్కటి రచనలను వ్రాయడం అలవాటు 'వజ్రాయుధం' పత్రికా సంపాదకుడు ధూళిపాళ అభిమానాన్ని ఆయన కుమార్తె సరోజాదేవి ప్రేమానురాగాన్ని చూరగొన్నాడు. సరోజాదేవిని గాఢంగా ప్రేమించాడు ఆమెను తన అర్ధాంగి చేసుకోవాలనుకున్నాడు. రామారావు సరోజాదేవిల ప్రేమ పండబోయే తరుణంలో, శ్రీ ఎన్ టి ఆర్ విదేశాలకు వెళ్ళవలసి వచ్చింది ఆయన విదేశపర్యటన పూర్తిచేసి స్వదేశానికి రాగానే, తన ప్రియురాలు 'ఇక లేదు, రాదు' అన్న వార్త ఆయన్ను కృంగదీసింది గృహోన్ముఖుడయిన శ్రీ రామారావుకు స్వాగతసభలో ఘన సన్మానం యేర్పాటు చేసారు సన్మానం జరుగుతున్న ప్రతిక్షణం తన ప్రేయసితో గడిపిన మధురక్షణాలే జ్ఞాపకానికి వచ్చాయి. ఆ వేళలో శ్రీ రామారావు అనుభవించిన ప్రతిగడియ మనస్సును ఆరాటపరచింది

'ఎంతరాత్రి గుండెనాది
ఎప్పుడూ బ్రతుకునాది
సగము మేను తెగినదాది
శ్వాసపడ లేకున్నది'

అంటూ ఎన్నో తాను నిందించుకున్నాడు ఈ హృదయాన్ని కదిలించే సన్నివేశాన్ని దర్శకుడు శ్రీ కామేశ్వరరావు 'మాయని మమత' చిత్రానికిగాను ఎ వి ఎం. స్టుడియోలో చిత్రీకరించారు

శ్రీ బాపయ్య వంతులు నిర్మిస్తున్న 'మాయనిమమత' చిత్రంలో వాసవదత్త దృశ్యనాటిక ప్రత్యేక ఆకర్షణగా వుండడమే గాక, చిత్రకథకు __ అవినాభావ



'అలీబాబా నలభై దొంగలు'లో: రామారావు, జయలలిత.



"మూగప్రేమ"లో విజయలలిత, శోభన్ బాబు.

సంబంధం కల్గివుండడమే విశేషం. శ్రీ ఎస్. ఎల్. ఎస్ శాస్త్రి నిర్మాణ నిర్వహణలో రూపొందించ బడుతున్న 'మాయని మమత' చిత్రానికి సూరి మాటలను, అశ్వద్థామ సంగీతాన్ని, కృష్ణ శిల్పాన్ని, మార్తాండ్ కూర్పును, శ్రీనాథరావు, పంతులు ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు ఈ చిత్రంలో కని

సినిమా

పించే ప్రధాన పాత్రలను ఎన్ టి. రామారావు, సరోజాదేవి, శోభన్‌బాబు, లక్ష్మి, నాగభూషణం, రుక్మిణి, రాజబాబు, రమాప్రభ, త్యాగరాజు, ముక్కామల, శ్రీనాథరావు, హేమలత, సాక్షి రంగారావు, సారథిగార్లు పోషిస్తున్నారు ఈ

సినిమా డైరి

● ప్రొడ్యూసర్స్ కంబైన్స్ (జెమినీ) షూటింగు ఫిబ్రవరి 15 నుండి 19 వరకు ఎస్ ఎల్ పుల్లయ్య దర్శకత్వంలో వారి స్వంత స్టుడియోలో జరిగింది నాగేశ్వరరావు, వాణిశ్రీ, శోభన్‌బాబులు పాల్గొన్నారు

● మురుగన్ బ్రదర్స్ (ఎం వి ఎం) "చిట్టిచెల్లెలు"షూటింగు ఫిబ్రవరి 15 నుండి 20 వరకు కృష్ణన్ దర్శకత్వంలో వారి స్వంత స్టుడియోలో జరిగింది ఎన్ టి రామారావు, వాణిశ్రీ, హరనాథ్‌లు పాల్గొన్నారు

● డి రామానాయుడు తమిళంలో నిర్మిస్తున్న "నమ్మకు కళండైగళ్" షూటింగు సాతనూరులో ఫిబ్రవరి 16, 17 తేదీల్లో జరిగింది శ్రీ కాంత్ దర్శకత్వంలో జయ శంకర్, వెన్నిర ఆడై నిర్మల నటించారు

● రవిచిత్ర "పగసాధిస్తా" షూటింగు కుటుంబరావు నిర్దేశకత్వంలో గోల్డెన్‌లో ఫిబ్రవరి 12 నుండి 19 వరకు జరిగింది కృష్ణ, విజయనిర్మల, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

● రాజేంద్ర ఆర్ట్‌పిక్చర్స్ "విజయం మనదే" షూటింగు వాహినిలో ఫిబ్రవరి 15 న ప్రారంభమైంది బి విఠలాచార్య దర్శకత్వంలో ఎన్ టి రామారావు, సరోజాదేవి, దేవిక, సత్యనారాయణలు పాల్గొన్నారు

● జయలక్ష్మి ఆర్ట్స్ "తాళిబొట్టు" అవుట్‌డోర్ షూటింగు ఫిబ్రవరి 17, 18 తేదుల్లో ఆచార్య ఆత్రేయగారి యింటి వద్ద జరిగింది. మాధవరావు దర్శకత్వంలో కృష్ణ, కృష్ణంరాజు, విజయనిర్మల, రాజబాబు, రమాప్రభలు నటించారు.

చిత్రానికి ఆంధ్రా, సీడెడ్‌కు పూర్ణా పిక్చర్సు, నిజామ్‌కు ఉషాఫిలింస్ పంపిణీ దారులు

● ● ●

శ్రీ రామకృష్ణా అండ్ ఎన్ ఎ టి. కంబైన్స్ నిర్మించనున్న 'కోడలు దిద్దిన కాపురం' చిత్రాన్ని శ్రీ యోగానంద్ డైరెక్టు చేస్తారు శ్రీ ఎన్ టి రామారావు కథానాయక పాత్రను పోషించే ఈచిత్రంలో కనిపించనున్న ముఖ్య భూమికలను పెద్ద తారాగణం నిర్వహించగలరని తెలుస్తోంది మాటల విభాగాన్ని సముద్రాల రామానుజాచార్య సంగీత శాఖాన్ని టి వి రాజు నిర్వహించగల ఈ సాంఘికాన్ని శ్రీ త్రివిక్రమరావు నిర్మిస్తారు.

కుత్రాలంలో
కె. ఆర్ విజయని
తలుసుకున్న హరనాథ్

కుత్రాలం వెళ్ళిన హరనాథ్, అక్కడి జలపాతంలో స్నానం చేస్తున్న కె ఆర్ విజయను చూశాడు ఆమె కూడా హరనాథ్‌వంకే తదేకంగా చూసింది. ఇద్దరి కళ్ళూ మాట్లాడుకున్నాయి మనస్సులు దోబూచులాడాయి. యౌవ్వనోద్రేకంలో విజయ, హరనాథ్ సాన్నిధ్యంలో మైమరచి పోయి అతని పూరు, వాడ స్థితిగతులేమిటని అడగలేక పోయింది హరనాథ్ ఆమెలో తియ్యటి కోర్కెలను రేపాడు ఒకరోజు తన మాటు కేను తీసుకుని బయల్దేరాడు

హరనాథ్: ట్రెయిన్‌కు టైం అయింది మరి నేను వెళ్ళిరానా?

విజయ ఏమిటండీ యింత హడావిడి? రేపు వెళ్ళండి

హరనాథ్: రోజూ యిదే పాటపాడు తున్నావుగా ఇలాగయితే నేను వెళ్ళడం ఎలా చెప్పు?

విజయ మిమ్మల్ని విడచి వుండలేనుగా మీతోనే వుండాలనేగా

హరనాథ్: ఇక్కడే వుండిపోతే మన పెళ్ళి మాటేమిటి?

విజయ పెళ్ళి జరగాలంటే, మనం విడిపోవాలా?

హరనాథ్: 'ఎడబాటు'లో ఒక ప్రత్యేక

ఆనందం వుంటదని నీకు తెలియదా? ఒట్టి పిచ్చిపిల్లలా వున్నావే

- విజయ: ఏమో మిమ్మల్ని వదలి వుండలేకపోతున్నాను ఒకక్షణం ఒక యుగంలాగా వుంటుంది.

హరనాథ్: మరి నేనుమాత్రం నిన్ను వదలివుండగలనా ప్రియా?

విజయ: తెలిస్తే వెళ్తానంటున్నారా?

హరనాథ్: వెంటనే వచ్చేస్తాగ అటు వెళ్ళినట్టే వెళ్ళి యిటువచ్చి నిన్ను చేరుకుంటానుగా. దిగులుపడకు వెంటనే వస్తానే అంటూ కె ఆర్ విజయను ఓదార్చి, హరనాథ్ తన వూరికి ప్రయాణమయ్యాడు ఈసన్నివేశాన్ని నటి వాసంతి నిర్మిస్తున్న 'భలేపాప' చిత్రంలో చూస్తారు

శ్రీ కల్పనాలయ నిర్మించే 'భలేపాప' చిత్రం పదమూడురీళ్ళు పూర్తయింది. అఖిలభారత ఉత్తమ బాలనటిగ నిర్ణయింపబడ్డ బేబిరాణి 'భలేపాప'గా కనిపిస్తుంది ఈ చిత్రానికి ఎ వి ఎం సుదర్శనం మధురాతి మధురమయిన మ్యూజిక్కును సమకూరుస్తున్నారు శ్రీ ఆరుద్ర మాటలను, రాజేంద్ర కుమార్ శిల్పాన్ని, ఓ ఎస్ ఆర్ ఆంజనేయులు సహకార దర్శకత్వాన్ని నిర్వహించే ఈ చిత్రం శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రంలో అగుపించే ప్రధానపాత్రలను ఎస్వీ రంగారావు, హరనాథ్, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, కె వి చలం, ప్రసాద్, కొండలరావు, అల్లు రామలింగయ్య, కె ఆర్ విజయ, జోతిలక్ష్మి, విజయలలిత, రాధాకుమారి, బేబిరాణి ధరిస్తున్నారు

*　　　　*

గౌతం పిక్చర్స్ భారీయెత్తున నిర్మిస్తున్న 'ఆలీబాబా నలభై దొంగలు' చిత్రానికి సంబంధించిన పాటల రికార్డులు ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదలయ్యాయి. ముఖ్యంగా నటి జయలలిత విరహగీతికను జనం బాగా కొంటున్నారట

కొత్త విషయాలతో కొత్త ఆలీబాబా

ఇంతకుముందు 'ఆలీబాబా' చిత్రాన్ని మనం చూచాం కాని యిందులో అనేకానేక క్రొత్త విషయాలను కథకుడు శ్రీ సరసరాజు జోడించి కథలో కొత్తదనాన్ని తీసుకొచ్చారు దర్శకుడు శ్రీ విఠలాచార్య అన్ని తరగతుల ప్రేక్షకులకు నచ్చేవిధంగా సన్నివేశాలను చిత్రీకరించారు ఆలీబాబా పాత్రను శ్రీ రామారావు, మార్జియానా భూమికను జయలలిత, నూనె వ్యాపారి వేషాన్ని సత్యనారాయణ, ఆలీబాబా అగ్రజుని పాత్రను నాగభూషణం నిర్వహించిన ఈ చిత్రాన్ని శ్రీ రామబ్రహ్మం నిర్మించారు. సంగీతాన్ని శ్రీ ఘంటసాల సమకూర్చారు. ఈ సాహసోపేత జానపద చిత్రాన్ని ఆంధ్రాలో గౌతమీ పిక్చర్స్, సీడెడ్‌లో విజయపిక్చర్స్ విడుదల చేస్తారు ఏప్రిల్ రెండవవారంలో విడుదల కాగలదని తెలుస్తుంది

జగపతి ఆర్టు పిక్చర్స్ 'దసరా



'మా మంచి అక్కయ్య'లో రాజ్‌బాబు, రాజశ్రీ



'జైజవాన్'లో కృష్ణంరాజు, డి. వరలక్ష్మి.



'మాయని మమత'లో నాగభూషణం, లక్ష్మి, రాజ్ బాబు.

బుల్లోడు' షూటింగు ఫిబ్రవరిలో ప్రారంభం కాగలదని వ్రాశాను కానీ షూటింగు కార్యక్రమం మార్చి ఆఖరున మొదలు అవుతుందని నిర్మాత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ వెల్లడించారు ఫిబ్రవరి మొదటివారంలో చిత్రానికి సంబంధించిన పాటల కంపోజింగ్ హైద్రాబాదులో జరిగింది పాటల రికార్డింగు మార్చి 2 నుండి 12 వరకు మద్రాసులో జరుగుతుంది 'దసరాబుల్లోడు' చిత్రంలో ఎనిమిది పాటలున్నట్లు చెప్పారు మార్చి వెలాఖరున అవుట్‌డోర్‌తో షూటింగు ప్రారంభిస్తామని ఆయన వివరించారు.

'దసరాబుల్లోడు' చిత్రానికి

సినిమా

శ్రీ ఆత్రేయ మాటలను కె. వి. మహాదేవన్ మ్యూజిక్కును సమకూరుస్తున్నారు. శ్రీయుతులు నాగేశ్వరరావు, ఎస్వీ రంగారావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, చంద్రకళ, అంజలీదేవి, సూర్యకాంతం ప్రధానపాత్రలను పోషించే ఈ గ్రామీణ జీవితానికి సంబంధించిన చిత్రానికి వెంకటరత్నం ఛాయాగ్రహణాన్ని జి. వి. సుబ్బారావు శిల్పాన్ని నిర్వహిస్తారు

* * *

ప్రొడ్యూసర్స్ కంబైన్స్ (జెమినీ)



"అఖండుడు"లో రాజబాబు, రమాప్రభ.

నిర్మిస్తున్న తెలుగు ఈస్ట్‌మన్‌కలర్ చిత్రంలో వాణిశ్రీ ఒకే స్వరూపం కల్గిన రెండు విభిన్న మనస్తత్వాలు గల్గిన పాత్రలను పోషిస్తూంది ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు కథానాయకుడు. ఈ చిత్రం కన్నడంలో ('కప్పు బెళుపు') విశేష ప్రజాదరణ పొందింది కన్నడభాషలో కల్పన (తెలుగులో వాణిశ్రీ) నటించింది కన్నడ చిత్ర విజయానికి దోహదకారిఅయిన శ్రీ ఎస్. ఆర్. పుట్టన్న తెలుగు చిత్రాన్నికూడా

మీకు తెలుసా?

హాలీవుడ్ నటుడు ఓమర్ షరీఫ్‌కు పేకాటలో మంచి ప్రావీణ్యం ఉందట 'బ్రిడ్జి' ఆట ఎక్కడజరిగినా ఆయన తప్పనిసరిగా పాల్గొంటాడట

రష్యాలో చక్కటి స్టుడియోలు వున్నాయి. అందమయిన నటీమణులు వున్నారు కానీ అక్కడి ప్రజలు స్టుడియోలనో లేక సినిమా తారలనో చూడడానికి తహ తహలాడరట

నటుడు మకీలేడత్తు తన యింట్లోనే ఒక చిన్నసినిమా థియేటరును కట్టుకున్నారట. తను నిర్మించే చిత్రాలను, నటించే చిత్రాలను అక్కడే చూస్తారట

హిందీనటి మీనాకుమారి అవుట్‌డోర్ షూటింగులకు వెళ్ళినప్పుడల్లా అక్కడదొరికే రకరకాలయిన రాళ్ళను సేకరిస్తుందట

డైరెక్టు చేస్తున్నారు ఈ చిత్రంలోని ప్రసన్నకుని పాత్రను శోభన్‌బాబు ధరిస్తున్నారు తెలుగుచిత్రానికి శ్రీ సదవరాజు సంభాషణలను, రాజేశ్వరరావు సంగీతాన్ని సమకూరుస్తున్నారు చిత్రం యిప్పటికి పదిరీళ్ళు తయారైంది

మాతృదేవత శతదినోత్సవం

పూర్ణా ఉద్భవిస్తారు 'మాతృదేవత' చిత్రం రెండు కేంద్రాలలో నూరు రోజులు ప్రదర్శింపబడింది శతదినోత్సవ పండుగ మద్రాసు న్యూ వుడ్‌లాండ్స్‌లో

వైభవంగా జరిగింది. 'మాతృదేవత'కు స్విచ్ ఆన్‌చేసిన శ్రీ ఎం జి రామచంద్రన్ చేతిమీదుగా బహుమతి ప్రదానం జరగడం గమనించదగ్గ విషయం. ఈ సభకు శ్రీ పి పుల్లయ్య అధ్యక్షత వహిస్తూ, శ్రీమతి సావిత్రియొక్క దర్శకత్వపు ప్రతిభను ప్రశంసించారు ముఖ్యనటుడు శ్రీ ఎన్ టి రామారావు మాట్లాడుతూ 'శ్రీ ఎం జి ఆర్ మహోన్నతవ్యక్తి. ఆయన్ను చూచి మనం



'భలే పాప'లో జ్యోతిలక్ష్మి.

నేర్చుకోవలసింది యెంతోవుంది కళను రాజకీయాలతో సమన్వయపరచిన వుత్తమ కళాకారుడు 'మాతృదేవత' పిక్చర్ని డైరెక్టు చేస్తున్నాను, నా పిక్చరులో మీరు యాక్టువేసి పెట్టాలి' అని సావిత్రి నన్ను అడిగింది. నావల్ల మీకు యేదేని సహాయం కల్గుతుందనుకుంటే తప్పక చేస్తాను అని నటించడానికి అంగీకరించాను. ఆరోజే 'ఈ చిత్రం పందరోజులు



'కోటీశ్వరుడు'లో శివాజీ గణేశన్, జయలలిత.

ప్రదర్శింప బడుతుంది' అని ఆశీర్వదించాను' అని ప్రసంగించారు నటి, దర్శకురాలు శ్రీమతి సావిత్రి 'తనకు శ్రీ రామారావు యెలా సహాయపడిందీ, ఎలా తన్ను ప్రోత్సహించినదీ వివరించి, ముమ్ముందు మహిళాలోకానికి వుపయోగపడే చిత్రాలను నిర్మించడానికి శాయశక్తులా ప్రయత్నించగలనని హామీ యిచ్చారు 'నిర్మాతలు నటీనటులు, సాంకేతిక వర్గం నాకు అన్నివిధాలా సహాయపడి 'మాతృదేవత'ను సర్వజనరంజకంగా నిర్మించడానికి తోడ్పడ్డారు మేమంతా ఒక వుమ్మడి కుటుంబంలోని వ్యక్తులుగా మసిలాం' అన్నారు. శ్రీ నాగభూషణం, శోభన్‌బాబు, చంద్రకళ, ఎం ఎస్, రెడ్డి, దాశరధి ప్రభృతులు వుచితరీతిగా మాట్లాడారు 'మాతృదేవత' చిత్రాన్ని అట్లూరి పూర్ణచంద్రరావు, ఎం చంద్రశేఖర్, బసవయ్యగార్లు నిర్మించారు పూర్ణాపిక్చర్స్ శ్రీ బి. కామరాజు పంపిణీదార్లు.

పవిత్ర భావాన్ని

ఇతి వృత్తంగా కలిగిన చిత్రం

స్త్రీ పరబ్రహ్మ స్వరూపిణి, స్త్రీకి మాంగల్యమే శ్రీరామరక్ష! ఆవిడ సహన



'విధివిలాసం'లో కృష్ణ, మాస్టర్ రాము, విజయనిర్మల, నాగయ్య.



మదరాసులోని పార్థసారధిస్వామి సభవారు త్యాగరాయ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వీణకచేరిలో సభికులని ముగ్ధులని చేసిన చిరంజీవి గాయత్రి.



ఆంధ్రనాటక చరిత్ర ఆవిష్కరణ సందర్భంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ శివాజీగణేశన్, రచయిత శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, చి రేణుక



'జైజవాన్'లో సూర్యకాంతం, పద్మనాభం, లిల్లి

సినిమా

శీల: మాతృమూర్తి: స్త్రీలో దైవత్వం వుంది స్త్రీకి ఓపిక పుట్టుకతో వచ్చిన విద్య ఆమెకు ఆభరణాలపైన, అలంకారాలపైన మోజు వుండడానికి కారణం తన భర్తను సంతోషపెట్టాలనే వుద్దేశ్యమే కుటుంబ గౌరవ మర్యాదలను పరిరక్షించే శక్తి స్త్రీ ఒక్కతెకే వుంది. ఆమె ఆరాటపడుతూ, ఆవేదనపడుతూ అన్ని కష్టాలను ఓర్చుకుంటూ, తన చూపులో చల్లదనాన్ని, మాటలో మెత్తదనాన్ని ప్రదర్శిస్తుంది అలాంటి స్త్రీని కాపాడవలసిన బరువు, బాధ్యతలు భగవంతుడిపైన వున్నాయి ఆమె మొరను సర్వేశ్వరుడు ఆలకించాలి ఆమె మాంగల్యాన్ని పది కాలాలపాటు పరిరక్షించాలి. మగవాడి అన్యాయాలకు, అక్రమ చర్యలకు ఆడదాన్ని బలిచెయ్యడం భగవంతుడికి శ్రేయస్కరం కాదు ప్రతి స్త్రీకి 'తాళిబొట్టు' లక్షమంది ముత్తయిదువులు పెట్టిన 'కుంకుమబొట్టు.' ఈ పవిత్ర భావాన్ని ఇతివృత్తంగా గొన్న చక్కటి నీతిదాయమయిన చిత్రమే శ్రీ కె విశ్వనాథరాజా సమర్పించు 'తాళిబొట్టు'

ప్రముఖ దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు వద్ద అనేక బాక్సాఫీస్ చిత్రాలకు సహాయకుడిగా పనిచేసిన టి మాధవరావు దర్శకత్వం నెరపిన మొదటి చిత్రమే 'తాళిబొట్టు' శ్రీ కె. వెంకట్రావు రాజు నిర్మించిన 'తాళిబొట్టు' చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలు, పాటలు వ్రాసారు సంగీతాన్ని మహదేవన్, ఛాయను ఎం కె రాజా, నృత్యాలను హీరాలాల్, కూర్పును గోపాలరావు నిర్వహించిన ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను 'కృష్ణ, కృష్ణంరాజు, రాజబాబు, నాగయ్య, సాక్షి రంగారావు, పెరుమాళ్ళు, విజయనిర్మల, విజయలలిత, జ్యోతిలక్ష్మి, సూర్యకాంతం రమాప్రభ, రాధాకుమారి, బాలయ్య పోషించారు ఈ చిత్రానికి పూర్ణా పంపిణీదారు

—శ్రీనివాస్

పుస్తకాలు

పరమార్థ ప్రసంగం

రచయిత: శ్రీ ద్విభాష్యం. వెంకట సూర్యనారాయణమూర్తి, క్రౌను సైజు 48+240 పుటలు. అమూల్యం. ప్రతులకు— రచయిత— మేనేజింగ్ పార్టనర్, వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము చింతలూరు, తూర్పు గోదావరి జిల్లా.

చింతలూరిలోని ద్విభాష్యంవారి ఆయుర్వేదౌషధాలు ఆంధ్రప్రదేశమంతటా మంచి పేరు తెచ్చుకున్నవి. ఆయుర్వేద వైద్యం మూలంగా ప్రజాసేవ చేస్తున్నవీరు ఆధ్యాత్మికంగా కూడా ప్రజలకు ప్రబోధం చెయ్యడం మెచ్చుకోదగింది. రచయిత తండ్రిగారి వద్ద ఆయుర్వేద వైద్య రహస్యాలను ఆకళించుకోవడమే కాకుండా ప్రాచీన పద్ధతిలో విద్యాభ్యాసం చేసిన ప్రతిభావంతులు. తండ్రిగారి హెచ్చరిక ననుసరించి శ్రీ చిర్రావూరి లక్ష్మీనారాయణశాస్త్రిగారి వల్ల పురాణ శ్రవణం చేస్తూ ఎన్నో పరమార్థ విషయాలను గ్రహించి, వాటిని మననం చేసుకొనడానికి వ్రాసుకుంటూ వుండేవారట. ఆ వ్రాతలకే విపులంగా గ్రంథరూపాన్నిచ్చి ఈ పరమార్థ సంగ్రహాన్ని ప్రకటించారు. దీన్ని విక్రయించకుండా ఉచితంగా అర్హులకు ఇవ్వడం రచయిత ఉదారబుద్ధిని వ్యక్తపరుస్తున్నది.

ఏ విషయాన్నయినా సులభ పద్ధతిలో చెప్పకపోతే తల కెక్కడం కష్టం. అందులోనూ పరమార్థ విషయాలను గురించి ఇక చెప్ప నక్కరలేదు. దీన్ని గ్రహించే శ్రీ వేంకట సూర్యనారాయణమూర్తిగారు మిక్కిలి సులభమైన పద్ధతిలో సప్రమాణంగా, అవసరమైనచోట ఇతిహాసాలతో కూడా విషయాలను సంగ్రహపరిచారు. సంస్కృత శ్లోకాలను అక్కడక్కడ ఉదాహరించినా, అందరికీ అర్థమయేటట్లు అధికంగా శ్రీ పిశుపాటి చిదంబర శాస్త్రిగారి పద్మ పురాణంలోని పద్యాలను కూడా ఇవ్వడం ఒక విశేషమే.

ఈ గ్రంథంలో సుప్రసిద్ధ క్షేత్రాలయొక్కయు తీర్థముల యొక్కయు మహాత్మ్యం వివరించబడింది. పామరులకు కూడా సులభగ్రాహ్యమైనవది. కాశీ గయా ప్రయాగ కేదార రామేశ్వర, క్షేత్ర మహాత్మ్యాలూ, పితృభార్యా, సత్య తీర్థమహత్తులూ స్మరణ, పురాణ శ్రవణ, దాన ప్రయోజనాలూ జితేంద్రియత్వమూ అనే ఇందలి విషయాలు అందరూ తెలుసుకొన దగినవే! ఆర్ష విద్యావేత్తలైన శ్రీ ఉప్పులూరివారూ, శ్రీ జటావల్లభులవారూ, ఇచ్చిన ప్రశంసలూ, శ్రీ కామకోటి పీఠాధిపతుల శ్రీ ముఖమూ, శ్రీ వెంపరాలవారి విపులమైన ఉపోద్ఘాతమూ ఈ గ్రంథానికి మెరుగు పెడుతున్నాయి. మంచి కాగితాలపైని చక్కగా శ్రద్ధతో ముద్రించబడింది.

హాస్యసంజీవని

రచయిత: శ్రీ కందుకూరి—వీరేశలింగంపంతులు గారు క్రౌన్ సైజు 216 పేజీలు వెల 2 రూపాయలు. ప్రకాశకులు: యం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మదరాసు, సికింద్రాబాదు.

గత శతాబ్ది చివరిపాదంలో తెలుగు వాఙ్మయానికి బహుముఖాల సేవచేస్తూ, సంఘ సంస్కరణంలో ముందంజవేసి దారిచూపిన మహనీయులు శ్రీ వీరేశలింగంపంతులుగారు. ప్రజలలో గాఢంగా నాటుకొన్న అవినీతిని, మూఢ విశ్వాసాలనూ అర్థంలేని ఆచారాలనూ రూపుమాపే సంకల్పంతో ఆయన హాస్య గ్రంథ రచనకు పూనుకొన్నారు. తాము ప్రకటిస్తూవచ్చిన "హాస్య సంజీవని" పత్రికలో ప్రకటిస్తూ ప్రజలకు ఎంతో ప్రబోధం కలిగించారు. ఇవి ప్రచారానికి ఉద్దేశించబడినా, రసవంతాలయి జనులందరి ఆదరాన్ని చూరగొన్నవి. వాటిలో కొన్నిటిని తీసి, ఇప్పుడు ప్రకాశకులు దీన్ని ప్రకటిస్తున్నారు.

ఈ పుస్తకంలో నాలుగు ప్రహసనాలున్నవి. మొదటిది 'పెద్దయ్యగారి పెళ్లి' అని పేరుపడ్డ "బ్రాహ్మణ వివాహం" డెబ్బైయేళ్ల క్రిందటి రచన. ఇందులో అప్పుడు అమలులోవుండిన అతి బాల్య వివాహం, వృద్ధ వివాహం, కన్యాశుల్కం వేశ్యవాణి, వ్యభిచారం వివిధ పాత్రల చిత్రణ ద్వారా తీవ్రంగా విమర్శించబడినవి. 'వ్యవహార ధర్మబోధిని' అనే 'ప్లీడరు నాటకం'లో న్యాయమూర్తులూ న్యాయవాదులూ, వారి యేజంట్లూ గట్టి విమర్శకు పాలైనారు. అమాయక రైతుల దయనీయస్థితి కళ్ల యెదుట కనబడుతూవుంటుంది' మూడవదైన 'అపూర్వ బ్రహ్మచర్య ప్రహసనం.' లో ధనవంతుల అవినీతి, నౌకర్లపై అధికారం, భార్యవల్ల భయం రసవంతంగా వ్యక్తపరచబడ్డాయి. నీలికుండీలోపడి రంగుమారిపోయిన నక్క ఆధారంగా వ్రాసిన 'మహారణ్య పురాధిపత్య ప్రహసనం' లో నక్కజిత్తులూ, తమ్మాలంగా ఎత్తులమారి వ్యక్తుల స్వభావమూ వెల్లడించబడినవి ప్రహసనాలన్నిటిలోనూ ఆసక్తమూ స్వార్థపరత తొణికిసలాడుతూనే వుంటుంది. ఆకాలంలో సంఘసంస్కరణానికి ఇవి ఎంతో ఉపకరించి ఉండాలి. ప్రహసన హీనంవల్ల కలిగే ప్రయోజనాలన్నీ కలసి తాయి. దీన్ని చదివితే వీరేశలింగం ప్రహసనాలను చక్కని రూపంలో ప్రకటించిన ప్రకాశకులు ఎంతో భాషాసేవ చేస్తున్నారని చెప్పాలి.

అశోకవనిలో రాముడు

రచన: శ్రీ బోయి భీమన్న, క్రౌను సైజు 14+62 పేజీలు. వెల రు. 3. సులేఖా ప్రచురణ, ప్రతులకు: సులేఖా నికేతన్, ఐ. సి. 85, ఇంద్రసంజీల్ కాలనీ, హైదరాబాదు—4.

రావణుని చంపిన నాటి రాత్రి రాముడు ఒంటరిగా అశోకవనంలో ప్రవేశించి, తన జీవితానుభవాలను పరిశీలించుకొనడమూ, ఆ వనంలోని వివిధ వృక్షాలు తమ భావాలను వ్యక్తం చెయ్యడమూ, శ్రీరాముని సాంత్వనమూ యిందులోని కథావస్తువు. వయి విషయాలను బట్టి దీనికి, "రామ సాంత్వనం" అనికూడా అనవచ్చునని రచయిత తమ పీఠికలో తెలియజేశారు.

రామాయణంలో లేని యీ సంవిధానం కల్పితం. రచనకు క్రొత్తదనం తేవాలనే అభిప్రాయంతో కాబోలు, తాను కల్పించిన యీ కథావస్తువు విద్వాంసుల ఆమోదాన్ని పొందినట్లు శ్రీ భీమన్న గారు చెప్పుకొన్నారు

ఇందులో కొన్ని కొత్త వ్యూహాలు కానవస్తున్నవి. అసురులు అడవుల్లో పాలం దున్నుకుంటూ ప్రశాంతంగా కాలం గడుపుతూ వుంటే, రాముడు మునుల మాటలను విని వారిని రెచ్చగొట్టాడనీ, రాక్షసులతో జోక్యం కలిగించుకుని వాళ్లను చంపడం సీతకు ఏంతమాత్రం ఇష్టం లేదనీ యీ పుస్తకంలో చెప్పడం రామునికి కళంకం ఆరోపించడానికేమో అని అనిపిస్తుంది.

తమ యీ రచనలో అక్కడక్కడ అఖండ యతులూ, బుడమైత్రీ, వ్యావహారిక పద ప్రయోగం కానవస్తూ వుంటాయనీ, 'గేయం, నవల, నాటకం కథ వంటి ప్రక్రియల వలెనే పద్యం కూడ వ్యావహారిక భాషలో నడిచే కాలం ఇక ఎంతో దూరంలో లేదనవచ్చు'ననీ భీమన్నగారు తెలియజేశారు. గ్రాంథిక వ్యావహారికాల మిశ్రణం కన్న ఏదో ఒక పద్ధతినే అనుసరించడం కొంత మేలే!

ఏ పదాన్ని వాడినా చెవికి కటువుగా వుండకుండా వుంటే బాగుంటుంది— శ్రావ్యంగా లేకపోయినా. ఇందులో వాడిన పదాలు కొన్ని అవిధంగా కానరావడంలేదు.

'రూపము లేనెడన్, దీపము లేనెడన్' (ప. 19) గ్రాంధి కాలయినా, సంధివశాత్తూ వింతగా ఉన్నాయి, 'లేచి క్యూ నిలిచె'(24) సరసంగా లేదు. 'పారవశ్య. గత'గాని 'పారవశ్యతగతి' (27) కాదు. శోకించెనో అనే దానికి 'శోకిల్లెనో' (29) అనడం కటువుగా వుంది. 'శూర్పణఖ దారి తనాసిక' (40) 'కు', 'మూర్ఖుణ్ణి శిక్షి నాసిక' అనే గీలిగా వుండడం ఉచితం. (54)లో 'నిజస్వైజం' సరిగా కానరాదు. స్వైజమంటేనే నిజసూభావం. మరి 'నిజ' దేనికి? 'అవమతి' శబ్దానికి అవమానమనే అర్థమే ప్రసిద్ధం. చెడు మనస్సు కలవారనే అర్థం కాదు. అందువల్ల 'పంక్తికం ధరాద్యవమతులు (69) అని చెప్పడం సరికాదు. 'రతించిరుండు (77) అంటే అర్థమేమిటో? 'ఉసక్కదిప్పలు' అనుటకు 'అసక్కతిప్పలు' (93)వాడడం తగదు. 'పంక్తి ముఖుని చేత బాధింపబడిన సీత' అనే అర్థంలో 'పంక్తి ముఖవ్యధితంపు సీత (110) అని వాడడం విరసంగా ఉన్నది.

రచన యే పద్ధతిలో జరిగినా జరగవచ్చు. అది సహృదయుల హృదయాలను ఆకర్షించే రీతిగా వుండాలి అలా ఉండినప్పుడే దానివల్ల కొంత ప్రయోజనం వుంటుంది. అది కొంతకాలం నిలవడానికన్నా అవకాశం వుంటుంది. —అంగీరస

పుస్తకాలు

పరిభ్రమణం

రచయిత్రి: సినీతార కృష్ణకుమారి 123 పేజీలు. వెల: రు. 1—50. ప్రచురణ: ఖానోదయ పబ్లికేషన్స్, మద్రాసు—35.

గోవిందరావుకి ఇద్దరు కొడుకులు—రాజా గోపాల్. అక్రమ సంబంధంవల్ల పుట్టినవాడు రాజా. ఈ సంగతి తెలిసిన గోపాల్ రాజాని ద్వేషిస్తాడు. రాజా పరారీకావడం, గోపాల్ ఆస్తిపాస్తులు నాశనం చెయ్యడం, హైదరాబాదులో హీరోయిన్లతో కలయిక, యుద్ధం, విలన్ పశ్చాత్తాపం, శుభాంతం—ఇదీ కథపట్టు.

రచనా వ్యాసంగంలో చెయ్యి తిరిగిన తారలు ఎంతోమంది ఉన్నారీనాడు. రచనా రీతులలో వారు చూపిన ప్రత్యేకత మనకి కొత్తకాదు.

ఈ నవలకు 'థ్రిల్లింగ్ సోషల్ నవల' అని ప్రకాశకులె పేరు పెట్టారు. చూడగా ఈ విశేషణాలు ఏమాత్రమూ ఇందులో కనిపించవు

ఒక సినీతార రచనగా ఈ నవలను ప్రచురించడం, పుస్తకం డిటెక్టివ్ సైజులో ఉండటం ఇవే ముఖ్యమైన ఆకర్షణలు. త్వరలోనే ఈ సినీ తారనుంచి కూడా మంచి చక్కటి రచనలు ఎదురు చూస్తాం. - శివకుమారి

చక్కని ఇంగ్లీషు రాయడ మెలా?

(How to Speak & write English)

అడుగులోనే హంసపాదు అన్నట్లుగా పుస్తకం Title సరిగా లేదు. తెలుగులో రాయాలనేలా అని వుంటే ఇంగ్లీషులో మాట్లాడడం, రాయడం ఎలా అని వున్నది.

ఈ పుస్తకం ఒక చిన్న ఇంగ్లీషు తెలుగు వ్యాకరణంలాగా తయారయింది 1920—30 లో జె. పి. రమణయ్య గ్రామర్ అని వుండేది. అది గూడా కాస్త కూస్త ఈ పద్ధతిలోనే ఉండేది. కాని ఆ పుస్తకాన్ని గ్రామరన్నారు. ఈ పుస్తకం ఇంగ్లీషు నేర్చుకొనేవారికి ఉపయోగకరంగా రాస్తే ఇంకా ఉపయోగకరంగా ఉండేది

How, where వగైరా ఎలా ఉపయోగించాలో చక్కగా తెలిపారు. కాని ఇది వ్యాకరణంగా చదువుకొని తెలుసుకొనేందుకు 7, 8, 9 క్లాసుల పిల్లలకు, ఇంటర్మీడియట్ మెట్రిక్యులేషన్ వగైరా పరీక్షలకు వెళ్లేవారికి బాగా పనికివస్తుంది

కొత్తగా నేర్చుకోవలెననేవారికి అంత ఉపయోగకరంగా ఉండదు. ఆ పుస్తకం సంభాషణ, లేమన్ ఇంగ్లీషులో వివరంగా ఉండాలె.

పుస్తకం ఖరీదు రు. 3—50 లు. చాలా జాస్తి అనిపిస్తున్నది. అందరికి అందుబాటులో ఉండాలంటే ఇంత ఖరీదు పనికిరాదు. పుస్తకం గ్రంధకర్త శ్రీ ఎం. వి. రామరెడ్డిగారు ఎం. ఏ., బి. టి. పుస్తకములు దొరకుచోటు.—శ్రీ ఎం వి. రామరెడ్డి, ఎస్ వి. ఎస్ కాలేజి, జగ్గయ్యపేట.

"సాధారణ"

సోషలిస్టు ...

(11-వ పేజీ తరువాయి)

యన్ వర్గాలవారికి అనుమానం; సమావేశాలలో మాత్రం ప్రణాళికల స్తుతి చేస్తారు. ప్రభుత్వ సంస్థలంటేవారి అభిప్రాయంలో—పెత్తందార్లు (అన్నిట్లో పెత్తనంచేసి ఎందులోనూ అధికారం లేనివారు), పాత ప్రయివేటు రంగంనాటి అధికార్లు. అంతా మారినా అంతా ఒకటే అనిపిస్తుంది కార్మికుడికి.

అందుచేతనే పశ్చిమ యూరప్‌లో నేడు అధిక ప్రజాదరణకల ఆర్థికవేత్త కార్ల్ షిల్లర్. ఈయన పశ్చిమ జర్మనీ ఆర్థికమంత్రి. అంతర్జాతీయంగా పోటీని ప్రోత్సహించి, వ్యాపార సంస్థల నిర్వహణలో పెత్తనం చెయ్యకుండా ఉండి ధరలు అధికం కాకుండా చూస్తూ ఉంటాడు. తక్కిన సోషలిస్టులలాగే షిల్లర్‌కూడా పబ్లిక్‌రంగం విస్తరణ కోరేవాడే. సామాజికాభివృద్ధి అధికం కావాలి, విద్యా సౌకర్యాలు అధికం కావాలి; కాని పాత సోషలిస్టు సిద్ధాంతాలకీ వీరి ఆశయాలకీ పెద్ద అవినాభావ సంబంధం లేదు

ఇంకొక ఉదాహరణ చెప్పాలంటే, నేడు బ్రిటన్‌లో కనీస వేతనపు హామీ కోరేది 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ ఎఫైర్స్' సంస్థ. ఇది స్వేచ్ఛా వ్యాపారాన్ని బలపరిచే సంస్థ. తక్కిన కొన్ని 'కుడి' వర్గాలవారివలె ఈ సంస్థవారు కూడా వామపక్షాలవారి కోరికలనే బలపరుస్తున్నారు.

ఇక ఈ పరిస్థితులలో మార్క్సిస్టు సోషలిజమ్ ఎంతదాకా [illegible] 'కొత్త వామ' పక్షాల నినాదాలని అనుశీలిస్తే ఒక రకమయిన 'రూసో కాల్పనిక' సిద్ధాంతాల ధోరణి కనిపిస్తుంది. ఈ ధోరణిలో అనాగరక స్తుతి కనిపిస్తుంది. ఆఫ్రికాలో నేడు సోషలిస్టు దేశాలన్నిటిలోనూ కనిపించేవి—ఒకేపార్టీ రాజ్యం, పెద్ద ప్రాజెక్టులు, అనంతమయిన ప్రసంగాలు. అరబ్బు దేశాల సోషలిజమ్ అంటే ద్వేషం, నాజీలవలె ప్రవర్తించే టెర్రరిస్టుల బీభత్సం. (వీరికీ చేగువారా గెరిల్లాలకీ ఎంతో తేడా ఉంది.) 'నల్ల—శక్తి' మతంవారుకూడా జాతి వివక్షణ చూపేవారే.

స్వేచ్ఛ సంగతి!

ఇదంతా రాసినా నేను సోషలిస్టునే. అంతేకాదు, నేను ఎందరో ఆధునికులమనుకునే యువతరం వారికన్నా ఆధునికుడననే నమ్ముతున్నాను. నేను అన్ని పూర్వాచారాలకి [illegible]. కార్మికులు విదేశాలకి సెలవులకి వెడతామంటే నాకు సంతోషం. వారందరూ రిఫ్రిజిరేటర్లు కొనుక్కుంటామంటే సంతోషం. వీరందరూ స్వయంకృషివల్ల పయికి వచ్చినవారే. వారి సంఘాలు వారికి ఎంతో తోడ్పడ్డాయి. వారు 'సాధించినదంతా దేనికి? తమకి ఇష్టమయిన వాటిని ఎన్నుకో గలిగిన స్వేచ్ఛకి' సోషలిజమ్ అంటే దారిద్ర్య నిర్మూలనమేనని నా నమ్మకం.

సోషలిజమ్ అంటే స్వేచ్ఛకూడా. స్వేచ్ఛ కావాలంటే పరమ స్వేచ్ఛా వ్యాపారం పనికిరాదు. ప్రజాసంపద (ఉదాహరణకి) విద్యావ్యాసంగవిధాన [illegible] చెయ్యాలి. ప్రజాధనాన్ని మరొక విధంగా సద్వినియోగం చెయ్యాలి. ఆధునిక యంత్రసామగ్రివల్ల కార్మికుల ఉద్యోగాలు ప్రమాదంలో పడకుండా దీనిని వెచ్చించాలి.

వృద్ధులను, అనారోగ్యాలతో బాధపడే వారిని పోషించే బాధ్యత సమాజానిదేనని నా నమ్మకం.

ఇంకొక విధంగా చెప్పాలంటే సమస్త చర్యలు నా ధ్యేయం అయితే, అవి ప్రభుత్వం అధ్వర్యంకిందకాక ట్రేడ్ యూనియన్ల అధ్వర్యం కింద జరగాలి. ఆర్థికాభివృద్ధి ఏర్పడితే 'అసమానత్వం' అధికం అయి తీరుతుంది. అసమానత్వం తగ్గటానికి సామాజిక విలువలు పెరగాలి. ఈ దృష్టితో చూస్తే నాది సోషలిస్టు మతమే. నేడు పశ్చిమ యూరప్‌లో సోషలిస్టులలో అధిక సంఖ్యాకులు తమని ఈ దృష్టితోనే పరిగణించుకుంటారని నాకు తెలుసు

—రేమండ్ ఫ్లెచ్చర్ (ఫో. వ. ఫీ)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

NSF

మేతలు అధిక పాలవృద్ధికి, అధిక గ్రుడ్లకు

(NSF) పశువులమేతలు పాడి ఆవుల పాలవృద్ధిని అత్యధికము చేయును.

(NSF) కోళ్లమేతలు గ్రుడ్లను, మాంసమును అధికరించి మీకు గంపెడు లాభాలను చేకూర్చును

పుష్టి, వృద్ధి, శ్రేష్ఠము

(NSF) మేతలు విటమిన్లు నిండిన సమగ్ర, సంగ్రహ ఆహారము. మీ పశువులకు, కోళ్లకు కావలసిన పుష్టినిచ్చును.

ఈ (NSF) మేతలు రుచితర నిర్ణయమునకు, కఠిన పరీక్షలకు లోనైనవి.

సులభము, తేలిక, సునాయాసము

(NSF) మేతలు మీరు సులభముగా భద్రపరచి వాడుకోవచ్చును.

మీ పశువులు, కోళ్లు వీటిని ప్రీతితో భుజించి అతి సులభముగా జీర్ణించుకోగలవు.

(NSF) పశువులమేతలు 50 కిలోగ్రాముల సంచులలో గుండ లేక అణువుల రూపమున దొరకును.

(NSF) కోళ్ల మేతలు 50 కిలోగ్రాముల సంచులలో గుండ రూపమున దొరకును.



తయారుచేయువారు:

ది నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.,

(ఇది ఒక రాష్ట్రప్రభుత్వ కంపెనీ)

శక్కర్‌నగర్, నిజామాబాద్ జిల్లా (ఆంధ్ర ప్రదేశ్)

వివరాలకు సంప్రతించండి:

కేంద్ర కార్యాలయము: ఫతేమైదాన్‌రోడ్డు, హైదరాబాద్-4 (ఆంధ్ర ప్రదేశ్)

బ్రాంచి ఆఫీసు: ఏలూరురోడ్డు, విజయవాడ-2 (ఆంధ్ర ప్రదేశ్)

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

